
# చీకటి దారి చుట్టూ ఎడారి




"అందం ఆడవాళ్ళ సొత్తయితే అనుభవించడం నావంటివాళ్ళ హక్కు! లోకం గొడ్డుపోలేదు, నిన్నే సొంతంగా ఉంచుకోడానికి. ఊళ్ళో సవాలక్షమంది ఆడవాళ్ళని అనుభవిస్తాను. అందర్నీ పెళ్ళాలుగా చేసుకుని వాళ్ళని పోషించడానికి నేనేం శ్రీకృష్ణపరమాత్ముడ్ని కాను....పో యిక్కడ్నుంచి... పోతావా పోవా....?'

"ఫణిబాబూ....నా బ్రతుకు అన్యాయమైపోయింది. నేనిప్పుడు పట్టమనిషినికూడా కాదు. కడుపులో మీ రూపం కదులుతున్నది. నా నూరేళ్ళ జీవితాన్ని కూల్చేస్తున్నది. ఇప్పుడు మీరు కాదంటే నాకు చావే గతి. నన్ను బ్రతికించండి. ప్రాణభిక్ష పెట్టండి...."

"రాధా... నీ ఏడ్పులకి పెడబొబ్బలకి నా గుండె కరగదు. అనవసరంగా ఆయాసపడకు. అంతగా ప్రాణంమీద తీపి వుంటే లోకంలో అనేక మార్గాలున్నాయి. రహస్యంగా వెళ్ళి ఏ డాక్టర్నన్నా చూడు. నీ కింక ఏ సమస్యా వుండదు ..."

"ఫణిబాబూ....నువు నా ప్రాణానివి నువ్వు లేకపోతే నేను లేను...."—అని మాటల్తో మైమరపించిన నా ఫణిబాబేనా, ఈ మాటలంటుంటా? నిన్ను పెళ్ళి చేసు

ఉంటానని దేవునిసాక్షిగా వరమిచ్చిన నా ఫణిబాబేనా ఈనాడింత నిర్దయగా మాట్లాడుతున్నారు? ఫణీ....మీ మనసింత పాషాణంగా ఎలా మారిపోయింది? మీరింత నిర్దాక్షిణ్యంగా ఎందుకు మారిపోయారు?...మీరిలా తిరస్కరిస్తారని... ఇంతగా హింసిస్తారని కలలోకూడా అనుకోలేదు....ఈ రంపపుకోతని యెలా భరించను ఫణీ...ఎలా భరించను? మీ మాటల్ని నమ్మి సర్వస్వాన్ని అర్పించినందుకు ఇదా ప్రతిఫలం? మిమ్మల్నే దైవంగా ఎంచుకుని నిత్యమూ ఆరాధిస్తున్న నాకు మిగిలింది ఇంతేనా? ఫణీ, మీరెందుకింతగా మారిపోయారు? నామీద ఎందుకింత కక్ష వహిస్తున్నారు....పోనీ, చెప్పండి...నేనేదైనా అపరాధం చేశానా?"

"అవును. చేసింది అపరాధమే. అందుకే అనుభవిస్తున్నావు. అంత సులువుగా నాకు మనసిచ్చావే....? అంత తొందరగా నాకు లొంగిపోయావే..? నువ్వు నాకే మనసిచ్చావని నమ్మకమేమిటి? నీ కడుపులో బిడ్డ నా బిడ్డేనని రుజువేమిటి?"

ఫణిబాబు మాటలు మాటలులా లేవు. ఈటెల్లా దిగుతున్నాయి. శూలాల్లా గుచ్చుకుంటున్నాయి. రాధ గుండెల్లో గునపాలు దిగేసి కెలుకుతున్నట్టుగా అనిపిస్తున్నది. అల్లల్లాడిపోయింది రాధ. పెనుగాలిలో చిగురుటాకులా నిలువెల్లా వణికిపోయింది.

ఫణిబాబు నోటినుండి అంతంటటి మాటలు వస్తాయని ఆమె ఏనాడూ ఊహించలేదు. ఫణిగురించి ఆమె ఎన్నెన్నో కలలు కన్నది ఎన్నెన్నో ఆశాసౌధాలు నిర్మించుకున్నది. అవన్నీ పటిష్టమైనవి అనుకున్నది పవిత్రమైనవి అనుకున్నది కాని, ఈనాడేమిటి, ఇలా జరుగుతున్నది? తన ఆశలన్నీ పేక మేడల్లా కూలిపోతున్నాయి... తన జీవితం అగాధంలోకి చొచ్చుకుపోతున్నది. భవిష్యత్తంతా అంధకారమయమై పోతున్నది.

ఈ ఫణిబాబు తను ప్రేమించిన ఫణిబాబేనా? తనకి మనసిచ్చిన మనోహర మూర్తియేనా?

ఫణిబాబు ఉత్తముడనుకున్నదే? ఉత్తమాదర్శాలు కలవాడనుకున్నదే? యువతరానికి ఆదర్శమూర్తి అనుకున్నదే? తనకి భగవంతుడు ప్రసాదించిన వరమనుకున్నదే?—తన నమ్మకాన్ని వమ్ము చేస్తూ ఫణిబాబు ఇలా ఎందుకు మారిపోయాడు? పేరును సార్థకం చేసుకుంటూ ఇలా ఎందుకు ప్రవర్తిస్తున్నాడు?

—ఈ ప్రశ్న ఆమె హృదయంలో చేయిపెట్టి దేవుతున్నది. ఆమెను యువ్వనా దహింపివేస్తున్నాయి. ప్రత్యుత్తర మివ్వలేక పోతున్నది. అబలగా, అశక్తురాలిగా కంటికి మింటికి ఏకధారగా ఏడ్చుకుంటూ ఆమె ఏమీ చెయ్యలేకపోతున్నది.

"ఛీ....ఏమిటీ గోల..? నా ప్రశ్నని నీ ఏడుపుతో సమాధానపడుద్దా మను

కుంటున్నావేమో....అదేమీ కుదరదు.... ప్రపంచం చాలా విశాలంగా వుంది.... నాకంటే విశాలమైన హృదయమున్న వాళ్ళూ, నీలాంటి అందగత్తెలకి లోటుండదు.... వెళ్లు.... వెళ్ళిక్కడినుంచి....

"ఫణీ....!"

అన్నకేకలో నరనరాలూ ఆమెలోని బాధని ...ఆవేదనని....అవమానాన్నీ ఆవేశంగా వ్యక్తంచేశాయి.

"ష్ .... ఎందుకలా అరుస్తావ్ .... నువు అరచీ ప్రయోజనంలేదు. బెదరించీ లాభం లేదు .... దిక్కున్న చోటు చూసుకో... వెళ్ళు...."

"వెళ్ళను .... నాదిక్కు మీరే, నా చోటు ఇక్కడే....మీరు కాదన్నా నేను మీ భార్యనే. మీరే నాభర్త. నామీద మీకు అన్ని అధికారాలూ వున్నాయి.... అన్ని హక్కులూ వున్నాయి. నన్ను చంపండి, పీక నులిమి పారెయ్యండి. నేను మీదాన్ని. నా సర్వస్వాన్ని మీకు ఎప్పుడో అర్పించాను. ఇప్పుడు నా ప్రాణాన్ని కూడా ఇవ్వడానికి సిద్ధంగా వున్నాను....తీసుకోండి...."

రాధలో ఏదో మొండి ధైర్యం వచ్చింది. పిచ్చి ఆవేశమొచ్చింది. ఆ నాటితో తన బ్రతుకు అటో ఇటో తేలిపోవాలి అన్న దీక్షతో వున్నట్టున్నది. అతని కాళ్లు పట్టుకున్నది. బ్రతిమలాడుకుంటున్నది. ప్రాధేయ పడుతున్నది. రాళ్లు కరిగేలా ఏడుస్తున్నది.

ఫణిబాబులో చలనం లేదు. ఆమె చేతులు వాటేసుకున్న తన కాళ్ళని గింజుకుంటున్నాడు విదిలించుకోపోతున్నాడు.

"వదులు....ఫో, అవతలికి పోతావా పోవా...." అంటూ ఆమెని చేతులతో విసిరిపారేశాడు. ఆమె మెట్లమీదనుంచి దొర్లి క్రింద పడింది. మరొక్షణంలో తలుపులు దభేలుమన్నాయి!

తలుపుల్ని అదిమిపట్టి నిలబడిన ఫణిబాబు పెదాలను అతని పళ్లు గట్టిగా నొక్కి పట్టాయి. కోపమో, బాధో తెలియదు. అతని పై పెదవి వూరికే కంపించిపోతున్నది. రాగరంజితాలైన కళ్ళని గట్టిగా మూసుకున్నాడు. అవతల తలుపులు దబదబా బాదిన చప్పుడు వినిపిస్తున్నది. అతని గుండెల్లో గంటలు వాయిస్తున్నట్టయింది. భరించుకోలేక అస్వస్థతగా—ఏమి చెయ్యాలో పాలుపోని స్థితిలో సతమతమైపోతున్నాడు.

"ఫణీ!"

—ఎవరో గర్జించినట్టయింది. రాధ మాత్రంకాదు! కళ్ళువిప్పి చూశాడు. ఎదురుగా అతని మాతృదేవత, జానకి!

ఆమె ఇంట్లోనే వున్నది. ఇంతవరకు జరుగుతున్నదంతా ఆమె గమనిస్తూనే వున్నది. ఆమె గమనిస్తుందన్న విషయం ఫణిబాబుకి తెలియకపోలేదు!

తల్లి ఆశలు తీరగా తను ఎదిగి పోయేదన్నవిషయం ఆమెకి అర్థం కావాలి ఆమె సంతోషించాలి. ఆమెని సంతృప్తి

పరచాలి. ఇది అతని కోరిక. ఇప్పటి తన ప్రవర్తన తల్లిని బాగా సంతృప్తి పరచుతుందనుకున్నాడు.

కాని. అలాజరగలేదు. అతను ఆశించిన విధంగా జరగలేదు.

జానకి అతని ఎదురుగా రౌద్ర మూర్తిలా రుద్రకాళిలా నిలబడి వుంది. అతను చేసినపని ఆమెని సంతోష పెట్టి నట్లుగా లేదు. విపరీతమైన ఆవేశాన్ని తెచ్చిపెట్టింది.

ఆ రూపంలో తల్లిని ఇదివరకు ఎన్నడూ చూసి ఎరగడు ఫణిబాబు. అతను భయంతో గిజగిజ లాడాడు.

జరిగిన సంఘటనకి జానకి ఉడికి పోతున్నది. కొడుకు ప్రయోజకత్వానికి ఆమె మురిసిపోవడం లేదు. మరిగి పోతు న్నది. ఆమెరక్తం సలసలా కాగి పోతున్నది.

ఆ ఆవేశంలో ఏంచేస్తున్నదో ఆమెకే తెలియలేదు. వొళ్ళు మరచిపోయిన వుద్రేకంలో ఫణిబాబు చెంపల్ని వాయ గొట్టింది. చేతులు నెప్పి పుట్టేదాకా— అతని చెంపలు కెంపులయ్యేదాకా విడిచి పెట్టలేదు.


చిత్రం!

ఫణిబాబుకి చీమకుట్టినట్టేనా లేదు. తల్లి అంతగా నొచ్చుకున్నందుకు గాని తనని నొప్పిస్తున్నందుకు గాని అతనికి బాధలేదు పైగా—అతని ఆనందం కట్టలు తెంచుకు ప్రవహించింది.

ఆమె అలా శిక్షించడంకోసమే ఎదురు చూస్తున్నట్టుగా — ఆనాటితో తనలో గూడుకట్టుకునివున్న దిగులంతా దిగిపోయి నట్టుగా—తన జీవితం ధన్యమైపోయి నంతగా సంతోషించాడు ఆనందం ఉప్పొంగి రాగా—ఆనంద బాష్పాలు వర్షిం చగా "అమ్మా" అంటూ ఆమెని కవ లించుకుని ఆనంద పారవశ్యంలో ఏడ్చే శాడు.

ఆ ఏడుపుకి అర్థమేమిటో జానక్కి తెలియదు. అర్థం చేసుకునే శక్తి ఆమెకి లేదు. తను కొట్టినందకు ఏడుస్తున్నాడా. అనుకుంది. ఆ ఏడుపు ఆమెని కరిగించ లేదు. కోపాన్ని ద్విగుణీకృతం చేసింది. ఫణి ఆమెని "అమ్మా" అని పిలవడం హతశురాలిని చేసింది. వొంటిమీద తేళ్లూ జెర్రులూ ప్రాకుతున్నట్టు అనిపించింది. ముళ్ళమీద నిలబడినట్టు అనిపించింది.

"ఛీ....! దుర్మార్గుడా. నువు నన్ను అమ్మా అంటున్నావా? ఎవరురా నీకు అమ్మ....? నేను నీకు అమ్మనా? ఏ ముఖం పెట్టుకుని పిలుస్తున్నావు ...? నీలాంటి నీచుడు ఇలాంటి పవిత్రమైన చోటున వుండడానికి తగడు....వెళ్లు ... పో అవతలకి .... జూదగాళ్లు .... తాగు బోతులు .... ప్రపంచంలో చాలామంది వున్నారు. దోపిడీముఠాలు, నీలాంటి— నీతీ జాతీ లేని మనుషులూ కోకొల్లలుగా వున్నారు. వెళ్లు ...వాళ్ళతోపాటు నువ్వూ ఒకడివై నీ యిష్టానుసారం సంచరించు.




మవ్వింక ఒక్క క్షణంకూడా యిక్కడ వుండడానికి వీల్లేదు. మళ్ళీ నా కంట బడ్డావంటే నీ కళ్ళముందే ఉరిపోసుకు ఛస్తాను....ఫో అవతలకి....''

అంటూ హుంకరించింది జానకి. ఇది ఆమె ఒక్కనాటి ఆవేశం కాదు. ఒక్కనాటి ఆవేదన కాదు. తరతరాలనుంచి యుగయుగాలనుంచి ఆమెలో జీర్ణించుకు పోయిన కక్షగా—ఆమెలో కరడు కట్టుకు పోయిన ద్వేషంగా ప్రజ్వరిల్లుతున్నది. ఇంతకాలమూ ఆమె హృదయంలో దాచుకున్న అగ్నిపర్వతం బ్రద్దలైపోయింది. లావాలాంటి హృదయావేదన వెల్లువలై ప్రవహింపసాగింది.

ఇంతటి శిక్ష కన్న కొడుక్కా? తొమ్మిదినెలలూ భరించి కని పెంచిన కొడుకు ఆమెకి గర్భశత్రువైపోయాడా? ఏమిటీ వైపరీత్యం? ఏమిటీ సృష్టి విచిత్రం?

జానకి అవతారం చూసి, ఆమె హావభావాలు గమనించి చప్పగా చల్లారి పోయాడు ఫణిబాబు....తన ఉనికి ఆమెకి మృత్యువుగా పరిణమించడం అతనికి ఇష్టంలేదు. తన మూలంగా కన్నతల్లి మరణం సంభవించడం అతను భరించుకోలేడు.

తల్లిని శాంతింపజేసే శక్తిగాని, ఆమెని క్షమించమని ప్రార్థించే ధైర్యంగాని ఫణిబాబుకు లేదు. తన దౌర్భాగ్యానికి తల్లడిల్లిపోతూ — అడుగులో అడుగు వేసుకుంటూ మౌనంగా అక్కడనుంచి వెళ్ళిపోయాడు.

అతను ఏమైపోయినా లెక్కలేనంత నిర్లక్ష్యంగా వుంది జానకి.

ఫణి అక్కడనుంచి తప్పుకోగానే తలుపులు తీసింది. తియ్యగానే ప్రత్యక్షమైన రాధని చూసింది. చూసి అమాంతం ఆమెని కావలించుకున్నది. కావలించుకుని ఏడ్చేసింది.

ఆ కష్టం రాధకు వచ్చినట్టుగా లేదు. తనకే వచ్చినట్టుగా బాధ పడిపోతున్నది జానకి.

రాధ రాధగా కనిపించడంలేదు. ఫణి ఫణిగా అనిపించడంలేదు. రాధ ముఖంలో తమె ముఖాన్ని చూసుకుంటున్నది ఫణి మాటల్లో భుజంగం మాటలు ధ్వనించ సాగాయి. రాధ స్థానంలో తనూ—ఫణి స్థానంలో భుజంగం ఆ సంఘటనని ఎదుర్కొంటున్నట్టుగా అనిపించింది.

ఈ నాడు రాధ అనుభవిస్తున్న నరక యాతనే ఆనాడు తనూ అనుభవించింది. సరిగ్గా ఇలాంటి దారుణ సంఘటననే తనూ ఎదుర్కోవలసి వచ్చింది. ఇప్పుడు ఫణి ఆడుకోవడానికి—ఆమెని ఆదరించ ...నికి తను సిద్ధంగా వుంది. ఆనాడు ...నకి ఎవరూలేరు. ఒంటరిగా జీవితంతో పోరాటం సాగించింది కనీసం సానుభూతి వచనాలు పలికిన సాటివాళ్లుకూడా ...కపోయారు. ఏకాకిగా అనాధగా బ్రతుకును ఈడ్చడానికి ధైర్యం వహించింది. ...జంగా—తన కష్టంతో పోల్చుకుంటే ...ధది ఒక కష్టమేకాదు.

తను ఏమైతే ఎంచుకుని ఫణికి ఆపేరు పెట్టిందో—ఆ పేరు అక్షరాలా సార్థకమైంది. పాము కడుపున పాము పిల్లే పుడుతుంది గాని పావురం పుడుతుందా? తండ్రికి తగిన కొడుకు అనిపించుకుంటున్నాడు ఫణి....తండ్రిలో ప్రవహించిన విషపు రక్తమే ఫణిలోనూ ప్రవహిస్తున్నది.

ఫణి ప్రవర్తనా—మాటల తీరు—ఆ దుర్మార్గం—ఆ దుష్టస్వభావం—అంతా ఆ తండ్రిదే. ఆ తండ్రి ఒక పెద్ద దుర్మార్గుడయితే ఈ కొడుకు మరో పరమ దుర్మార్గుడు. తండ్రిని మించిన కొడుకైపోయాడు....

ఫణి ప్రవర్తన జానకిని బాగా ఆశ్చర్యపరచింది. అతని మాటలు మరింత అద్భుత మనిపించాయి.

సరిగ్గా పాతికేళ్ళ క్రితం ఆమె ఇలాంటి సంఘటనకే గురికావలసి వచ్చింది. ఇలాంటి దారుణ చర్యకే బలికావలసి వచ్చింది.

ఫణిస్థానంలో భుజంగం ఆనాడు ఇవే మాటలన్నాడు. ఇదేమాదిరిగా ప్రవర్తించాడు. ఇప్పటికీ ఆ సంఘటన ఆమె కళ్ళముందు మెదుల్తున్నది భుజంగం మాటలు చెవుల్లో గింగుర్లు పెడుతున్నాయి.

"అందం ఆడవాళ్ళ సొత్తయితే అనుభవించడం మగవాళ్ళ హక్కు. లోకం గొడ్డుపోలేదు. నిన్నే సొంతంగా

ఫుంచుకోడానికి. వూళ్లో సవా లక్షమంది ఆడవాళ్ళని అనుభవిస్తాను. అందర్నీ పెళ్ళాలుగా చేసుకుని పోషించడానికి నేనేం శ్రీకృష్ణపరమాత్ముడ్ని కాను. ఫో యిక్కడ్నుంచి....''

ఆనాటి భుజంగం మాటలు ఆమె మరచి పోలేదు. ఆమె జీవితాన్ని నరక కూపంలోకి దింపిన ఆనాటి దుస్సంఘటన ఆమె పిందు జీవితానికి గొడ్డలి పెట్టు. అంతటి పరాజయాన్ని ఆమె ఎలా మరచి పోగల్గుతుంది?

ఆమె అప్పటికి గర్భవతి; సరిగ్గా ఆమెదికూడా రాధ పరిస్థితే!

తన పరిస్థితిని వెళ్ళబోసుకుంది. దయ చూపమంది. ప్రాధేయపడింది. ఏడ్చింది మొత్తుకుంది. ప్రయోజనం లేకపోయింది. భుజంగం కరగలేదు. అణుమాత్రమైనా చలించలేదు

విస్పృహాయగా, నిస్తేజంగా చేతలుడిగి కుప్పకూలి పోయింది. భవిష్యత్తంతా అంధకారం బంధురంగా కనిపించింది. ఉన్న కొద్ది ఆశా అంతరించి పోయింది. శాపోపహతురాలిగా మిగిలిపోయింది.

భుజంగం ఆమె జీవితాన్ని కాలరాచి పారేశాడు. నలుగుర్లోనూ తలెత్తుకో కుండా చేశాడు. బ్రతుకుమీద ఆశని చంపేశాడు. చంపేసి వికటాట్టహాసం చేశాడు. అసలు పిసలైన కసాయివాడని పించు కున్నాడు. ఆమెకి కనుమరుగై పోయాడు. పిరికి వాడిలా పారిపోయాడు.

జానకి హృదయం నీరసంగా మూల్గింది. ''భగవాన్ ఏమిటి నాకీశిక్ష..? నేనేం పాపం చేశాను .... నన్నెందుకిలా హింపిస్తున్నావు....?'' అంటూ కనబడని దేవుడ్ని తలుచుకుని విలపించింది.

* *

''బాబాయిగారూ .... నేను వెళ్ళిపోతు న్నాను. నాకు సెలవు ఇప్పించండి....''

అన్నాడు ఫణి. తల్లిచేతులు నొప్పి పుట్టించి సరాసరి బాబాయిగారున్న రీడింగ్ రూంలోకి వచ్చేశాడు.

అతని మాటలు వినీవినగానే చటు క్కున వెనక్కి తిరిగింది ''వీల్ ఛైర్!'' ఆ వీల్ ఛైర్‌లో కూర్చుని నోట్లో పైపు నోట్లోనే వుంచుకుని. చేతులో పుస్తకం చేతులోనే వుంచుకుని తెల్లబోయి చూస్తున్న ఆ బాబాయిగారి పేరు పట్టాభి రామారావుగారు,

పట్టాభి రామారావుగారికి నడవడానికి కాళ్ళయితేలేవు గాని....కావలసిన సంపద వుంది. గొప్ప మనసు వుంది,

ఆదిలో, ఫణిబాబు ఆయన్ని బాబు గారూ అనేవాడు. పట్టాభికి అది ఇష్ట ముండేది కాదు, ఫణిని ఒప్పించి ''బాబాయిగారూ'' అని అనిపించుకుంటు న్నాడు.

ఫణికి ఫణిదృష్టిలో తల్లి వున్నా లేనట్టే లెక్క, తండ్రి లేకపోయినా—తల్లినీ తండ్రినీ పట్టాభి రామారావులో చూసుకో గల్గుతున్నాడు.

"ఏమిటి, ఏం జరిగింది?"

అన్నారు ఆశ్చర్యంలోనుంచి తేరుకుని పట్టాభి.

ఫణి సమాధానం ఇవ్వలేకపోయాడు. రెండు చేతుల్తోనూ ముఖాన్ని కప్పుకుని ఏడ్వసాగాడు.

ఆ దృశ్యం పట్టాభిని కలచివేసింది. ఫణి ఈరోజు ఏమిటో కొత్తగా కనిపిస్తున్నాడు. మానసికంగానూ, శారీరకంగానూ బాగా నలిగిపోయినట్లుగా వున్నాడు అనుకున్నాడు. ఏమి జరిగిందో తెలియదు గాని, ఏదో జరిగివుంటుందని మాత్రం పసిగట్టాడు.

వెంటనే వీల్‌ఛైర్ చక్రాలు వేగాన్ని అందుకున్నాయి. మరుక్షణంలో ఫణి దగ్గరకి చేరాయి.

"ఏం జరిగింది బాబూ...."

అన్నారాయన అతని వీపును రాస్తూ.

ఫణి, ఆ ఆప్యాయమైన పలకరింపుకు పులకరించిపోయాడు. ఎడారిలో వాయాసిస్సులా అనిపించాయి ఆయన మాటలు. అమాంతం ఆయన మోకాళ్ళమీదకి ఒరిగిపోయాడు. ఆయన వాళ్ళో తల వంచుకుని ఏడుపుని ఆపుకోడానికి ప్రయత్నం చేస్తున్నాడు.

పట్టాభి అతని తల నిమిరాడు వాత్సల్యపూరితంగా.

"ఏం జరిగింది నాయనా? ఇవ్వేళ ఎందుకంతగా కలతపడుతున్నావు.... ఏమయింది?"

అంటూ అడిగారు.

"జరక్కూడనిదే జరిగింది బాబాయిగారూ .. అమ్మకి కోపం తెప్పించాను.... ఎప్పుడూ లేనంతగా బాధపెట్టాను ..."

అంటూ వెక్కిళ్లతో చెప్పుకుపోయాడు ఫణి

ఆ మాటలు పట్టాభిని అంతగా కదిలించినట్టు లేదు. ఆయన చాలా తేలిగ్గా తీసుకున్నారు. పైగా పెదవులమీద చిరునవ్వు చిందించారు. చిందించి—

"అంతే కదా..., ఇంకా ఏమిటో అనుకున్నాను? మీ అమ్మకి కోపం రప్పించడం — మీ అమ్మ బాధపడ్డం ఇవ్వేళ ఏమీ కొత్తగాదుగా .... ఎందుకంతగా కలవరపడుతున్నావు .... అంతా చక్కబడుతుంది.... నువ్వు వూరుకో...."

అన్నారు


తల్లీకొడుకుల మధ్య కలతలు ఈనాటివి కాదు. ఫణి పట్టుకనుండీ వస్తున్నవే ...ఎప్పుడూ వుండేవే ఇది తెలిసిన పట్టాభి ఫణి మాటల్ని తేలిగ్గా తీసుకోవడంలో అర్థం లేకపోలేదు.

"కాదు, బాబాయిగారూ .... ఇది ఎప్పుడూ జరిగే గొడవలాంటిది కాదు. చాలా తీవ్రమైనది."

"ఊరుకుందూ. నాకేమిటో కొత్తగా చెబుతున్నావేమిటి? మీ అమ్మా నువ్వూ ఇలాంటి తీవ్రమైన గొడవల్లో ఎన్నిసార్లు చిక్కుకోలేదు. అయినా మీ అమ్మకి చీమ కుట్టినా పాము కరిచినంతగా బాధపడ



యువ




తావు....ఎందుకు ఫణీ....? ఆమె మనసు మరల్చుకోనీ .. నిన్ను కొడుగ్గా ఆదరించే మంచిరోజులు రానీ .... అప్పుడు మీ అమ్మని పువ్వుల్లో పెట్టుకుని పూజించుదువు గాని ... అంతవరకు ఓపిక పట్టు .."

"ఆ మంచిరోజు వచ్చేసింది బాబాయి గారూ. ..ఆ మంచిరోజు వచ్చేసింది.... మా అమ్మ నన్ను కొట్టింది...."

అన్నాడు ఆనందంగా ఆవేశంగా ఫణి.

అందుకు పట్టాభి చలించలేదు. ప్రతిగా నవ్వి. పైపు నోట్లో పెట్టుకున్నారు. అయన్ని గమనించినట్టు లేదు ఫణి. తన ఆవేశంలో చెప్పుకుపోతున్నాడు....

"మా అమ్మ నన్ను కొట్టింది బాబాయి గారూ .. తప్పుపని చేసినందుకు శిక్షించింది .... నేను తప్పుపని చేసినందుకు శిక్షించింది...."

ఫణి మాటలకి పట్టాభి ఉలిక్కిపడ్డారు. ఆయన నోట్లోని పైపు జారి క్రింద పడింది. నోరు తెరచి—

"నిజమా?" అన్నారు.

ఏదో జరగరానిది జరిగిపోయినట్టు ఆశ్చర్యపోయారు.

"నిజం బాబాయిగారూ...నిజం. కాని, ఈ శుభసమయంలోనే ఇల్లు విడిచిపెట్ట వలసి వస్తున్నది అమ్మకీ మీకూ దూరమై పోవలసి వస్తున్నది. అందుకే విచారంగా వుంది...."

అన్నాడు ఫణి తల దించుకుని....

"ఎందుకు ఫణీ .... అలా యెందుకు జరిగింది....?"

అన్నారు ఆశ్చర్యంగానే పట్టాభి.

"మా అమ్మ నా ముఖం చూపించవద్దంది....నా ముఖం కనపడితే చచ్చిపోతానంది....బాబాయిగారూ....మా అమ్మ చావును నేను చూడలేను....మా అమ్మ బ్రతికివుండాలి. వెయ్యేళ్ళు వర్ధిల్లాలి....నాకు సెలవు ఇప్పించండి....నేను వెళ్ళిపోతాను...."

అంటూ వేడుకున్నాడు ఫణి.

పట్టాభికి ఆ మాటలు దిగ్భ్రమ కలిగించాయి. ఇది కలా? నిజమా? అన్నంత ఆశ్చర్యంలో వున్నారాయన.

"ఫణీ....నువు తొందరపడకు. నేను కనుక్కుంటాను. ఇప్పుడే కనుక్కుంటాను...." అంటూ చేయిదగ్గరున్న కాలింగ్ బెల్‌ని నొక్కారు.

"లేదు బాబాయిగారూ....మా అమ్మ నిర్ణయానికి తిరుగులేదు. నేను ఈ యింటిని విడిచిపెట్టడంకంటె గత్యంతరం లేదు. ఈ నాటితో ఈ యింటికి నాకూ ఋణం చెల్లిపోయింది. బాబాయిగారూ ... అమ్మ ఆదరణకి దూరమై అల్లల్లాడిపోయే నాకు మీ చల్లని నీడని ప్రసాదించారు. తల్లీ తండ్రీ దైవం అన్నీ మీరే అయి నన్ను ఇంతవాణ్ని చేశారు. నన్నొక మనిషిని చేశారు. మీరే గనక నన్ను ఆదుకొనకపోతే అడవిలో క్రూరమృగానికీ నాకూ ఏమీ తేడా వుండేదికాదు.... మంచి అంటే ఏమిటో మీవల్ల తెలుసుకున్నాను....మంచి గుణాలు అంటే ఎలా వుంటాయో మీద్వారా తెలుసుకున్నాను. మంచి ప్రవర్తన అంటే ఏమిటో మీరు నాకు బోధించారు. నన్ను మా అమ్మ ఈ సంఘానికో చీడపురుగుగా తయారు చెయ్యాలనుకున్నది. మీరు మనిషిలా మీలో కలుపుకున్నారు. మీరు దేవతలు. మీ ఆదరణని మీ వాత్సల్యాన్నీ ఎన్ని జన్మలెత్తినా మరచిపోలేను. మీవల్ల నా జీవితం పునీతమైపోయింది. మీ దయవల్ల నాకు నేనుగా నిలబడగల శక్తి ఏర్పడింది. ఇప్పుడు నేను ఎక్కడికి వెళ్లినా—ఏం చేసినా ఏ సజ్జనుడికీ తీసిపోను. ఇదంతా మీ చలవ నా గురించి మీరు బాధపడకండి. నాకిప్పుడు ఏ దిగులూ లేదు. లోకంలో కనీసం మామూలు మనిషిగా అన్నా చలామణీ అయ్యే అర్హతలు నాలో వున్నాయి. వాటిని నేను కాపాడుకుంటాను. మా అమ్మ కోరిక ఏదయినప్పటికీ, మా అమ్మ ఆశయం ఏదయినప్పటికీ మీ మనిషిగా—మీ మనసులా—నేనెలాంటి నీచానికీ పాల్పడను. మీకు హామీ ఇస్తున్నాను. నన్ను నమ్మండి ...కాని, నాదొక్కటే విచారం. మా అమ్మ నన్ను శిక్షించే స్థితికి వచ్చినప్పుడు—నేను తప్పుచెయ్యగా దండించే భాగ్యం అబ్బినప్పుడు—నేను కలలుకన్న రోజులు సమీపించినప్పుడు ఆ అదృష్టానికి దూరమైపోతున్నాను...అదీ నా బాధ..."

—అంటూ ఒక్క క్షణం కూడా అక్కడ వుండకుండా వడివడిగా అడుగులు వేసుకుంటూ వెళ్ళిపోయాడు ఫణి.

"ఫణీ....ఫణీ...." అన్న పట్టాభి పిలుపు గాలిలో కలిసిపోయింది.

* *

బాణంలా దూసుకు పోతున్న ఫణి— పట్టాభి పిలుపుతో తన తల్లి అతని దగ్గరికి వెళ్ళడాన్ని గమనించాడు. ఒక్కసారి వెనుతిరిగి చూశాడు. కాని, అతను ఆశించినట్టుగా జానకి అతన్ని చూడలేదు చూసికూడా చూడనట్టే పట్టాభి రీడింగ్ రూమ్ వైపు వెళ్ళిపోయింది.

ఫణిలో నీరసం ఆవహించింది. అడుగులో అడుగు వేసుకుంటూ బయటి గుమ్మందాకా వచ్చాడు. గడపదాటుతూ అనుకున్నాడు—

"ఈ రోజుతో ఈ యింటికీ నాకు చెల్లు"—అని. అనుకుంటూనే గడప దాటబోయాడు.

ఎవరో వెక్కుతూ ఏడుస్తున్న ధ్వని సన్నగా వినిపించింది. ఇంకెవరు? రాధే అయివుంటుంది!

ఫణి కాళ్ళకు బంధాలు పడ్డాయి. అడుగులు తడబడ్డాయి. తటపటాయించాడు ముందుకీ వెనుకకీ వూగిసలాడాడు.

బాబాయి గారికి ఇది ద్రోహం అని గ్రహించాడు... నేను పశువునా? మనిషినా? అని తలపోసినట్లున్నాడు. అతనిలో అర్ధ్రత మేల్కొన్నది.

అయస్కాంతాన్ని చేరుకొన్నట్టుగా చేరుకున్నాడు రాధని.

ఆమెని గట్టిగా వాటేసుకొని భోరుమన్నాడు.

"నేను చెయ్యరాని తప్పు చేశాను.... నన్ను క్షమించు రాధా...."

అన్నాడు ఉద్రేకంతో అంతులేని పశ్చాత్తాపంతో.

రాధ అతని ప్రవర్తనకి స్థాణువులా నిలబడి పోయింది. కలా? వైష్ణవ మాయా? అన్న నిజా నిజాల తలంపులో వుక్కిరి బిక్కిరై పోయింది.

ఏమైతేనేం ఆమె ఆశ తీరింది. ఆమె జీవితం ధన్యమైపోయింది. ఆమెకి కావలసింది అదే!

క్షణంలో ఆమె కన్నీళ్ళు ఆనందాశ్రువులై పోయాయి. ఆనంద పారవశ్యంలో ఆమె తన్ను తాను మరచిపోయింది. అతని పాదాల మీదికి వొరిగిపోయి—

"నా దైవం కరుణించాడు, నన్ను అనుగ్రహించాడు" అన్నది.

ప్రాణానికి ప్రాణంగా ప్రేమించిన రాధని అంతగా హింసించినందుకు ఫణి పరితపించిపోయాడు.

"రాధా ...నువ్వు బాధపడతావని నాకు తెలుసు రాధా....నాకు తెలుసు. కాని, అనివార్య కారణాలవల్ల నేను అలా ప్రవర్తించవలసి వచ్చింది. నన్ను క్షమిస్తావు కదూ....? నీ సుతి మెత్తని హృదయాన్ని రాక్షసుడిలా నలిపి వేశాను. ఎంత బాధపడిపోయి వుంటావో? ఎంతగా అల్లల్లాడిపోయి వుంటావో? తలుచ

కుంటేనే భయంగా వుంది....''

అతని మాటలు రాధని సంభ్రమాశ్చర్యాలలో ముంచివేశాయి. ఏది నమ్మాలో ఏది నమ్మకూడదో ఆమెకి అర్థం కావడం లేదు.

''అయితే మీరు ఇప్పటిదాకా ఆడిందంతా నాటకమా...?''

అనడిగింది సందేహనివృత్తి చేసుకుందామని.

''నాటకంకాదు....మన ప్రేమకి ఒక పరీక్ష....!''

''పరీక్షా....! ప్రాణాలతో చెలగాటమా? అంత భయంకరమైన పరీక్షా? నేనెలా భరించగలననుకున్నారు ...?''

''నువు భరించలేవని నాకు తెలుసు రాధా....మా అమ్మ ఎదుట అలా నటించవలసి వచ్చింది. ఏం చెయ్యను?''

''మీ నటన మీ అమ్మగారిని ఎంతగా బాధపెట్టిందో తెలుసుకున్నారా ..?''

''అవసరంలేదు రాధా ... అవసరం లేదు....నేను అలా ప్రవర్తిస్తేనే మా అమ్మకి తృప్తిగా వుంటుందనుకున్నాను. సంతృప్తిగా వుంటుందనుకున్నాను....''

అతనేమంటున్నాడో రాధకి అర్థం కాలేదు అయోమయంగా చూసింది.

''నన్ను హింసిస్తే మీ అమ్మగారు సంతోషిస్తుందనుకున్నారా....ఎంత పొరపడ్డారు. నాకు జరిగిన అవమానాన్ని తలచుకుని ఆమె ఎంతగా కుమిలిపోయారో తెలుసా? నాకొచ్చిన కష్టమేమీ వుండదనీ, కంటికి రెప్పలా కాపాడతాననీ వాగ్దానం చేశారు .... మీ అమ్మగారి హృదయం అమృతంలాంటిది. అలాంటి మాతృమూర్తిని మీ రపార్థం చేసుకుంటున్నారు. ఆమే గనక నాకు సానుభూతి కనబర్చక పోతే ఈపాటికి మీకు నా శవం కనపడి వుండేది .... అయినా మీకేమయింది? అసలు వొంట్లో బాగుంటున్నదా? ఒకసారి ఏ మెంటల్ స్పెషలిస్టునన్నా చూడలేకపోయారా....?''


రాధ మాటలకి ఫణి నవ్వుకున్నాడు. అమాయకంగా వెలిబుచ్చుతున్న అభిప్రాయాలని అతని నవ్వు గాలిలో తేల్చేస్తున్నది....అర్థరహితం చేస్తున్నది.

''పొరపడింది నేను కాదు రాధా. నువ్వు మా అమ్మని నేను అర్థం చేసుకున్నంతగా—ప్రపంచంలో ఏ కొడుకూ ఏ తల్లినీ అర్థం చేసుకోలేదు. మా అమ్మ సంగతి నీకు తెలియదు ...నీకు తెలిసింది చాలా తక్కువ ''

''అయితే ఆమెనే డాక్టరుకు చూపించలేకపోయారా .... ఎందుకింతగా అశ్రద్ధ చేశారు....?

''నీ ప్రశ్నల్లో నీ ముఖంలాగా అమాయకత్వం తప్పితే మరేం కనిపించడం లేదు. అందుకే నాకు నవ్వు వస్తున్నది. మా అమ్మ విశేషంలాంటి మనిషి. ఏ డాక్టరుకీ చూపించవలసిన అవసరంలేదు.''

''అయితే మీరు ఆమె అభిప్రాయా




లకి వ్యతిరేకంగా ప్రవర్తిస్తే సంతోషిస్తుందనీ....సంతృప్తి పడుతుందనీ.''

''అవును. నిజం. కాని, నువు చెప్పినట్టు కాదు. ఒక్కమాటగా చెప్పాలంటే— నేను దుర్మార్గుడుగా వుంటే మా అమ్మకి కొండంత సంతృప్తి ...!'

''నేను నమ్మను ...''

'నిన్ను నమ్మించడానికి ప్రయత్నిస్తాను ...''

''మీరు ప్రయత్నించవచ్చేమో గాని... యదార్థంగా మాత్రం అలా జరగదు. ఏ తల్లీ తను కన్నకొడుకు దుర్మార్గుడు అవాలనీ, దుష్ప్రవర్తనకు అలవడాలనీ కోరుకోదు....ఇది అసంభవం. అలా జరగదు....''

''అవును. నిజమే. లోకంలో సర్వసాధారణంగా జరిగేవిషయాన్ని చెప్పావు. కాని, మా అమ్మ విషయంలోనూ, నా విషయంలోనూ అది నిజంకాదు. నేను అందరిలాంటి కొడుకునూ కాదు. మా అమ్మదృష్టిలో నేను శత్రువును. గర్భశత్రువును....''

''అలా ఎందుకవుతుంది? ఈ ఇంట్లో అడుగు పెట్టీపెట్టగానే మీ ఆగ్రహానికి బలి అయ్యాను. మీ అమ్మగారి అనుగ్రహానికి పాత్రురాల్ని కాగలిగాను. మీ అమ్మగారిలో ప్రత్యేకత వున్నమాట నిజమే. కాని, మీరు చెప్పేవిధంగా మాత్రం కాదు. ఆమె సాటి స్త్రీగా— సాటి మాతృమూర్తిగా నన్ను దరికి చేర్చుకున్నారు. ఆమెలో ఎలాంటి అవలక్షణాలూ నాకు కనిపించలేదు. పైగా,

ఆమె నాకో దేవతలా కనిపించింది....''

''అది నీ అదృష్టం రాధా....అది నీ అదృష్టం. అందుకే నాకు చాలా సంతోషంగా వుంది. నువ్వు ఈ విధంగా ఈ ఇంట్లో ప్రవేశించావు. అనుకోని పరిస్థితుల్లో మా అమ్మ ఆదరణకి పాత్రురాలు కాగలిగావు. ఇప్పుడు నీకింక ఏ కష్టమూ రాదు. ఆ తల్లి నీడలో నీ భవిష్యత్తు సుఖమయమవుతుంది. నువు సుఖపడతావు....నాకంతకంటే ఏం కావాలి.... ఇప్పుడు నేను విశ్రాంతిగా వుండొచ్చు.... అందుకే ధైర్యంగా వెళ్ళిపోతున్నాను.''

''వెళ్ళిపోతున్నారా. ఎక్కడికి?''

''చెప్పలేను....ఎక్కడికి వెళ్తున్నానో నాకే తెలియదు....''

''మళ్ళీ ఎప్పుడొస్తారు....?''

''అదీ తెలియదు....''

''అంటే....ఇంక రారని అర్థమా?'' అయితే నన్నుకూడా తీసుకుపోండి. నేనూ మీతోనే వస్తాను....''

''రాధా....నువు తొందరపడకు. నాకే ఒక దారీ తెన్నూ లేదు....నిన్ను కూడా పెట్టుకుని ఎక్కడ తిరగను? అందులోనూ నువు పట్టిమనిషివి కావు. నీకు మంచి ఆశ్రయం దొరికింది. మా అమ్మ నీడలో నీకు ఏ లోటూ రాదు. నువు చాలా అదృష్టవంతురాలివి. అందుకే మా అమ్మ అనురాగాన్ని అందుకోగలిగావు.''

''నన్ను ఆదరించగల్గిన మీ అమ్మగారు మిమ్మల్ని ఆదరిస్తారు....ఇక్కడే వుండిపోండి....''

''లేదు రాధా .... మా అమ్మ చాలా మాటపట్టింపు మనిషి. ఆమె శపథం విన్నావుగా. నేనామెకి మళ్ళీ కనిపిస్తే ఉరిపోసుకుంటానంది. అన్నంత పనీ చేస్తుంది .. మా అమ్మ సంగతి నీకు తెలియదు....''

''తెలియదు తెలియదు అనడమే గాని .... తెలియజెప్పడం వుండదా? చెప్పండి .... మీ అమ్మగారు మిమ్మల్ని అలా ఎందుకు చూస్తున్నారు....మీరామె కన్నబిడ్డ కాదా?''


''కన్నబిడ్డనే .... కాని. కన్నతల్లి ప్రేమకి నోచుకోని అభాగ్యుణ్ణి....''

''అదే. ఎందుకూ అంటున్నాను ... మీరు చేసిన నేరం ఏమిటి?''

''నేరమా? నేరం చేసేవుంటే నిజంగా ఆదరించునేమో నా తల్లి. నేరం చెయ్యకపోవడమే నా నేరం....''

''చాలా విచిత్రంగా వుంది. ఇందులో ఏదో రహస్యముంటుంది. లేకపోతే ఆమె మీమీద ఇంత పగబూనదు....ఆ రహస్యం మీకూ తెలిసేవుండాలి. చెప్పండి. ఆ తల్లి అభీష్టానికి వ్యతిరేకంగా మీరు చేసిన దారుణం ఏమిటి?''

''నన్నలా అడక్కు రాధా. నేను చేసిన అపరాధమేమిటో నాకే తెలియదు అంటున్నాగా. నన్ను నమ్ము. నిజంగా నాకు తెలియదు. నాకు తెలిసిందల్లా ఒకటే! మా అమ్మ నన్ను చిన్నప్పటినుంచు




నడిపించాలని ప్రయత్నించడం....''

''ఎంతయినా కన్నతల్లి కదా, అలా ఎందుకు ప్రవర్తిస్తున్నదంటారు? ఎప్పుడయినా ఆలోచించారా....?''

''ఆలోచనా?....సర్వకాల సర్వావస్థల్లోనూ నా చింత అదే. మా అమ్మ ఒక విచిత్రమైన మనిషి. ఎంత విచిత్రమైన మనిషి అయినప్పటికీ కారణరహితంగా నన్ను పెడత్రోవన పెడుతుందనుకోను. ఏదో బలవత్తరమైన కారణం వుండే వుంటుంది. ఏదో రహస్యం వుండే వుంటుంది. తెలుసుకుందామని చాలాసార్లు ప్రయత్నించాను. నేనేకాదు, పట్టాభిరామారావుగారుకూడా ఈ విషయంలో విఫలులయ్యారు. నా విషయంలో తప్పితే మిగతా విషయాల్లో మా అమ్మ చాలా సాత్వికమైన మనిషే. ఆమెకీ హృదయముంది. మెత్తని మనసు వుంది. ఆమె బాధపడుతుండగా నేను అనేకసార్లు చూశాను. ఆమె ఏడుస్తుండగా చూశాను. చెప్పలేని ఆవేదనతో సతమతమైపోవడం గమనించాను. ఆమెలో ఏ అగ్నిగుండాలు మెదుల్తున్నాయో? ఏ తరకు రంపాలు కదుల్తున్నాయో? ఆమె ఏ ముళ్ళకంపల మీద నడుస్తున్నదో? తెలియదు. అందుకే మా అమ్మ అంటే నాకు అభిమానం. ఆమె నన్ను ఎంత చెడ్డత్రోవలో నడిపించాలని ప్రయత్నించినా—బాబాయిగారి దర్శకత్వంవల్ల నేను చెడిపోవడంలేదు. నా తల్లిని తల్లిగా గౌరవించే శక్తిని కోల్పోవడంలేదు....''

''మిమ్మల్ని తలుచుకుంటుంటే, మీ

జీవితాన్ని వూహించుకుంటుంటే నాకు మతిపోతున్నది. ఇలాంటి వొడిదుడుకుల్లో జీవిస్తున్నారని నేనెప్పుడూ వూహించ లేదు... నాకా అవకాశమే ఇవ్వలేదుమీరు. ఎప్పుడు చూసినా నవ్వుతూ త్రుళ్ళుతూ నాకు నిత్యసంతోషిలా కనిపించారు. నా జీవితంలో నవ వసంతాలు కురిపించారు. మీరింత బాగా నటిస్తారని ఎప్పుడూ ఆలోచించలేక పోయాను...."

"అదంతా నటన కాదు రాధా....నీ ప్రేమ మహత్యం! నీ సాన్నిధ్యంలో అన్నీ మరచి పోయేవాడిని. మైమరచి పోయే వాడిని.... నీతో వున్న ఆ కాస్సేపూ సర్వ సమస్యలకి దూరంగా వుండగలిగే వాడిని. చీకటిదారిలో పడి మార్గం తెలియకుండా ఎడారిలో కొట్టుమిట్టాడుతున్న నాకు ఆశా జ్యోతిలా కనిపించావు. ఆనంద దీపికలా అనిపించావు. అందుకే రోజురోజుకీ నీకు దగ్గరయి పోతూవచ్చాను. రోజు రోజుకీ నీమీద మోజు పెంచుకుంటూ వచ్చాను .... బాబాయిగారు నాకు మార్గ దర్శకులయితే — నువ్వు ఆ మార్గాన్ని కాంతివంతం చేసిన కరదీపికవి. నువ్వే లేకపోతే నా జీవితం చీకటై పోయి వుండేది రాధా. నా భవిష్యత్తు అగమ్య గోచరమై పోయి వుండేది...."

ఫణి కళ్ళల్లో నీళ్లు నిండాయి. ఆ కన్నీటిని తుడుస్తూ అతనిలో వొదిగి పోయింది రాధ.


"ఇంతకాలమూ ఇంత బాధనీ ఇంత కాలకూటాన్నీ మీరొక్కరే భరించారా ఫణీ.... ప్రాణానికి ప్రాణంగా ప్రేమిం చారే....మనసులో మనసుగా కలిపేసు కున్నారే....ఈ విషయం నాతో ఎందుకు చెప్పలేదు .... ఎందుకు చెప్పలేక పోయారు...."

"ఇది నావ్యక్తిగతమైన విషయం రాధా. ఎవరితోనూ చెప్పుకుని ప్రయో జనం లేదు. చెప్పి విన్నా కూడా వేధిం చడం తప్పితే నువ్వుమాత్రం చెయ్య గల్గింది ఏముంది....?"

"అయితే మీరు నన్ను అర్థం చేసు కున్నది అంతేనన్నమాట....! మీసుఖాన్ని పంచుకోవడంతోపాటు మీ దుఃఖాన్ని కూడా పంచుకోగల అర్హత నాకు లేదా చెప్పండి...."

"జరిగిపోయిందేదో జరిగి పోయింది. ఇప్పుడు తెలిసిందిగా ...ఇంక వూరడి స్తావో వురిపోసుకోమంటావో నువ్వే చెప్పు...."

"అలా అనొద్దు ఫణీ ...మీరులేని ఈ బ్రతుకెందుకు? మీకులేని సుఖం నా కెందుకు ..? మీ ఆత్మ శాంతికోసం నా చాతనైన సాయం చెయ్యనివ్వండి....మీ కష్టసుఖాల్లో నన్ను భాగం పంచుకో నివ్వండి. భరించలేని మీ మనోవ్యధకి అంతంలేదా? మంచిరోజు లనేవి రావా రావా ..మీ కథ వింటున్న నాకే ఇంత మనస్తాపంగా వున్నదే....వొంటరిగా మీ రెలా భరించగల్గుతున్నారు? ఎలా నిగ్ర




హింసకో గురవుతున్నారు....?"

"పిచ్చిదానా .... ఇంతటి దానికే నువ్వింతగా ఖేదపడిపోతున్నావే ? నేను అనుభవించిన మనోవేదనతో ఇది ఎంత? నేను ఊహ ఎరిగినప్పటి నుంచీ ఈ బాధని భరిస్తూనే వున్నాను.... విని భరించుకో గల శక్తి నీకుంటే విను చెబుతాను."

నాన్న ఎలా వుంటాడో నాకు తెలియదు. అసలు వున్నాడో లేడో నాకు తెలియదు పూర్తిగా లేడనికూడా అనుకోవడంలేదు. మా అమ్మ నుదుట బొట్టూ అనే పసుపూ కుంకుమలూ చూసి తండ్రి వున్నాడనే అనుకుంటూ వుంటాను. ఏనాడూ కనిపించక పోవడంతోటి లేడూ అనుకుంటూ వుంటాను.

నాకు ఊహ వచ్చేవరకూ నేను ఎలా పెరిగానో తెలియదు. మా అమ్మ ఎలా పెంచిందో తెలియదు. ఊహ వచ్చినప్పటి నుంచీ నా పతనం ఆరంభమయింది. అప్పట్లో నాకు మంచీ చెడ్డా తెలిసేదికాదు. ఉత్తమము, నీచమూ అర్థమయ్యేదికాదు. ఎలా అవుతుంది? కన్నతల్లి నన్ను తప్పుత్రోవలో నడిపిస్తుందని ఎలా అనుకుంటాను? కాని, అప్పుడప్పుడు "ఇదేమిటి? నా తల్లి నన్ను నా యిష్టానికి వాడేస్తున్నది?" అని నా చిన్నబుర్రలో తడుతూ వుండేది. అలా అనిపించినప్పుడు మా అమ్మ నాకో వరంలా తోచేది. నన్ను తీర్చి దిద్దుకోవడంలో సర్వ స్వతంత్రాన్నీ ప్రసాదించిన మా తల్లి ఎంత గొప్పది? అనుకునేవాడిని....

కాని, చిన్నతనంలో అలా గాలికి వదిలేస్తే నా భవిష్యత్తు అంధకారమై

పోతుందని తెలిసేదికాదు.

తోటివాళ్ళని చూసి నేర్చుకోవడం ఆ వయస్సులో సర్వసాధారణమైన విషయం. మంచయినా చెడ్డయినా తోటివాళ్ళనిబట్టే ఆధారపడి వుంటుంది. మంచీ చెడ్డా వేరు చేయగలిగే శక్తి నాకు ఆ వయసులో ఎలా వస్తుంది?

"అమ్మా చదువుకుంటాను. నా తోటి వాళ్లు చాలమంది బళ్ళోకి వెళ్ళి చదువు కుంటున్నారు...."

అన్నా నొకసారి అమ్మతో.

తనని "అమ్మా" అని పిలవకూడదని అమ్మ శిలాశాసనం.

"మరేమని పిలవను?" అని అడిగా నొకసారి.

"ఏమనీ పిలవవలసిన అవసరంలేదు. ఆ అవసరం నీకు కల్పించడం లేనప్పుడు ఇక పిలవవలసిన ప్రస్తావన ఎందుకొస్తుంది.... అదిగో దాన్ని చూడు.... అది నన్ను పేరెట్టి పిలిస్తేనే దాని అక్కర తీరుస్తున్నానా....?

—అంటూ కుక్కపిల్లని చూపించింది మా అమ్మ.

అప్పటిలో మా అమ్మమాటకి అర్థం అంతగా బోధపడలేదు.... ఇప్పుడు తలచుకుంటుంటే గుండె చెరువై పోతుంది. "నన్నెందుకు పుట్టించావు భగవంతుడా!" అని మూగవోయిన కంఠంతో ఏడ్చుకుంటూ వుంటాను....

అలాంటి పరిస్థితిలో మా అమ్మ దగ్గర్నుంచి — నా చదువు విషయంలో ఎలాంటి సమాధానం వచ్చిందో నువ్వూహించుకోవచ్చు.

"నువ్వు చదువుకుని.... ఊళ్ళేల నవసరంలేదు .... రోడ్లు ఖాళీగాపడి ఏడుస్తున్నాయి. వెళ్ళు. వెళ్ళి. నీకు తగ్గ స్నేహితుల్ని వెతుక్కో..."


నేను చదువుకోవడంలేదని ఎగతాళి పట్టించే మాటలు కావవి అమ్మ మనసారా వాంఛించిన నా భవిష్యత్తు అదే!

కుక్కపిల్లతో సమానంగా నేనూ పెరగసాగాను. దాని అవసరాలు తీరుతున్నట్టుగా నా అవసరాలూ తీరుతున్నాయి. నా ఆకలీ తీరుతున్నది.

నాకు తగిన ఫ్రెండ్సుని నేనూ వెతుక్కున్నాను. మా అమ్మమాటలు అక్షరాలా పాటిస్తూ. అప్పటినుంచే నా పతనం ఆరంభమైంది. నా పతనానికి రోజూ మా అమ్మ సోపానాలు వేస్తుండేది....

నా పెట్టెలోకి ఎలా వస్తుండేవో గోళీలు బొంగరాలూ వస్తుండేవి. అవి మా అమ్మ నాకిచ్చే బహుమతులని తెలుసుకోవడానికి అట్టేకాలం పట్టలేదు. మా అమ్మ అవన్నీ ఇస్తున్నదనీ — నేను ఆడుకోడానికి మా అమ్మ కావలసినంత స్వేచ్ఛ ఇచ్చిందనీ చెబుతుంటే నా తోటి వాళ్లు నోరు వెళ్ళబెట్టి వింటుండేవాళ్లు.

ప్రత్యేకంగా నాకో గది వుండేది. అందులో నాకు సంబంధించిన సామగ్రి అంతా వుండేది. నా స్వేచ్ఛని తలుచుకుని




ఉక్కిరిబిక్కిరై పోతూ వుండేవాడ్ని. నా మిత్రులు నన్ను మరింతగా ఉబ్బించేస్తూ వుండేవాళ్లు నా మిత్రుల దృష్టిలో మా అమ్మకి నేనొక్కగానొక్క గారాబు బిడ్డను; నాగారం. మా అమ్మ మమకారం ఎలాంటిదో వాళ్ళకు తెలియదు.

మా అమ్మ నన్నుచూస్తే అసహ్యించు కుంటుందనీ, పురుగును విదిలించినట్టు విదిలించి కొట్టేస్తుందనీ ..ఆప్యాయంగా పలకరించడం అంటుంది. "అమ్మా" అని పిలుచుకోడానికికూడా నాకు అర్హత లేదనీ—ఒకవేళ పొరపాటున "అమ్మా" అన్నా నాకు ఆ రోజు ఉపవాసమని మా మిత్రులెవరికీ తెలియదు.

ఆలా తెలియకుండా వుండడమే మంచిదనుకున్నాను. తెలిసినట్టయితే నా తోటివాళ్ళల్లో నాకంత గౌరవం ఏర్పడదు. నన్నో నాయకుడుగా వాళ్ళు ఎంచుకుని వుండరు. అప్పట్లో నా అదృష్టానికి నేనే మురిసిపోయేవాడిని.

ఆడుకుంటే అమ్మ కొడుతుందని ఒకడూ— బడికి వెళ్ళలేదని అమ్మ పోరు పెడుతుందని మరొకడూ — తప్పుపని చేసినందుకు దండించిందని ఇంకొకడూ— వాళ్ళవాళ్ళ అమ్మలగురించి చెప్పుకు పోతుంటే — అప్పుడు నేను యెంత అదృష్టవంతుడినో, అని మురిసిపోతూ వుండేవాడిని.

నాతోటి కుర్రవాళ్ళల్లో నా పరపతి పెరిగిపోసాగింది. నేనో రింగ్ లీడర్ని అయిపోయాను. ఒక జట్టుకు నాయకుడిని అయిపోయాను.

రోజంతా రోడ్లమీద తిరగడం—ఆక లయినప్పుడు అన్నానికి రావడం—నిద్ర

పోవాలనుకున్నప్పుడు ఇంటికి చేరుకోవ డం—ఇదీ నా కార్యక్రమం.

ఎక్కడికి వెళ్ళావని అడిగేవాళ్లు లేరు. ఏం చేశావని ప్రశ్నించేవారు లేరు. అసలు నేను వున్నానో లేదో అని చూసేవాళ్ళు కూడా లేకపోయారు.

నా స్నేహితులకు తగ్గరీతిలో నేను ఎదుగుతున్నాను. వాళ్లు నన్ను ఎడ్యుకేట్ చేస్తున్నారు. అది మంచో చెడో తెలియదు.

రానురాను నా పెట్టెలోకి చిల్లరమల్లర డబ్బులుకూడా వస్తుండేవి. అంతే, మా అమ్మ నా సొదరు ఖర్చులకుగాను అందులో వుంచుతుండే దన్నమాట....!

చేతులో బాగా డబ్బులు ఆడుతుండేవి. ఉత్తుత్తి చీట్లాటలు మానేసి డబ్బుతో ఆడడం ఆరంభించాను. వస్తుండేది. పోతుండేది.

ఒకరోజున చీట్లాటలో పెద్ద కొట్లాట జరిగింది. నిజానికి, ఆ కొట్లాట లేవదీసిన వాడినికూడా నేనే. జేబులోవున్న డబ్బు లన్నీ ఖాళీ అయిపోగా—ఓటమిని అంగీక రించలేక నా బలాన్ని ప్రదర్శించాను. ఫలితంగా రక్తం కళ్ళ చూడవలసి వచ్చింది.

ఆరోజు ఇంటికి తొందరగా వచ్చే శాను. అనుకోకుండా అమ్మకళ్ళ బడ్డాను. రోడ్డుమీద దుమ్మంతా నామీదే వుంది. చొక్కా చిరిగిపోయింది. అక్కడక్కడా రక్తం మరకలున్నాయి.

నా అవతారం చూసి అమ్మ తిడుతుం దనీ—కొట్టొచ్చుననికూడా భయపడ్డాను. అలా భయపడ్డానికి కారణం. అమ్మ తీక్షణమైన చూపులే.

"చీట్లాట ఆడాను డబ్బులన్నీ పోయాయి ఉక్రోషం పట్టలేక కొట్టేశాను. నాకూ దెబ్బలు తగిలాయి."

అన్నాను అమ్మ అడక్కుండానే. ఆ రోజు నన్ను శిక్షించకుండా విడిచిపెట్టదనే నా ఊహ.


కాని, నేను ఆశించినట్టు జరగలేదు.

అమ్మ చిన్నగా నవ్వుకుంది ఆ నవ్వు నా ఘనకార్యం తలచుకుని నవ్విన నవ్వు. నేను చేసిన మంచి పనికి సంతోషించిన నవ్వా....? అమ్మ ఎందుకలా నవ్వింది? నన్నెందుకు శిక్షించకుండా విడిచిపెట్టింది? కాదు, ఏదీ కాదు. ఆ నవ్వు నవ్వుకాదనీ, నా పతనావస్థ ఆరంభమైనందుకు అమ్మ పొందిన సంతృప్తి అని తెలియడానికి చాలాకాలం పట్టింది.

అప్పటినుంచీ ఆ నవ్వే నా కళ్ళల్లో మెదుల్తూవుండేది. కన్ను మూసినా తెరి చినా ఆ నవ్వే! ఆ నవ్వు నన్నేమిటో వెన్నాడుతున్నట్టుగా వుండేది. భరించుకో లేక పోయేవాడిని. అమ్మ నన్ను కొడితే బాగుండును. తిడితే బాగుండును గట్టిగా శిక్షిస్తే బాగుండును—అనే ధ్యాస అప్పటి నుంచే ఆరంభమైంది

ఆ తర్వాత కొద్ది రోజులు దాకా నా చేతికి డబ్బులు అందలేదు. పెట్లోకి

యువ




డబ్బులు వస్తాయని....రోజూ ఎదురు చూశాను. ఎప్పుడూ లేనిది "అమ్మ డబ్బులిస్తే బాగుండును" అనిపించింది. అలా చాల రోజులు గడచిపోయాయి. పైసాకూడా నా చేతికి దక్కలేదు.

నా ఫ్రెండ్సంతా నన్ను యెగతాళి పట్టించడం మొదలెట్టారు. అంతకంటే ఎక్కువగా—చీట్లాట దగ్గర కూర్చోడానికి అర్హత కోల్పోవడం—నన్ను బాధించింది. ఒక్కసారిగా ఏకాంతంలోకి తోసేసినట్టు అనిపించింది. పిచ్చెక్కినట్టుగా వుండేది. ఎవళ్లేమి మాట్లాడు కుంటున్నా — నా గురించే మాట్లాడు కుంటున్నట్టుగా. ఎవరు నవ్వినా — నన్నుచూసే నవ్వు తున్నట్టుగా భావించేవాడిని. అందరూ నన్ను అవమానిస్తున్నట్టుగా తలపోశాను.

అమ్మ నాకు డబ్బులివ్వడం మానే పింది. కొట్టక్కర లేకుండా తిట్టక్కర లేకుండా—అమ్మ నాకు విధించిన శిక్ష—అదిః లేదో. ఇలాంటి పనులకి అమ్మ నన్ను శి క్షి ం చ దు. ఇంకా ఉత్సాహ పరుస్తుంది తప్పితే....

ఒక రోజున నా కళ్ళని జిగేల్ మని పించే డబ్బు కనిపించింది. నా పెట్టెలో కాదు. రోడ్డుమీద నడిచి వెళ్ళి పోతున్న ఒక ఆసామీ జేబులో .... ఒక అతని జేబులోనుంచి నోట్ల కట్టలు నా కళ్ళని మిరుమిట్లు గొలిపాయి. మళ్ళీ నా స్నేహి తుల్లో కలసి మెలసి తిరగాలంటే డబ్బు కావాలి. ఎలాగయినా డబ్బు సంపా దించాలి....

కళ్లెదుట కట్టలు కట్టలుగా డబ్బు కని పిస్తున్నది. అందిన అవకాశాన్ని జార వి డు చు కో వ డ ం నాకు ఇష్టంలేక

పోయింది.

నన్ను దొంగతనానికి ప్రోత్సహించిన మరోవిషయంకూడా వుంది. ఒక వేళ దొంగతనం సక్రమంగా పారితే డబ్బు నాదవుతుంది. లేకపోతే పట్టుబడి పోతాను. పట్టుబడిపోతే ఈ విషయం అమ్మకి తెలుస్తుంది. అమ్మ వూరుకోదు. నన్ను గట్టిగా కొడుతుంది. అమ్మ చేతులు నా మీద పడతాయి. ఆ ఆనందం అనుభవించాలని చాల రోజులుగా కనిపెట్టుకు కూర్చున్నాను. ఇప్పుడో మంచి అవకాశం దొరికింది. ఎలా జరిగినా పరవా లేదు. చూద్దాం, ఏం జరుగుతుందో—అన్నట్టుగా అతన్ని సమీపించాను. ఇది వరకు ఎప్పుడూ దొంగతనం చెయ్యలేదు. అయినా నాకు భయం వెయ్యలేదు. పట్టుబడినా మంచిదే అన్న నా తలంపే అందుకు కారణం కావచ్చు ధైర్యంగా ముందడుగు వేశాను.

నడిరోడ్డులో — పట్టపగలు—అంత జనసంచారంలో — ఎదురుగా వెళ్ళే జేబులోనుంచి నోట్ల కట్టలు తొంగిచూసే పర్సును కొట్టేస్తుంటే చూస్తూ వూరుకునే రోజులు ఇంకా రాలేదు. రాలేదు గనకనే నేను పట్టుబడి పోయాను. అతని బలమైన చేతికి చిక్కిపోయాను....అంతతో పోలేదు, ఆ ఆసామీ నన్ను దవడలు వాయగొట్టాడు.

చుట్టూ జనం మూగారు. సంగతి విని మరికొంతమంది యోధులు ముందుకు వచ్చారు. నన్ను చితక్కొట్టేశారు.

కొందరు పోలీసులని పిలవండి అన్నారు. మరికొందరు పోలీసుస్టేషనుకు తీసుకుపదండి అన్నారు. మొత్తంమీద అక్కడ ఒక పెద్దగుంపు పోగయింది.

ఆ గుంపులోనుంచి ఒక పెద్దమనిషి నన్ను రక్షించాడు. అతను నన్ను పట్టాభి రామారావుగారి ఇంట్లో చూశాడట. ఆయనకి సంబంధించిన మనిషిని అనుకున్నాడు. వెంటనే వచ్చి నాకు అండగా నిలిచాడు.


పట్టాభిగారి పేరు చెబితే ఎంతంతటి వాళ్ళూ వినయవిధేయతలు ప్రదర్శిస్తారు. పట్టాభిగారి అస్త్రం జనంమీద బాగా పని చేసింది. నన్ను పెద్దమనిషికి అప్పగించి ఎవరిదారి వారు చూసుకున్నారు.

పెద్దమనిషి నన్నుతీసుకుని పట్టాభిగారి దగ్గరకి వచ్చాడు. వచ్చి ఫిర్యాదుచేశాడు.

—అంతా విని పట్టాభిగారు చాలా ఆశ్చర్యపడ్డారు. అంతకు మించిన బాధని అనుభవించారు.

"ఏం దొంగతనం చేశావా....?"

అని నన్నడిగారు. నేనేమీ సమాధానం చెప్పలేదు. చెప్పడానికి ఏమీ లేదని పించింది. దీని పర్యవసానం యెలా వుంటుందో చూడాలనిపించింది. మా అమ్మ ప్రతి చర్య ఎలా వుంటుందో గమనించాలనిపించింది. ఆ చిన్న వయసులో మా అమ్మ దెబ్బలకోసంకూడా అంతగా అంగలార్చేవాడిని....!




పట్టాభిగారి ప్రశ్నకి నా మౌనం ఏం సమాధానంగా ఊహించుకున్నారో ఏమో ఆయన కనుబొమలు లేచాయి. రెప్ప వెయ్యకుండా చూశారు. వెంటనే కాలింగ్ బెల్ నొక్కారు.

క్షణాల్లో మా అమ్మ అక్కడికి వచ్చింది. దోషిలా నిలబడ్డ నన్నూ—అపరిచిత వ్యక్తినీ—పట్టాభి రామారావు గారినీ మార్చిమార్చి చూసింది అమ్మ.

"పిలిచారా...?" అనడిగింది.

"అవును జానకీ .. ఫణి చెడిపోతున్నాడు. ఇవ్వాళ దొంగతనం చెయ్యడానికికూడా సిద్ధపడ్డాడట .. వీరాస్వామిగారు అడ్డుపడి ఆపుచేశారు గాని....లేకపోతే మనవాడు దక్కేవాడు కాదు పోలీసువాళ్లు పసువుతీసి పందిరివేసి వుండేవాళ్ళు."

"నిజమా....వాడు దొంగతనం చేస్తున్నాడా?" అనడిగింది అమ్మ.

"అవును....అదిగో వీరాస్వామిగారే మీవాడ్ని ఇక్కడికి చేర్చారు. ఫణిని అలా గాలికి వదిలెయ్యడం బాగులేదు జానకీ." అన్నారు పట్టాభి.

"నా కొడుకు బాగోగుల గురించి నాకు తెలుసు బాబుగారూ...."

"అయితే తెలిసే దొంగగా తయారు చేస్తున్నావా....?"

"అవును...."

"జానకీ ...!"

అమ్మ మనస్తత్వం ఏమిటో అప్పటి వరకు బాబాయిగారికి తెలియదు. నాపట్ల ఆమె ఎలా ప్రవర్తిస్తున్నదీ అన్న విషయం ఆయనకు తెలియదు అదే ప్రధమం. అందుకే ఆయన ఎంతో ఆందోళన

చెందారు.

"గోరుతో పోయేదాన్ని నిర్లక్ష్యం చేస్తే గొడ్డలికోసం వెతకాల్సి వస్తుంది జానకీ. కన్నతల్లివి. పిల్లలగురించి. వాళ్ళ భవిష్యత్తును దిద్దితీర్చడం గురించి నీకు నేను చెప్పక్కరలేదు. నీ కొడుకు చెడిపోతున్నాడు .... ఇంత క్రితంకూడా నీ కొడుకుగురించి వినివున్నాను. చిన్నపిల్లవాడు. ఏదో అల్లరిచిల్లరగా తిరుగుతున్నాడు అనుకున్నాను. నువు భయభక్తుల్లో వుంచకపోతావా అనుకున్నాను. కాని, వ్యవహారం చాలదూరం పోతున్నది. ఫణి దొంగతనాలు చెయ్యడందాకా వచ్చాడు.... నువ్వు తల్లిగా నీ కర్తవ్యాన్ని ఏమరుస్తున్నావేమోనని నాకు భయంగా వుంది...."

"నాకూ భయంగానే వుంది బాబుగారూ. మీరు నాకు శరణమిచ్చారు. ఇంత పిడచ ప్రసాదించారు. జీవితానికో దారి ఏర్పరచారు. ఒక అనాధ కొడుకుమీద ఇంత శ్రద్ధ తీసుకుంటున్నందుకు... మీకు కాని విషయాల్లో జోక్యం కలగజేసుకుంటున్నందుకు—ఇది ఏ పరిణామానికి దారి తీస్తుందోనని నాకూ భయంగానే వుంది బాబుగారూ...."

అమ్మ తొణకలేదు, బెణకలేదు. ధైర్యంగా తన భయాన్ని బయటపెట్టింది.

"జానకీ... ఫణి నీ కొడుకు. నీ యిష్టమొచ్చినట్టు చేసుకోవచ్చు. అది నాకు అనవసర విషయమే కావొచ్చు. కాని, వాడు చెడిపోతున్నాడు. బాగా చెడిపోతున్నాడు. వాడిని క్రమశిక్షణలో వుంచు. వాడికి ఉజ్జ్వలమైన భవిష్యత్తును కల్పించు."

"వద్దు బాబుగారూ .... వద్దు. వాడు అలాగే పెరగాలి .... అలాగే పెద్దవాడు కావాలి. నా ఆశయం తీరాలి."

"వాడిని చేతులారా చెడగొట్టడం నీ ఆశయమా... ?"

"అవును ..."

"జానకీ...నువు నువ్వేనా? స్పృహలో వుండి మాట్లాడుతున్నావా .... వాడు నీ కొడుకు జానకీ. నీ కొడుకు....!"


"నాకు తెలుసు...."

"నీ మూర్ఖత్వంవల్ల ఒక నూరేళ్ళ జీవితం నక్షత్రంలా కాలిపోతుందని గ్రహించావా?"

"నాకు తెలుసు ..."

"ఏమిటి నీకు తెలిసింది....? చదువు సంధ్యలు లేకుండా రోడ్లవెంబడి తిరగనివ్వడమా? రౌడీలా తిరుగుతుంటే చూచి సంతోషించడమా? దొంగతనాలు చేస్తుంటే ఆనందించడమా? వాడినెందుకు అలా తయారుచేస్తున్నావు.... వాడి నిక్షేపంలాంటి బ్రతుకును చేజేతులా పాడుచేసి తీర్చుకుందామనుకునే ఆ ఆశయం ఏమిటి....?"

"బాబుగారూ .... దయవుంచి నన్నీ విషయంలో వొత్తిడి చెయ్యకండి. మీ ఉప్పు తిని బ్రతుకుతున్న విషయం నిజం.




మీకు ఎదురాడితే ఈ ఉన్న నీడకూడా కరువై పోతుందని తెలుసు. అందుకు నేను విచారించడంలేదు. తెలిసీ, మీ సేవలకి సంబంధించినంతవరకు నేనేమీ తప్పుచెయ్యలేదు. తప్పుచేస్తే చెప్పండి. వెంటనే సవరించుకుంటాను. క్షమించమని ప్రాధేయపడతాను. ఇక, ఫణి ప్రవర్తన అంటారా, అది నా స్వవిషయం. నా వ్యక్తిగత విషయాల్లో మీరు జోక్యం కలగజేసుకోకండి సిన్నా. నా కొడుకునూ మా మానాన మమ్మల్ని విడిచిపెట్టండి ఎవరి భవిష్యత్తూ ఎవరూ తీర్చిదిద్దలేరు. ఏది ఎలా జరగాలో జరుగుతుంది...."

"ఇలా వేదాంతం వల్లెవేస్తూంటే నీ కొడుకు పచ్చినెత్తురు తాగేవాడుగా తయారవుతాడు ..."

"తాగనివ్వండి .... నాకు కావలసింది కూడా అదే. నేను బ్రతుకుతున్నదికూడా ఆ శుభసమయంకోసమే .. !"

"జానకీ...నీకేమయింది? నువ్వెందుకు ఇలా మాట్లాడుతున్నావు .... వాడు చెడిపోతే నీకు కాదా....? వాడి ప్రవర్తన ద్వారా నువ్వు బజారుకెక్కుతావు....ఆ తర్వాత నిన్ను సంరక్షిస్తున్న నేను వీధిలో పడతాను .... ఇదంతా కావాలనే చేస్తున్నావా....?"

"క్షమించండి బాబుగారూ....నానుంచి మీకు ఎలాంటి మచ్చా రాకూడదని నిత్యమూ దేవుడ్ని ప్రార్థించు కుంటున్నాను. నా వల్ల మీకు అలాంటి ఆపద ఏదయినా వస్తుందని మీరు అనుకుంటే— ఇప్పుడే ఈ యిల్లు విడిచిపెట్టి వెళ్ళిపోతాను...."

"జానకీ....!"

"అంతేకాదు బాబుగారూ .... ఫణి విషయంలో మీరు వృధా శ్రమపడుతున్నారు. తల్లిగా నా కర్తవ్యాన్ని

నేను నెరవేర్చలేక పోతున్నానని మీరు బాధ పడిపోతున్నారు. మీరు దయామయులు. నా కొడుకును నిర్లక్ష్యం చెయ్యడం మీరు చూడలేక పోతున్నారు. మీ దయవాడిమీద ఏక్షణంలో ప్రసరించినా అది నాకు క్షేమం కాదు. నా జీవితానికి, నా బ్రతుక్కీ అది గొడ్డలి పెట్టు అవుతుంది. అలాంటి పరిస్థితిని కోరి తెచ్చుకో దలచుకోలేదు.... మీరు వాడి విషయంలో జోక్యం కలగ జేసుకోకండి .... వాడిని ఎలా పెంచాలో నాకు తెలుసు. ఎలా పెద్ద చెయ్యాలో నాకు తెలుసు నా కోరిక ప్రకారం నా కొడుకును నేను పెంచుకో నివ్వండి....లేదా, నాకు సెలవు ఇప్పించండి. ఇవ్వాళే, ఈ క్షణంలోనే ఈ యింటికీ నాకూ రుణం చెల్లిపోయింది అనుకుంటాను... '

అంటూ అమ్మ నా వైపు చూసింది. చూసి నవ్వింది. మళ్ళీ అదే నవ్వు. అదే భావప్రకటన.... ఆ క్షణంలో నేను చచ్చిపోతే ఎంత బాగుండును అనిపించింది.

అమ్మ నన్ను పీకనులిమి చంపేస్తే ఎంత హాయిగా వుండును? అనిపించింది.

నాకు ఏడుపు ముంచు కొచ్చింది. గొల్లున ఏద్చేశాను. .

''అమ్మా .... నన్ను తిట్టమ్మా ... నన్ను తిట్టు.... నేను దొంగతనం చేశానమ్మా.... నన్ను కొట్టు నీ కసితీరేదాకా కొట్టు... నన్ను శిక్షించు.... నన్నిలా విడిచి పెట్టెయ్యకమ్మా.... నీకు చేతులు నొప్పి పుడతాయనుకుంటే ఇదిగో ఈ హంటర్ తీసుకుని కొట్టమ్మా....''

అంటూ గోడకున్న హంటర్ తీసి అమ్మ చేతుల్లో పెట్టి ఏడ్చాను.

అమ్మ హంటర్ వైపు, నా వైపు, పట్టాభిగారివైపు చూసింది. కొడుతుందేమోనని నేను యెదురుచూశాను.


నన్ను కొట్టలేదు అమ్మ. నా ఆశ తీరలేదు. హంటర్‌ని చుట్టి గోడకు తగిలించి నావైపు చూసి మళ్ళీ నవ్వి వెళ్ళిపోయింది.

ఆ నవ్వునుంచి వెలువడిన చీమలూ జెర్రులూ నా వొళ్ళంతా ప్రాకాయి. నా ఏడుపు తారస్థాయి నందుకుంది. అలా ఎంతసేపు ఏడ్చానో నాకే తెలియదు.

కొంతసేపటికి పట్టాభిగారి చెయ్యి నా వంటిమీద పడింది. ఆయన మోకాళ్ళు పట్టుకుని ఏడ్చేశాను.

నన్నూ నా దైన్యస్థితినీ అర్థం చేసుకోడానికి పట్టాభిగారికి అట్టేసేపు పట్టలేదు. ~~ఆయన నా గురించి చాలా ఆలోచించారు.~~ ఆలోచించి ఒక నిర్ణయం తీసుకున్నారు. కృతనిశ్చయంతో నన్నాయన దగ్గరకు తీసుకున్నారు

ఆ క్షణంనుంచి నా జీవితానికో కొత్త మార్గం ఏర్పడింది. ఆ దయామయుని అండదండల్లో నా జీవితం రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. నా భవిష్యత్తు స్వర్ణమయం చెయ్యాలని ఆయన సంకల్పం. ఆయన సంకల్పం నెరవేర్చుకో




డానికి బంగారు సోపానాలు వేశారు. ఆ సోపానాలమీద నా నడక ఆరంభమైంది.

మా అమ్మకి తెలియకుండా ఇదంతా జరిగిపోతూవుంది. నా చదువు సంధ్యలు, నా సత్ప్రవర్తనా అంతా రహస్యంగా వుండాలని పట్టాభిగారి ఉద్దేశ్యం. ఆయన ఉద్దేశ్యం ప్రకారమే నేనొక నటుడుగా తయారయ్యాను. రెండురకాల జీవితాల్ని పోషిస్తున్నాను. నా నిజస్వరూపం ఒకటయితే నా బాహ్యప్రవర్తన మరొకటి. పట్టాభిగారు నన్ను ఎప్పటికప్పుడు సరిచేస్తూ నాలోని లోటుపాట్లని దిద్దుతూ ఇంతటివాడిని చేశారు.

కాని మా అమ్మదృష్టిలో నేను ఇంకా విద్యాహీనుడ్నే ఇంకా దుర్మార్గుడ్నే. నేనలా వుండడమే ఆమెకి ఆనందం. కన్నతల్లి ఆనందంకంటే కొడుక్కి కావలసింది ఏముంది....? అందుకే, ఆమె ఆనందం మేరకు నటిస్తున్నాను. దుర్మార్గుడుగా వ్యవహరిస్తున్నాను.

"రాధా, ఇప్పుడు చెప్పు ...నాలాంటి జీవితం ఎవరికయినా వస్తుందంటావా? నాలాంటి నిర్భాగ్యుడు ఎవరయినా వుంటారంటావా?"

రాధ ఏమీ మాట్లాడలేకపోయింది. ఆమెమాత్రం ఏం చెప్పగల్గుతుంది? ఏం చెప్పడానికీ నోరు పెగలక అతని హృదయానికి హత్తుకుపోయింది.

"రాధా... ఇప్పటికే చాలా ఆలస్యమైపోయింది, నన్ను వెళ్ళనీ, మా అమ్మ ఏ క్షణంలోనన్నా ఇక్కడికి రావొచ్చు. నన్ను చూడవచ్చు. ఆ తర్వాతి పరిస్థితి ఎలా వుంటుందో ఊహించలేము."

"అంతే, మీ అమ్మగారు అన్నంత

పనీ చేస్తారంటారా ...?"

"అందులో సందేహంలేదు. నేనిక్కడ నుంచి ఎంత తొందరగా వెళ్ళిపోతే అంత మంచిది."

"అయితే .... మిమ్మల్ని పూర్తిగా మరచిపోమని సెలవా? నా జీవిత మిలా అడవికాచిన వెన్నెల్లా వృధా అయిపో వలసిందేనా? మీ అమ్మగారిలో మార్పు రాదంటారా? ఆమె మీయెడ అలా ఎందుకు ప్రవర్తిస్తున్నదో తెలుసుకోడానికి మీరు ప్రయత్నమే చెయ్యరా... ?"

"చేసి ప్రయోజనంలేదు రాధా. మా అమ్మ ఎందుకలా చేస్తున్నదో తెలుసుకోవడం అంత సులభం కాదు ...అది నా దురదృష్టమని సరిపెట్టుకోవడమే మంచిది."

"మీరు తొందరపడి నిర్ణయం చేసుకోకండి. నేను ప్రయత్నించి చూస్తాను...."

"నువ్వా...."

"ఏం నావల్ల కాదా? కాకపోయినా— ప్రయత్నించడంలో తప్పేముంది?"

"ఏంలేదు ...కానియ్ ...? కనీసం, నువ్వు ఆ నిజం బయటపెట్టేవాకా అయినా నేను మా అమ్మకి దూరంగా ఉండాలిగా....అందుకే నన్ను వెళ్ళనివ్వ మని అంటున్నాను...."

"మీరు వెళ్ళక తప్పదంటారా...."

ఇంతకన్నా ఎక్కడ విడమర్చి చెప్పమంటావు రాధా .... కొన్నాళ్ళ పాటయినా మనకి ఎడబాటు తప్పదు... మంచి రోజులు వస్తాయి ... మీ అమ్మ మనసు మారుతుంది. మన కష్టాలు గట్టెక్కుతాయి...."

"నిజంగా నేనంత అదృష్టవంతురాలి నంటారా....? నాకంతటి భాగ్యం కలుగుతుందంటారా...."?

"రాత్రి తర్వాత పగలు వచ్చి తీరుతుంది రాధా ఆ ఆశనే లేకపోతే నేనిన్నాళ్ళు ఇలా బ్రతికి వుండేవాడిని కాదు. నేను వెళ్తున్నాను ...అప్పుడప్పుడు వచ్చి కలుస్తుంటాను నీవు నా కూడావచ్చినా రాకపోయినా—నీ మనసును నాతోనే తీసుకుపోతున్నాను కనక— నేను ఎక్కడున్నా క్షేమంగానేవుంటాను. నాగురించి విచారపడకు .."


అంటూ ఫణి పరిగెత్తినట్లుగా నడిచి వెళ్ళిపోయాడు. రాధ కన్నీళ్ళు ఆతన్ని ఆపలేక పోయాయి.

* *

"జానకీ నీ మూర్ఖత్వంవల్ల ఫణి శాశ్వతంగా దూరమై పోతున్నాడు... చూశావా...?"

"అవును బాబుగారూ.. వాడు కసాయివాడై పోయాడు. వాడి రాక్షసత్వానికి ఒక అమాయకురాలి జీవితం అన్యాయంగా బలైపోయింది అలాంటి వాడిని క్షమించి ఎలా విడిచిపెట్ట మంటారు?"

జానకి మాటలకి పట్టాభి స్తబ్ధ




చేయ్యాడు. ఆ మాటలు అయన్ని కొంత ఆనందపరచాయనే చెప్పాలి ..ఆమెలో మార్పు వచ్చిందని చెప్పక చెబుతున్నది ఆమె నిర్ణయం.

పట్టాభి పెదవులమీద చిరునవ్వు తాండవించింది. ఆయనకేదో ధైర్యం కలిగింది.

"చూశావా జానకీ.. ఒక అబలకి అన్యాయం జరిగిందంటే నువ్వెంతగా పరితపించిపోయావో ..! ఆ అబలని ఆదరిస్తున్నావు. ఆయిన వాడిని కాల దన్నుకుంటున్నావు కాని, ఫణి నువ్వను కుంటున్నంతటి రాక్షసుడుకాడు. అతని గుణగణాలు నాకు తెలుసు..."

"మీకు తెలియదు బాబుగారూ... వాడు పచ్చి మోసగాడు... దుర్మార్గుడు పీడడు ..తాగుబోతు...!"

"ఆ... ఇంకా ..!"

అంటూ నవ్వసాగాడు పట్టాభి. అతని నవ్వు జానకిని మరింత రెచ్చగొట్టింది.

"వాడి ఘాతుకం మీకు తెలియదు బాబుగారూ....ఆ అమాయకురాలిని ప్రత్యక్షంగా చూస్తేగాని ఆమె బాధని కళ్లారా చూస్తేగాని మీకు అర్థంకాదు...."

"నాకు అర్థమైంది జానకీ....నాకు అంతా అర్థమైంది కాని, ఫణి ఎప్పుడూ అంతటి పాడుపని చెయ్యడు...."

"అలాంటి నమ్మకం మీకెలా కలిగిందో నాకు తెలియదు. కళ్ళారా చూసిన సంఘటనని నమ్మలేనంత గుడ్డిదాన్ని కాదు నేను. ఇప్పుడే ఆ అమ్మాయిని తీసుకు వస్తాను ...ఆమెనే అడిగి తెలుసుకోండి. నిజానిజాలు తెలుస్తాయి...."

"ఆగు జానకీ....ఆగు. దీనికి సాక్ష్యాధారాలు, రుజువులూ అక్కరలేదు. నువ్వు చెప్పిన దాంట్లో అబద్ధంలేదు. నేను చెప్పిందీ నిజమే...."

"బాబుగారూ...."

అర్థంకానిదానిలా ఆశ్చర్యపోయింది జానకి.

"అవును జానకీ....ఆ విషయమే నీకు విశదీకరించి చెప్పాలని అర్జెంటుగా పిలిపించాను.

జానకీ నువ్వు నన్ను యజమానిగా చూస్తున్నావో? కాళ్లులేని కుంటివాడుగా జాలే చూపిస్తున్నావో?—నాకు తెలియదు గాని, నీ సేవల్లో నేను సర్వస్వమూ మరచిపోతున్నాను. నువ్వు లేకపోతే నా జీవితం ఎలా వుండేదో ఊహించుకోలేకపోతున్నాను.

అందుకే నువు నా హృదయంలో సుస్థిరమైన స్థానాన్ని ఏర్పరచుకున్నావు. దానికి నువ్వు ఎన్ని వ్యాఖ్యానాలన్నా చేసుకో, ఎన్ని అర్థాలన్నా తీసుకో. అంతకంటే విడమర్చి చెప్పలేను.


నీమీద నాకున్నది కేవలం జాలిమాత్రం కాదు. అనాధగా నా యింట్లో ప్రవేశించినా, నీమీద నాకు అంతులేని అభిమానం వుంది. నువ్వు నాకు పరాయిదానివిగా కనిపించలేదెప్పుడూ. సొంతంగా భావించుకున్నాను. బాంధవ్యం కలుపుకున్నాను. పవిత్రంగా ఊహించుకున్నాను.

—ఇదంతా ఇప్పుడు నీకు చెప్పవలసి వస్తున్నది. కారణం లేకపోలేదు. ఒకసారి నువ్వు ఏమన్నావో జ్ఞాపకం వుందా? నీ కొడుకు చెడిపోతున్నాడు, కట్టుదిట్టాలు చెయ్యమని నేను కోరినప్పుడు నువ్వు పెడచెవిని పెట్టావు. అంతకంటే ఘోరంగా నన్నూ, నా హద్దుల్ని వేలెత్తి చూపించావు. నీ సొంత విషయాల్లో జోక్యం కలగజేసుకోవడం నా తప్పే.

కాని. నువు నాకు పరాయిదానివి ఎలా అవుతావు? నీ కొడుకు నాకు పరాయివాడు ఎలా అవుతాడు? నువ్వు ఉపేక్షించినా, నీ కొడుకును సక్రమమార్గంలో పెట్టడం నా కర్తవ్యం అనుకున్నాను. కాని. అటువంటి చర్య నేను యెక్కడ తీసుకుంటానో, అని నువ్వు ముందుగానే హెచ్చరించావు. నేను బెదిరిపోయినమాట వాస్తవం.

అప్పుడు ఫణి మీద నేను శ్రద్ధతీసుకుంటే నువ్వెక్కడ దూరమైపోతావో అని భయపడ్డాను. ఎంత భయపడినా ఫణిని నిర్లక్ష్యం చెయ్యలేకపోయాను.

ఇప్పుడు ఫణి నువ్వనుకునే దుర్మార్గుడు కాడు. చాలా బుద్ధిమంతుడు. విద్యావంతుడు. కాలేజీ చదువుకూడా పూర్తిచేశాడు. పరీక్ష పాసైన రోజు అతను సంతోషించలేదు. అతను కృతార్థుడయితే నువ్వు సహించలేవని లోలోపల కుమిలిపోయాడు. అమ్మ ఆదరణకి పాత్రంకాని ఈ చదువులూ పరీక్షలూ తనకి వద్దని అక్కడితో తన




చదువుకి ఫుల్‌స్టాప్ పెట్టేశాడు. నేను ఎంత చెప్పినా వినిపించుకోలేదు...''

పట్టాభిగారు చెప్పుకుపోతుంటే జానకి గిజగిజలాడిపోయింది. ఆమెలో కోపమేవుందో—దుఃఖమే వుందో... ఏముందో చెప్పటానికి కష్టం.

''బాబుగారూ...'' అని గద్గదికంగా అంటూ సోఫాలో కూలబడిపోయింది జానకి.

''జానకీ...అవును. నేను చెప్పేదంతా యదార్థం. ఫణిని ప్రయోజకుడ్ని చేశాను. అతన్ని సుశిక్షకుడుగా పెంచి పెద్ద చేశాను. అతని భవిష్యత్తుకి వెలుగుని ప్రసాదించాను. నీ బాధ్యతని నేను నెత్తిమీద వేసుకుని అతన్ని మనిషిగా తీర్చాను. నీకు ఫణిలో కనిపించిందీ—ఫణిగురించి వినిపించిందీ అంతా బూటకం నటన.

వ్యక్తిగతంగా ఫణిబాబు చాలా మంచివాడు. నీకు కనిపించినంత మూర్ఖుడూ జ్ఞాన రహితుడూ కాదు. ఇదంతా నా సారధ్యంమీదనే జరిగింది. రహస్యంగా జరిగింది. ఎప్పుడో ఒకప్పుడు ఈ రహస్యం బట్టబయలు అవుతుందని నాకు తెలుసు. తెలుసుకున్న నువు నన్ను క్షమించలేవని కూడా తెలుసు.

సమయం చెయిజారి పోతున్నది. ఫణి దూరమై పోతున్నాడు. ఈ సమయంలో నీకు చెప్పకపోతే ఇంకెప్పుడు చెప్పను....?

నీకు తెలియకుండా నీ కొడుకుని ప్రయోజకుడ్ని చెయ్యడం నీ దృష్టిలో నేరమే కావచ్చు. కాని, ఈ విషయంలో నువు వెనకాముందూ ఆలోచించి నిర్ణయం తీసుకో. నువ్వా ఈ యింటికి దూరమై పోతే—ఈ కుంటివాడి గతి ఏమయి

పోతుందో ఒక్కసారి ఆలోచించి నువ్వు అడుగు వెయ్యి.

నేను చేసిన అపరాధానికి నన్ను తిట్టు. నీయిష్టమెచ్చినట్టు చెయ్యి కాని. ఈ యింటిని చీకటి చేసి వెళ్ళిపోకు. నా కోరికని మన్నించి ఫణిని మనిషిగా ఆదరించు. పాముగా చీదరించుకోకు. నీ చేతులు పట్టుకుని ప్రార్థిస్తున్నాను.... నువు నన్ను వంటరివాడిని చేసి వెళ్ళిపోకు. ప్లీజ్....

పట్టాభి కళ్ళు స్రవించాయి. అతని వీల్‌చైర్ వేగన్ని పుంజుకుని జానకిని చేరుకున్నది.

జానకి సమాధానం చెప్పలేదు. ఏమీ స మా ధా న ం చెప్పలేదు. ఏడుస్తూ కూర్చుంది. అసహాయంగా చేతలుడిగి వెక్కివెక్కి ఏడ్వసాగింది. ఆమె ఆశలు కూలిపోయినట్టుగా, లక్ష్యం దెబ్బతిన్నట్టుగా, తన బ్రతుకు ఆ నాటితో విచ్ఛిన్నమై పోయినట్టుగా, విచార మేఘాలతో ముసురువేసిన ఆమె ముఖాన్ని చేతుల్తో కప్పుకుని భోరుమని ఏడ్వసాగింది.

పట్టాభి ఆమెని అనునయించాలని తేరుకునేట్టు చెయ్యాలని ఎన్నోవిధాలుగా ప్రయత్నించారు.

"బాబుగారూ నన్నెందుకు యిలా అన్యాయం చేశారు? నా బ్రతుకుని ఇలా ఎందుకు కాల్చేశారు? నా జీవితాన్ని నిట్టనిలువునా చీల్చేసే అధికారాన్ని మీరెందుకు తీసుకున్నారు· బాబుగారూ, మీరు ఎందుకు తీసుకున్నారు?"

అంటూ గొల్లుమన్నది. పట్టాభిగారి మనసు పరిపరివిధాల పోయింది.

"జానకీ. నేను తప్పే చేశాను. నన్ను క్షమించు నన్ను క్షమించలేవా?"


పట్టాభి ఎంత ప్రాధేయపడినా ఆమె సమాధానం ఇవ్వలేదు.

"ఇప్పుడు నువ్వు ఇంతగా బాధపడవలసిన విషయం ఏముంది జానకీ?

"ఫణి నీ కొడుకు. అతను బుద్ధిమంతుడయ్యాడు ప్రయోజకుడయ్యాడని సంతోషించడం పోయి. ఏడుస్తున్నావా?

ఎందుకు జానకీ, అతనిమీద నీకింత పగ ఎందుకు? ఆ అమాయకుడ్ని ఇంత శత్రువుగా చూడాలని ఎందుకు అనిపిస్తున్నది?

అతను నీ కొడుకు కాదా? నిజంగా అయివుండడు. అవును కదూ? అతని జన్మరహస్యం ఏదో వుంది. అది నీకు తెలుసు. ఇప్పటి నీ ఆవేదనకి కారణం కూడా అదే అయివుండాలి. నేను నీ వాడిని. నన్ను నీ ఆత్మీయుడుగా ఎంచుకుని అదేమిటో చెప్పు జానకీ. నీ గుండెల్లో బరువుని దించుకో. నా చాతనైన సాయం నేను చేస్తాను. ఆ రహస్య మేమిటో చెప్పు. విన్నతర్వాత నీ వైఖరే తప్పనిసరి అయితే నేనూ అవలంబిస్తాను. నన్ను నమ్ము. నా మాటమీద విశ్వాసం వుంచు. చెప్పు జానకీ, నిజంగా అతను నీ కొడుకేనా? నీ కడుపున పుట్టిన బిడ్డ




దేనా॰''

పట్టాభి మాటలకి జానకి కరిగి పోయింది. ఆమె ఏడుపు మరింతగా తార స్థాయి నందుకుంది. ఆయన సానుభూతి ఆమెమీద మంత్రంలా పనిచేసింది.

''చెబుతాను బాబుగారూ...తప్పకుండా చెబుతాను వినండి. విని, నా లక్ష్యసాధనకు సహకరిస్తారో, లేకపోతే నా నిర్లక్ష్యానికి శిక్షిస్తారో అంతా మీకే విడిచి పెట్టేస్తున్నాను.''

అంటూ మొదలు పెట్టింది.

* *

రామాపురంలో పోస్టుమాస్టారయినా, మాస్టారయినా జగన్నాథం ఒక్కడే.

ఆయనకున్న ఆస్థిపాస్థులన్నీ ఆవూరి మోతుబరి నాగభూషణం కైవశం అయి పోయాయి. నాగభూషణానికి పేదలతో చెలగాటమాడ్డం ఒక వేడుక. డబ్బు తప్పితే అతనికి వేరే లోకంలేదు. దాన్ని ఆర్జించడంకోసం ఎన్ని అగచాట్లనైనా భరించేవాడు. ఎన్ని అడ్డదార్లనైనా తొక్కేవాడు ఎంత గడ్డయినా తినేవాడు. ఊళ్ళో ప్రజల బలహీనతలని స్వార్థానికి బాగా వుపయోగించుకోవడంలో ఆరితేరి పోయిన మనిషి అతను. అతనికి పాప పుణ్యాల వివక్షత తెలియదు. దయాధర్మాల విశిష్టత తెలియదు. అతని దదొక రకమైన ప్రపంచం!

విధం చెడిన ప్రజలు అతనికి దాసోహమనక తప్పలేదు. పూటకూడుకోసం దేవుళ్ళాడే ప్రజలకి అతను దైవమై కూర్చున్నాడు.

జగన్నాధం రెక్కల కష్టం చిల్లర ఖర్చులకికూడా వచ్చేదికాదు. అటువంటి పరిస్థితిలో నాగభూషణాన్ని ఆశ్రయించక తప్పలేదు. ఆశ్రయించి నందుకు ఫలితంగా, వున్న ఒక్కగానొక్క ఇల్లూ నాగభూషణం పేరున పెట్టెయ్యవలసి వచ్చింది.

నిజానికి జగన్నాధానిది పెద్ద కుటుంబమేమీ కాదు. భార్య నాంచారమ్మ. కూతురు జానకి. ఈ ఇద్దరి పోషణ కోసమే ఆయన సర్వస్వాన్నీ పోగొట్టుకోవలసి వచ్చింది. ఆస్థంతా కేవలం వాళ్ళ తిండీ బట్టాకోసం వెళ్ళి పోయిందనుకుంటే పొరపాటు.

నాంచారమ్మగారి అంతు తెలియని జబ్బు ఆయన ఆస్థిని హారతి కర్పూరం చేసేసింది. జగన్నాధాన్ని మానసికంగానూ, భౌతికంగానూ క్రుంగదీసివేసింది.

జానకి వాళ్ళ ఒక్కగానొక్క బిడ్డ. ఆమెగురించి వాళ్ళకి ఎన్నో అభిప్రాయాలుండేవి. ఆమె భవిష్యత్తును దిద్దడం గురించి ఎన్నో ఆశలు వుండేవి. కాని, అనునిత్యమూ మందులకోసం, జీవన భృతికోసం తడువుళ్లాటగా వుంటున్న సమయంలో జానకికి తగిన సదుపాయాలు అమర్చలేక పోయారనే చెప్పాలి.

నాంచారమ్మగారు — రాసిచావుకోసం ఎప్పుడూ కలిపెట్టుకు కూర్చునేది.

మందులతో బ్రతికే ఈ బ్రతుకు కంటే చావేనయమని—ఆమె తలంపు. తను చచ్చిపోతే కూతురు జీవితానికన్నా ఒక మార్గం ఏర్పడుతుందేమో నని ఆమె ఆశ. అంటే, కూతురి కోసం ఆమె ప్రాణాన్నివ్వడానికయినా సిద్ధంగా వున్నదన్నమాట.

ఇక, జగన్నాధంగారు:

ఆయనకి జానకి అంటే ప్రాణం. కొడుకయినా కూతురయినా జానకి ఒకర్తే. ఆ ఒక్కదాన్నయినా సరిగ్గా పెంచలేక పోతున్నామే, అని ఆయన బెంగ.

రెక్కలు ముక్కలు చేసుకుని ఎలాగో కష్టపడి తిండికి లోటులేకుండా జరుపుకొచ్చేస్తున్నారు.


జానక్కి వయసు వస్తున్నకొద్దీ ఆమె అందం ఇనుమడించసాగింది. మట్టిలో మాణిక్యంలా మెరిసిపోతున్న ఆమెని చూసుకుని జగన్నాధం దంపతులు మురిసి పోతూ వుండేవాళ్లు.

జానకి గొప్పవాళ్ళింట్లో పుట్టవలసిన అమ్మాయి అని, తప్పుజారి తమ ఇంట్లో పుట్టిందనీ తలపోస్తూ వుండేవాళ్లు.

పనిలో జానకి చురుకుతనం, చదువులో ఆమె సునిశితమైన తెలివి, సాటి లేని సంస్కారం—వీటన్నిటిద్వారా ఆ వూళ్ళో జానకి ఒక అయస్కాంతమై పోయింది.

జానకి తమకి పుత్రికగా జన్మించడం తమ అదృష్టంగా ఆనందిస్తూ వుండేవాళ్ల ఆ తలిదండ్రులు.

జానకికి కష్టమనేది తెలియకుండా అతి




సుకుమారంగా పెంచాలని, హంసతూలికా తల్పాలమీద వుంచాలనీ, పట్టుపరుపులపై నడిపించాలనీ, పల్లకీలమీద తిప్పాలని.... ఇంకా ఎన్నెన్నో ఆశలున్నాయి జగన్నాధానికి.

ఆమెని ఒక గొప్పింటి కోడలుగా చెయ్యాలని, ఆమెకి కాబోయే వరుడు ఫారిన్ రిటర్న్డ్ అయివుండాలని, జానకిని కంటికి రెప్పలా చూసుకునే భర్త లభించాలనీ ఆశయాలున్నాయి జగన్నాధానికి.

కాని, ఎలా? ఎలా సాధ్యం?

ఆశలకీ ఆశయాలకీ కానీ ఖర్చు అవసరంలేదు. అవి తీరాలంటే లక్షలమీద మాట!

అందుకే, అతని మాటలు విన్న జనం 'పిచ్చివాడు'. అనుకునేవాళ్ళు. జానకిని తలచుకున్నప్పుడు మాత్రం — 'నిజమే, జానకి అటువంటి పుట్టుక పుట్టవలసిన పిల్లే. దురదృష్టవంతురాలై జగన్నాధం ఇంట్లో పుట్టింది'—అనుకునేవాళ్ళు.

జగన్నాధం ఆశలూ ఆశయాలూ తీరడానికి అతనిదగ్గర మిగిలిన ఆసలా మచ్చలేని పరువూ, మంచివాడనే ప్రతిష్ఠా, అతను కష్టపడి బకాయి లేకుండా కటే ఇరవై వేల ఇన్సూరెన్సూ. ఇవే అతనికి అప్పుడప్పుడు కాస్త ధైర్యాన్ని యిస్తూ వుంటాయి. కూతుర్ని అందలాలు ఎక్కించలేకపోయినా — ఆనందమయిన జీవితాన్ని ఏర్పరిస్తే చాలు—అనుకుం

టుండేవాడు.

జగన్నాథం గాలిమేడలు నిర్మించు కుంటూ వుండగానే—జానకి భవిష్యత్తును మధురంగా ఊహించుకుంటూ వుండగానే కాలం గిర్రున తిరిగిపోయింది.

జానకి యవ్వనంలో అడుగుపెట్టింది.

ఆమెకి తగిన వరుడ్ని వెతకాలని—ఆమెనో యింటిదాన్ని చెయ్యాలని—జగన్నాథం తపన అంతా యింతా కాదు.

అతనలా సంబంధాలకోసం వెతుకుతూ వుండగానే ఊళ్ళో కుర్రకారు కళ్ళన్నీ జానకి చుట్టూ పరిభ్రమించసాగాయి.

పని కల్పించుకుని జగన్నాథం ఇంటికి వస్తూవుండేవాళ్లు. జానకిమీద వాలుచూపులు విసుర్తూ వుండేవాళ్ళు. నెమ్మది నెమ్మదిగా జగన్నాధంగారి యిల్లు ఒక ముఖ్యమైన తూ ద లి గా తయారయిపోతున్నది. కొందరు ధైర్యం చేసి ప్రేమలేఖలు రాయడందాకా వచ్చేశారు.

జగన్నాధానికి కంగారు ఎక్కువయింది. పరువూ మర్యాదా ఆయనకి ప్రాణంకంటే తీపి. వాటిని కాపాడుకోడానికి ఆయన పడే శ్రమ అంతా ఇంతా కాదు.

కాళ్ళకి బలపాలు కట్టుకుని పెళ్ళికొడుకులకోసం వేట ఆరంభించారు. ఆయన మనసుకు నచ్చిన వరుడు దొరకడం దుర్లభమైపోయింది. అధమం, దొరికినా కట్నాలూ, కోరికలకి తూగగలిగే శక్తి ఆయనకి యెక్కడిది? నిరుత్సాహం ఆయన్ని తినివెయ్యసాగింది.

జానక్కి పెళ్ళిచేసి వెంటనే త : దూరంచేసుకోవాలని లేదు జగన్నాధానికి. ఆమె పెళ్ళి ఆలస్యం కావడంకూడా ఆయనకి ఒకవిధంగా సంతృప్తిగానే వుంది.

మిట్టపల్లాలమీద ప్రయాణించే బండిలా దొర్లిపోతున్నది జీవితం.

అనుకోకుండా ఒక అతిథి వూడిపడ్డాడు వాళ్ళింటికి. అతను వెంకట్రామయ్య. జగన్నాధానికి దూరపుబంధువు. అతను రావడం ఎంత ఆశ్చర్యమయిందో, అతను తెచ్చినవార్త అంత ఆనందపరచింది.

వెంకట్రామయ్య జానకికి ఒక లక్షాధి కార్ల సంబంధం తీసుకువచ్చాడు.


జగన్నాధం జానకి భవిష్యత్తుగురించి కన్న కలలన్నీ ఆ సంబంధం నిజం చేసే ట్టుగా కనిపించింది.

లక్షల ఆస్తికి ఒక్కడే వారసుడు. తల్లీ కొడుకూ మిగతా నౌకర్లూ చాకర్లూ తప్పితే ఆ ఇంట్లో ఆడబిడ్డల పోరు లేదు.

లంకంత భవనం. తరతరాలనుంచి వస్తున్న ఆస్థి. దానితో తులతూగే పరువూ మర్యాదా.

జానకి అంతటి అదృష్టవంతురాలే అని పించినా — ఆకస్మికంగా వచ్చిన ఈ సంబంధం కలో నిజమో తెలియలేదు జగన్నాధంగారికి.

పెళ్ళికొడుకు తండ్రి ఆర్మీలో ఏదో పెద్దఉద్యోగం చేసేవాడట. కుటుంబంలో స్వరాజ్యంకోసం పాటుబడినవాళ్ళుకూడా




వున్నారు. వంశ పారంపర్యంగా వస్తున్న దేశభక్తి వాళ్ళది. దేశంకోసం ప్రాణాలు అర్పించేశాడు పెళ్ళికొడుకు తండ్రి. పెళ్ళికొడుకు అసలు ఉద్యోగం చెయ్యవలసిన అవసరంలేదు. కాలుమీద కాలువేసుకు కూర్చుంటే రోజులు హాయిగా వెళ్లిపోతాయి. ఎంతమంది యెన్నిరోజులు తిన్నా తరగని ఆస్థి వుంది. అయినా పురుషలక్షణమని ఉద్యోగం చేస్తున్నాడు. లక్షణమైన ఆఫీసరు ఉద్యోగం చేస్తున్నాడు.


అతను ఆర్మీలో ఒక పెద్ద ఉన్నతాధికారి. ముప్ఫయ్యేళ్ళకి మించని వయసులో అంత పెద్ద ఉద్యోగం చెయ్యడం గర్వించ తగిన విషయం. కాని, కుర్రవాడు చాలా మంచివాడు. ఉదాత్తమైన గుణం కలవాడు. అతనికి ఇప్పుడప్పుడే పెళ్ళిచేసుకోవాలని లేదు. తల్లికి గుండెజబ్బు. ఆమె కంగారుపడుతూ—కొడుకు పెళ్ళికి తొందరపడుతున్నది. ఆమె నోరు అంత మంచిది కాదంటారు గాని ఆమెతో సంబంధం వుండదు. పెళ్ళికొడుకు వ్యక్తిత్వమున్న మనిషి. అతన్ని యెదిరించి నిలవగల శక్తి యెవరికీ లేదు. అమ్మాయిని పువ్వుల్లో పెట్టుకు పూజిస్తాడు.

—ఇదీ పెళ్ళిపెద్ద మాటల సారాంశం.

అంతా బాగానేవుంది గాని, పెళ్ళికొడుకు సైన్యంలో వున్నాడనేసరికి నిరుత్సాహపడిపోయారు జగన్నాధం. యుద్ధం ముంచుకొచ్చే రోజులు దగ్గరపడుతున్నాయి. చూస్తూ చూస్తూ కూతురి గొంతుకోయడమా? అని అతను బాధపడుతున్నాడు.

(ఇంకా వుంది)

# చీకటి దారి చుక్క ఎవరి



(గత సంచిక తరువాయి)

ఇంతకంటె మంచి సంబంధం తను తేలేడనీకూడా అతనికి తెలుసు.

భార్యని సంప్రదించాడు. ఆమె మనస్ఫూర్తిగా అంగీకరించలేకపోయింది. కాని, జానకి పెళ్ళి చూడకుండా ఆమె ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోతాయేమోనని ఆమె భయం. అంచేత తలూపేసింది.

జానకి అభిప్రాయంకూడా తెలుసుకున్నారు జగన్నాధం. తలిదండ్రులకి ఎదురుచెప్పే కూతురుకాదు జానకి. కల వచ్చిన అదృష్టానికి ఆమెకూడా సంషిస్తూనే వున్నది.

వెంకట్రామయ్యగారు పెళ్ళికొడు గురించి చెప్పిందంతా తలుపుచాటున ని బడి విని—జగన్నాధం ఒక అంగీకానికి వచ్చేముందే జానకి ఒక అభిప్రాంనికి వచ్చేసింది.

ఎన్నో ఏళ్ళతర్వాత ఆ యింట్లో కయిన వాయువులు ప్రసరించాయి.

---

సి. కనకాంబరరాజు

---

జీవితమంతా ధారపోసి అయినా సరే ఈ పెళ్ళి చేసితీరాలి అనుకున్నారు జగన్నాధం.

కట్నకానుకలు లేకుండా అంత పెద్ద స్థితిమంతుడు అల్లుడుగా రావడం జగన్నాధానికి కొంత అనుమానానికి కారణమైంది. పెళ్ళికొడుకులో ఏదన్నా లోపం వుందేమో, అందుకే ఇలా దిగివోయి సంబంధాలు వెతుకుతున్నారేమో అని సించింది.

వెంకట్రామయ్యగారు అతని అనుమానాన్ని పూర్తిగా కొట్టిపారేశాడు.

లోపమున్న మనిషయితే ఆర్మీలో ఎలా వుండగల్గుతాడు? ఇటువంటి కుళ్ళం కలతో—వచ్చే సిరిని మోకాలితో అడ్డవద్దని అతను గట్టిగా హెచ్చరించాడు.

వెంకట్రామయ్యకి జగన్నాధంమీద, జగన్నాధం కుటుంబంమీద చాలా అభిమానముంది. ఉంది గనకనే ఈ సంబంధాన్ని తీసుకువచ్చాడు. పెళ్ళికొడుకులో ఎటువంటి ఆక్షేపణా వుండదనీ, కాదంటే అతని తల్లిమాత్రం కొంచెం గయ్యాళి రకమనీ ముందుగానే చెప్పేశాడు. కొడుకు ముందు ఆమె నోరెత్తలేదనికూడా తెలియచేర్చాడు.

పెళ్ళికొడుక్కి ఇంతకాలం పెళ్ళి కాలేదంటే అందుకు కారణం పెళ్లికొడుకు అయిష్టమూ, శాంతమ్మగారికి పిల్ల నచ్చక పోవడమూనూ. ఆమె చాలమంది పిల్లల్ని చూసింది.

ఆస్తి అయిశ్వర్యాలతో విర్రవీగే అమ్మాయిల్ని చూసింది. కూటికి కరువైన పిల్లల్ని చూసింది. కాని, ఆమె కంటికీ, మనసుకీ నచ్చిన అమ్మాయి దొరకలేదు. ఆమెకి నచ్చితేనేగాని కోడలుగా తెచ్చుకోవడానికి ఇష్టంలేదు మంచి కోడల్ని తెచ్చుకునే బాధ్యతని తల్లిమీద నెట్టివేయడంతో—ఆ పెళ్ళికొడుక్కి ఆ తల్లిమీద ఎంత విశ్వాసమున్నదీ అర్ధమవుతూనే వున్నది।

జానకి విషయం వెంకట్రామయ్యకి జగన్నాధం పరిస్థితీ తెలుసు. శాంతమ్మగారికి నచ్చచెప్పి ఇలా వరుగెట్టుకొచ్చాడు వెంకట్రామయ్య.

"అంతా విని, మీ ఋణం మా జన్మలో తీర్చుకోలేము వెంకట్రామయ్యగారూ...." అన్నాడు జగన్నాధం. జగన్నాధంతోపాటు ఆ యింట్లో వాళ్ళంతా యెంతగానో సంతోషించారు.

వాళ్ళ అంగీకారం తీసుకుని వెంకట్రామయ్య వెంటనే శాంతమ్మగారికి ఉత్తరం రాసిపారేశాడు.

"వెంటనే రమ్మనీ, వచ్చి అమ్మాయిని చూసుకో"మనీ ఆ ఉత్తరంలో సారాంశం.

ఉత్తరమందిన రెండుమూడు నాళ్ళల్లోనే శాంతమ్మగారు వచ్చేశారు జానకిని చూసుకోడానికి.

శాంతమ్మగారు వెంకట్రామయ్య చెప్పినంత దురుసుగా ఏమీ కనిపించలేదు. ఎంతో సాత్వికంగా మర్యాదగా వ్యవహరించింది. బహుశా జానకిని

చూస్తూనే ఆమెకి కలిగిన సంతృప్తి ఆమెనావిధంగా మార్చివుండొచ్చు.

ముహూర్తాలు పెట్టుకోడానికి ఆమె సిద్ధంగానేవుంది గాని — అంతకుముందు ఒక చిన్న పేచీ తెచ్చిపెట్టింది.

శాంతమ్మగారి అంతస్తుకు తగినట్టుగా పెళ్ళి జరిపించాలట. గౌరవ మర్యాదలకి ఏ విధంగానూ తక్కువ కాకూడదట! అంతస్తుకు తగినవిధంగా ఏర్పాట్లు జరగాలట! అంతే. ఆ పెళ్ళి ఖరీదు పాతిక వేల రూపాయలు!

నీరుకారిపోయారు జగన్నాధంగారు. కాని, వెంకట్రామయ్య అతనికి ధైర్యం చెప్పాడు ఈ సంబంధం చెయ్యిజారిపోతే జానక్కి యింక అసలు పెళ్ళే కాదని. అయినా — ఏ స్కూలు మాష్టరికో, ఏ ఇంట్రోతుకో ఇచ్చిచెయ్యాలి. తప్పితే అంతకు మించిన సంబంధం రాదనీ భయపెట్టాడు.

ఎటూ తోచని పరిస్థితిలో అల్లల్లాడిపోయాడు జగన్నాధం.

"కొంచెం ఆలోచించుకోడానికి కొంత టైమివ్వమన్నాడు."

ఎంత ఆలోచించినా, వెంకట్రామయ్య చెప్పిందే నిజముగా కనిపిస్తున్నది. ఈ సంబంధం తప్పిపోతే ఉజ్జ్వలమైన జానకి భవిష్యత్తును చేతులారా నాశనం చేసినట్టే!

జానకి తండ్రిని చాటుకు పిలిచి "మనం తూగలేము. ఆలోచించుకుని ఉత్తరం రాస్తామని చెప్పి తప్పించుకో

తూ వ

నాన్నా" అని కన్నీళ్ళు పెట్టుకుంద
ఆయనలో ఏదో మొండి
ఆవరించింది. శాంతమ్మగారి దగ్గ
"సరే కానిమ్మన్నాడు ..."
తేలిగ్గా గాలి పీల్చుకున్నాడ
ట్రామయ్య బరువెక్కిన గుండె
మంచందగ్గర కూలబడిపోయింది
పెళ్ళికొడుకును చూసుకోవాల
తనతో రమ్మని చెప్పింది శాంత
అవసరంలేదని వెంకట్రామయ్య
ట్రామయ్య మాటని జగన్నాధ
ర్థించారు.
నెల్లాళ్ళ గడువుతో వివాహ
యమైపోయింది. ముహూర్తాల
కున్నారు. జానకి ఫొటో ఒకటి
శాంతమ్మగారు వెళ్ళిపోయింది.
సకల మర్యాదలతోనూ పా
జగన్నాధం.
శాంతమ్మగారిని సాగనం
తండ్రితో జానకి "ఏమిటి నా
చేశావు .... మనమెక్కడా, వా
వాళ్ళ అంతస్థుకు యెలా తు
ఈ సంబంధం నిశ్చయించావు
రెండా? పాతికవేలు! ఎలా
సంబంధం నిశ్చయించావు ..
అడిగింది.
"తల తాకట్టుపెట్టి అయినా
పెళ్ళి చేసే తీర్తాను" అనే
కంఠంలోని దృఢత్వానికి
పోయింది జానకి.

తెలుసు. తండ్రి తనస్థితి తెలియకుండా రోటిలో తల దూర్చుతున్నాడని ఆమె ఊహించుకుంటె కూతురి భవిష్యత్తు బంగారంలా వుండాలని ఆయన తలంచుకుని చేసే ఈ పెళ్ళి ఆమె జీవితాన్ని నరక కూపంలో దింపుతుందని ఊహించలేక పోతున్నాడు.

ఈ పెళ్ళివల్ల ఏదో భయంకరమైన కీడు వాటిల్ల బోతున్నదని ఊహించుకున్నదామె. అలా తలచుకున్నప్పుడు ఆమె గుండెలు గుబగుబలాడాయి.

తండ్రికి కూతురిమీద ప్రేమవుండడం సహజమే. అది తన తండ్రిలో మరీ ఎచ్చుగా ముదిరిపోతుంది అని కలవర పడింది జానకి.

జగన్నాథం సరాసరి నాగభూషణం దగ్గరికి వెళ్లాడు. పెళ్ళి తనగోడును వెళ్ళ బోసుకున్నాడు. పాతిక వేలు అప్పుగా ఇప్పించమనీ తన జీవితాంతమూ అతనికి ఊడిగంచేసి అయినా సరే తీర్చుకుంటాననీ ప్రాధేయపడ్డాడు.

"ఏంచూసి ఇవ్వమంటారు మాస్టారూ, ఉన్న ఒక్క ఇల్లూ నా దగ్గరే తాకట్టు పెట్టారు. ఇంటిమీద దాని విలువకి మించిన డబ్బు యింతకుముందే తీసేసు కున్నారు. మీదగ్గర మిగిలిందేమిటి? ఉన్న నాలుగయిదు ఎకరాలూ నా అప్పు కింద ఎప్పుడో చెల్లయిపోయాయి కదా?" అన్నాడు నాగభూషణం

నాగభూషణం కాళ్లావెళ్లా పడ్డాడు జ గన్నాథం. ఈ గండం గట్టెక్కించమనీ తన కూతురికి జీవితం నిలిపించి పుణ్యం కట్టుకోమనీ ప్రాధేయపడ్డాడు. రాకరాక గొప్ప సంబంధం వచ్చింది. దానిని వి డిచిపెట్టుకునే తరుణోపాయం చూపించమని కాళ్ళమీద పడ్డాడు.

జగన్నాథంలాంటి సాధుజనుడు తన కాళ్ళమీద పడేసరికి నాగభూషణం రాతి గుండెలు చటుక్కున కరిగాయి. మొత్తం మీద ఒక అయిదువేలు సర్దుబాటు చేస్తా నని మాట ఇచ్చాడు. ఆమాట యిస్తేగాని జగన్నాథం లేవలేదు.

అయిదువేలూ వాళ్ళవ్వాయిచేత యిచ్చి పంపిస్తానని మాటయిచ్చి జగన్నాథాన్ని పంపించివేశాడు నాగభూషణం.


జగన్నాథం మనసు కొంత తేలిక పడింది. అంతవరకు పెళ్లిపనులకోసం ఈ అయిదువేలూ ఉపయోగపడతాయని సంతోషించారు. ఆ సంతోషంతో వచ్చి జరిగిన విషయం భార్యకీ, కూతురికీ తెలియపరిచాడు. జానకి మనసు కొంత తేలిక పడినమాట వాస్తవం. ఏదో ఆశా రేఖ తళుక్కున మెరిసింది.

ఆతర్వాత రెండుమూడు రోజులు పిచ్చివాడిలా తిరిగాడు జగన్నాథం. పెళ్ళి రోజు రోజురోజుకీ దగ్గరపడుతున్నది. ఇంకా ఇరవై వేలు సమకూర్చుకోవాలి. ఇదే, రాత్రింబవళ్ళూ ఆయన ఆలోచన.

అడగరానివాళ్ళనందర్నీ అడుగు

యు వ





తున్నాడు. తిరగరానివాళ్ళ చుట్టూ తిరుగుతున్నాడు. పదిలా, వందలా? నిమిషాల మీద పట్టడానికి?

చివరికి అతనికో ఆలోచన తట్టింది. నగరంలో అతని బాల్యమిత్రు డొకడున్నాడు. అతను ఆగర్భ శ్రీమంతుడు. అతనిదగ్గరికి రమ్మని, సహాయం పొందమని చాలాసార్లు కోరాడుకూడా

అతని సహాయాన్ని ఈ విధంగా ఉపయోగించుకోవా లనుకున్నాడు. అవసరానికి తప్పకుండా ఆదుకుంటాడనే నమ్మకం అతనికుంది,

జానకితో చెప్పి వెంటనే ప్రయాణమై వెళ్లాడు. కాని, అక్కడ మిత్రుని పరిస్థితి చూసి నోట మాటెత్తలేకపోయాడు.

కంపెనీ దివాలా తీసి, ఫ్యాక్టరీలు మూసుకుని లాటరీ కొడుతున్నాడా మిత్రుడు. అతని దైన్యస్థితి అంతా కళ్లారా చూసి దిగులుగా, నిరాశగా యింటిముఖం పట్టాడు జగన్నాధం.

ఉత్సాహంగా వెళ్లి నీరసంగా తిరిగి వచ్చిన తండ్రిని చూసి గతుక్కుమంది జానకి. తనగురించి తండ్రి యెంతెంత కష్టాలు పడుతున్నాడో తలచుకుని ఆమె కుమిలిపోయింది.

నిద్రాహారాలు మాని ఆలోచనలో పడిపోయాడు జగన్నాధం. తండ్రి పరిస్థితికి జానకి తల్లడిల్లిపోయింది.

రెండురోజుల తర్వాత మళ్ళీ ప్రయాణమయ్యాడు జగన్నాధం.

"ఎక్కడికి?" అనడిగింది జానకి.

"నగరం" అన్నాడు జగన్నాధం.

"మళ్ళీ ఎందుకు నాన్నా, ఆయనవల్ల లాభంలేదని తెలిసిపోయిందిగా."

కొంచెం కంగారుపడి, "లాభంలేదని ఎవరు చెప్పారమ్మా" అన్నాడు జగన్నాధం.

"ఎవరో చెప్పాలా? నిన్నుచూస్తుంటే తెలియడం లేదూ?" అన్నది జానకి.

ఆ మాటతో కొంత కుదుటబడ్డాడు

జగన్నాధం.

"లేదమ్మా. నీ ఊహ తప్పు. అతను డబ్బిస్తానన్నాడు. తప్పకుండా యిస్తా నన్నాడు. మళ్ళీ రమ్మన్నాడు. వెళ్తు న్నాను" అన్నాడు ముక్తసరిగా.

అనుమానంగా చూసింది జానకి.

"నిజమమ్మా .... నిజం .... అందుకే మళ్ళీ ప్రయాణమయ్యాను. ఈసారి నేను రావడం కొంచెం ఆలస్యం కావొచ్చు. అయినా, పెళ్ళిప్రయత్నాలకి ఏమీ అడ్డు కాను. నాగభూషణంగారు అయిదువేలూ పంపిస్తానన్నారు. దానితో కొన్ని ఏర్పాట్లు కానిస్తూ వుండండి. నేను డబ్బు తీసుకు వస్తాను. నువు ధైర్యంగా వుండు. ఈ పెళ్ళి జరుగుతుంది తప్పకుండా జరుగు తుంది. అమ్మని జాగ్రత్తగా చూసుకో. నువ్వేమీ దిగులుపడకు' అంటూ ఆయన పరధ్యానంగా చెప్పారు.

తండ్రి ధోరణి జానక్కి యేదో కొత్తగా అనిపించింది. అతని ముఖాన్నే తేరిపార చూస్తున్న జానకి దృష్టినుంచి ఉబికివచ్చే కన్నీళ్ళని చోటు చేసుకోలేక పోయాడు జగన్నాధం. అమాంతం ఆమెని కావిలించుకుని కన్నీరు పెట్టేశాడు.

"నా గురించి మీకు ఎన్ని కష్టాలొచ్చి పడ్డాయి నాన్నా.... నేను చచ్చిపోయినా బాగుండును" అంటూ ఏడ్చేసింది జానకి.

ఆమెని ఊరడించి ధైర్యం చెప్పే సరికి జగన్నాధానికి తల ప్రాణం తోకకి వచ్చింది.

వెంటనే బయలుదేరి వెళ్లిపోయాడు జగన్నాధం.

జానకి మనసు పరిపరివిధాల పోయింది. తన పెళ్ళిగురించి తండ్రి ఇంత మూర్ఖంగా యెందుకు వ్యవహ రించాలి? అన్నది ఆమెకి అర్ధం కాలేదు.

ఉట్టికెగరలేనమ్మ స్వర్గానికి వెళ్ళినట్టు ఈ పెళ్లిప్రయత్నాలు ఆమెని చాలా నిరుత్సాహపరిచాయి. పెళ్ళిమాట తలచు కుంటుంటే ఆమెకి ఆనందం కలగడం లేదు. దుఃఖం ముంచుకొస్తున్నది.

లేనివారి ఇంట్లో ఆడపిల్లగా ఎందుకు పుట్టించావు భగవంతుడా? అడవిలో మానుగావున్నా సుఖపడుదునే అని ఆమె వాపోయింది

పెళ్ళిగురించిన దిగులు ఆమెని తినే స్తుండగా — యాంత్రికంగా అత్యవసర మైన యింటిపనులు చేసుకుపోతున్నది జానకి.

ఒకరోజున, వీధి గుమ్మంలో ఎవరిదో పిలుపు వినిపించింది. ఆ సమయంలో నే ఆమె స్నానం చేసివచ్చి చీర మార్చు కుంటున్నది.

"వస్తున్నా" అంది తొందరగా చీర కట్టుకుంటూ.

ఆమె రాకకోసం ఆ వ్యక్తి వీధి గుమ్మంలో ఆగలేదు. చనువుగా చొర వగా యింట్లోకి వచ్చేశాడు.

"ఓ....జానకీ, నువ్వు యెక్కడ వున్నావ్?" అంటూ ఆమె గదిలోకి

వచ్చేశాడు. అతను భుజంగం. నాగభూషణం ఒక్కగానొక్క కొడుకు. వచ్చినతను వచ్చినట్టుగానే నిలబడి పోయాడు. ఆమె అర్ధనగ్నంగా వున్న దన్న సంకోచం లేకుండా—నిశ్చేష్టుడిలా నిలబడి నిలువుగుడ్లేసి చూస్తూ వుండి పోయాడు

జానకి సిగ్గుతో కుంచించుకుపోయింది. గబగబా చీరను చుట్టేసుకున్నది.

"సిగ్గులేదూ ... పిలిచినవాడివి వచ్చే దాకా ఆగాలని తెలియదూ .... పైగా ఏమిటా చూపు" అంటూ కసిరికొట్టింది జానకి.

భుజంగం వెంటనే తెలివిలోకి రాలేక పోయాడు. జానకి సౌందర్యాన్ని కళ్ళతో తాగేసిన మైకంలో వున్నాడు.

"మీ నాన్న....మా నాన్న....డబ్బు" అంటూ తడబడుతూ నోట్లకట్టలు చూపించాడు.

నాగభూషణం డబ్బు పంపించివుంటాడనుకున్న జానకి—భుజంగం ప్రవర్తనని చీదరించుకున్నా....నోట్లను చేత్తో అందుకోక తప్పలేదు.

భుజంగం నోట్లకట్టలు అందిస్తూ ఆమె చేతిని పట్టుకున్నాడు. పశువులా మీదకి ఉరకబోయాడు.

చెంప ఛెళ్ళుమన్నది. అతని మత్తు వదిలిపోయింది. అవమానంతో కృంగిపోయాడు. ఒక్కక్షణం తమాయించుకున్నాడు.

"జానకి...నువ్వు నన్ను కొట్టినందుకు బాధపడ్డంలేదు. పెళ్ళయ్యే ఆవేశంలో నన్ను తిరస్కరిస్తున్నావు. కాని, ముహూర్తం పెట్టుకోగానే పెళ్ళయిపోయిందని భ్రమపడకు. నీ పెళ్ళికి పాతికవేలు కావాలి. ఎక్కడనుంచి తెస్తాడు మీ నాన్న? మా నాన్న దయతలచి అయిదువేలు యిచ్చాడు నేను దయదలిస్తే మిగతా ఇరవైవేలు క్షణంలో నీ చేతులో పడతాయి...."

ఆవేశంగా చెప్పుకుపోతున్నాడు భుజంగం

జానకి అరికాలిమంట నెత్తికెక్కింది. అతను ఏ ఉద్దేశ్యంతో ఆమాట అంటున్నాడో తెలుసుకోడానికి ఆమెకి క్షణం పట్టలేదు వెంటనే మూలనపడివున్న పాతచెప్పు నొకదాన్ని తీసుకుంది.

"జాగ్రత్త .... ఇంకా పేలేవంటే దేహశుద్ధి చేసి నలుగుర్నీ పిలుస్తాను.... వెంటనే వెళ్ళిపో .... నిన్ను కొట్టానన్న నింద నాకు రానీకు .. వెళ్ళు....పోతావా పోవా?" అని హుంకరించింది. బెదిరిపోయాడు భుజంగం. అదే సమయంలో "అమ్మా జానకీ. ఇలా రా" అని పిలిచింది తల్లి.

"చూస్తాను. నీ పెళ్ళెలా జరుగుతుందో నేనూ చూస్తాను. నువు నానుంచి ఎలా తప్పించుకుంటావో అంతా చూస్తాను" అంటూ ఉద్రేకపడిపోతూ, చెంపలు తడుముకుంటూ మళ్ళీ వెనక్కి తిరిగి

చూడకుండా పరుగెత్తాడు భుజంగం.

అత నలా వెళ్ళిపోగానే యేడుస్తూ కూర్చుంది జానకి. తల్లి యెక్కడ బాధ పడతుందోనని ఉబికివచ్చే దుఃఖాన్ని మింగి కడుపులోనే దాచుకున్నది.

నాగభూషణం పంపించిన డబ్బు తేళ్ళూ జెర్రుల్లా కనిపించినా—దాన్ని వినియోగించకోక తప్పలేదు.

ఆ డబ్బుతో పెళ్ళిపనులు ఆరంభ మయ్యాయి.

రెండుమూడు రోజులనాకా యెదురు చూసింది జానకి. తండ్రి పత్తాలేదు. ఆమెకి ఆందోళనగా వుంది. మనసేదో కీడును శంకిస్తున్నది. అలా ఎందుకు అని పించిందో ఆమెకే తెలియదు ఆమె అనుకుంటున్నట్లుగానే భయంకరమైన వార్త చెవిన పడింది.

జగన్నాధానికి ఏక్సిడెంటయింది. అక్కడికక్కడే మరణించాడు. ఏక్సి డెంటుకి కారణమైన లారీ డ్రయివర్ని అరెస్టుచేశారు—అదీ వార్త!

జానకి నిలువునా కూలిపోయింది. రోగంతో మంచంమీద పడి తీసుకుంటున్న తల్లికి ఈ దుర్వార్త యెలా తెలియ జెయ్యడమో ఆమెకి బోధపడలేదు. సమ యానికి వెంకట్రామయ్య వచ్చి ఆమెకి ధైర్యం చెప్పాలని ప్రయత్నించాడు. అతనుమాత్రం ఏం చేస్తాడు? ఆమె దౌర్భాగ్యాన్ని తలచుకుని అతనూ కుమిలి పోయాడు.

ఆ దుర్వార్త తల్లికి తెలియనివ్వ కుండా జాగ్రత్తపడమని హెచ్చరించాడు వెంకట్రామయ్య. తెలిస్తే ఆ ప్రాణం క్షణాల్లో గుటుక్కుమంటుందని జానకీ కూడా తెలుసు. అంత దుఃఖాన్నీ యెలా దిగమింగుకోవాలో, ఒక్కర్తీ ఒంటరిగా యెలా భరించాలో తెలియలేదు.

కనీసం, సానుభూతి వచనాలన్నా పలికే వెంకట్రామయ్య — ఆ క్షణంలో ఆమెకో దేవుడులా కనిపించాడు.

మంచమూ—ఆ గదే లోకమనుకునే నాంచారమ్మగారికి ఈ బాధలతోనూ, జరుగుతున్న విపత్తులతోనూ సంబంధం లేదు


"అమ్మా, పెళ్ళికింకా ఎన్నాళ్ళున్న దమ్మా" అని రోజూ అడగడమే.

అప్పటిదాకా బ్రతికించమని ప్రతి క్షణమూ దేవుడికి దణ్ణాలు పెట్టు కుంటున్నది.

ఆమె పరిస్థితికూడా యిదివరకటిలా లేదు. రోజురోజుకీ ఆరోగ్యం క్షీణించుకు పోతున్నది.

జానకికి పెళ్ళి అయితేనేగాని ఆమె ప్రాణాలుకూడా నిలబడేట్లు లేవు. పెళ్ళి గురించి ఆమె ఒకే కలవరింతలు కలవ రించేస్తున్నది.

జానకి యెలాంటి పరిస్థితిలో వున్నదీ ఆ తల్లికి తెలియదు. ఎంత దుఃఖంలో వున్నదీ ఆ తల్లికి అక్కరలేదు. పెళ్లికి అనుకూలమైన రోజులు అవునా, కాదా?




అన్న విషయంతో ఆమెకి ప్రమేయం లేదు

ఆమెకి కావలసిందల్లా జానకి పెళ్ళి. ఆమె కన్నుమూసే ముందు జానకి పెళ్ళి!

వెంకట్రామయ్య తీవ్రంగా ఆలోచించారు. ఆలోచించి ఈ పెళ్ళి జరగదు అని నిశ్చయించేసుకున్నాడు. పెళ్ళివారి దగ్గరికి వెళ్ళి అంతా వివరించి వాయిదా వేయించాలనుకున్నాడు.

అతను బయలుదేరుతుండగానే ఇన్సూరెన్సు ఏజెంటు ఎదురొచ్చాడు. అంతతో అతని ప్రయాణానికి ఫుల్‌స్టాప్ పడింది.

ఇన్సూరెన్సు ఏజెంటు తెచ్చిన వార్త వెంకట్రామయ్యకి ధైర్యం కలిగించింది. ఇరవై వేలు రాబోతున్నాయి. జానకి పెళ్ళి అయిపోతుంది, ఘనంగా జరిగిపోతుంది అనుకున్నాడు.

మంచంమీద నాంచారమ్మగారి పరిస్థితిని వివరించి, జానకి దురదృష్టాన్ని విశదీకరించి ఆ డబ్బు పెళ్ళిలోపులో ఎలాగైనా వచ్చేట్టు చెయ్యమని ప్రార్థించాడు వెంకట్రామయ్య.

ప్రయత్నిస్తానన్నాడు ఏజెంటు.

వెంకట్రామయ్యకి కొండంత బలం వచ్చేసింది. పెళ్ళయిపోతుందని, ఘనంగా జరిపించేస్తానని నాంచారమ్మకి ధైర్యం చెప్పాడు

జగన్నాథం వెళ్ళి కూతురు పెళ్ళికి డబ్బు పంపించాడని చెప్పాడే కాని అతను ఎప్పుడు వస్తాడనే ఎదురుప్రశ్నకి మాటమార్చి తలవొంచుకుని బయటికి వచ్చేశాడు.

"నాకు పెళ్ళి వద్దు, పెటాకులూ వద్దు అన్నిలాగే బ్రతకనియ్ బాబాయ్...ఇలాగే బ్రతకనియ్. దేవుడు నాకింతే రాసిపెట్టా డనుకుంటాను" అన్నది జానకి ఏడుస్తూ.

"అలా అంటే ఎలాగమ్మా...పోయిన వాళ్ళతో మనమూ పోతామా? నీ పెళ్ళి ఈ ముహూర్తానికి అనుకున్నట్టుగా అవక పోతే నీ తల్లికూడా నీకు దక్కదు. ఆమె పరిస్థితి కళ్లారా చూసికూడా నువ్విలా మాట్లాడ్డం బాగులేదు. అన్నీ సర్దు కుంటాయి .... కష్టాలు మానవులకి రాక పోతే మాకులకి వస్తాయా .... ఓర్చుకో వాలి....తప్పదు. ఇది నీకో పరీక్ష. ఈ పరీక్ష నువ్వు పాసవుతావు. ఆ నమ్మకం నాకుంది... తర్వాత నీ జీవితం అంతా పూలబాటగా వుంటుంది. ఈ పెళ్ళిగురించి నువ్వేం యెదురుచెప్పకు. అంతా నేను చూసుకుంటాను. నువ్వు ధైర్యంగా వుండు" అంటూ నడుంకట్టాడు వెంక ట్రామయ్య.

అతని మాటల్తో జానకికి కొంతంత ధైర్యంగా వున్న పరిస్థితులు ఆమెని తిని వేస్తున్నయి, నమిలివేస్తున్నయి.

ఎలా మార్చుకుని ముందుకి సాగాలో ఆమెకి అర్థం కావడంలేదు.

యాంత్రికంగా రోజులు గడిచిపోతు న్నాయి. పెళ్ళిరోజు దగ్గరపడేకొద్దీ ఆమెకి తండ్రి జ్ఞాపకం వస్తున్నాడు. హృదయం తల్లడిల్లిపోతున్నది.

గట్టిగా ఏడ్వాలనిపిస్తున్నది. కాని, తల్లికి భయపడి నోరు నొక్కేసుకుంటు న్నది. ఏడ్వడానికికూడా అర్హతలేని తన జీవితాన్ని తలచుకుని లోలోన కుమిలి పోతున్నది.

అన్నమాట నిలబెట్టుకున్నాడు ఇమ్మా రెన్ను ఏజెంటు. ఏం తంటాలుపడ్డాడో, ఏం చేశాడో ఇరవై వేలూ తీసుకువచ్చి జానకిచేతులో పెట్టాడు

ఆ డబ్బు అందుకుంటూ వుండగా ఆమె చేతులు వణికాయి. ఆ డబ్బు డబ్బుగా కనిపించలేదు. అమృతహృదయు డైన తన తండ్రి ప్రాణంలా కనిపిం చింది.

దుఃఖం కట్టలుతెంచుకు ప్రవహిం చింది.

ఆమెని అనునయించాడు వెంక ట్రామయ్య. ధైర్యంగా వుండమని హిత బోధ చేశాడు

డబ్బు తీసుకువెళ్లి భద్రంగా పెట్టెలో పెట్టమని చెప్పాడు

పెట్టె మూతతెరిచిన జానకి ఒక క్షణం తెల్లబోయింది. నోట్లకట్టల్ని అందులో పారేసి పెట్లోవున్న ఒక ఉత్త రాన్ని చేతులోకి తీసుకుంది.

ఆ ఉత్తరం తండ్రి స్వదస్తూరీతో వుంది. ఆమెకే అడ్రస్ చేసివుంచి.

"ఈ ఉత్తరం పెట్లోకి యెలా వచ్చింది? తండ్రి యెప్పుడు రాశాడు?" అనుకుంటూ ఏం రాశాడోనని చదవ సాగింది.

ఏ తండ్రి, ఏ కూతురికి చెయ్యని త్యాగానికి ఆ ఉత్తరం ఒక నిదర్శనం.

జగన్నాధం కూతుర్ని యెంతగా ప్రేమించిందీ, ఆమె భవిష్యత్తుకోసం యెంతగా తపించిందీ ఆ ఉత్తరంలో వుంది.

ఆమెని విశ్వేశ్వరాల్ని చేసిన ఆ ఉత్తరం సారాంశం ఇది:

"అమ్మా జానకీ,

నేను వెళ్ళిపోతున్నాను. మళ్ళీ తిరిగి వస్తాననే నమ్మకం నాకు లేదు. నేనెక్కడ వున్నా, ఎలావున్నా నీ సుఖాన్నే కాంక్షిస్తూ వుంటానని మాత్రం మరచిపోకు!

నేను రెండోసారి ప్రయాణం అవడమే నీకు అనుమానాస్పదమైందని నేను అర్థం చేసుకున్నాను. నా తల్లి—అప్పుడే ఏదో పసిగట్టేశిందనికూడా తెలుసు. అమ్మా, నాకీ పని తప్పదనిపించిందమ్మా! ఏం చెయ్యను? నేనూ, మీ అమ్మా ఎలాగూ సుఖానికి నోచుకోలేదు. నీ జీవితంకూడా మూలా బాధల్లో మునిగిపోవడం నా కిష్టం లేదు. నువు ఒక గొప్పింటి కోడలివి కావాలి — మొదటినుంచీ నా సంకల్పం అదే.

నా లక్ష్యం నెరవేరే రోజు ఆసన్న మైనపుడు దానికి అడ్డుగోడగా డబ్బు నిలబడకూడదు అనుకున్నాను. నేను ముసలివాడినైపోయాను బ్రతికి ఎన్నాళ్లో బ్రతకను నీది నూరేళ్ళ జీవితం. ఆ జీవితంకోసం నా ప్రాణాన్ని అడ్డువేస్తే మాత్రం ఏం?

అందుకే ఈ కఠోరమైన నిర్ణయానికి వచ్చేశాను. నీ ముద్దుముచ్చట్లు తీరతాయి. అవి కళ్లారా చూసే భాగ్యం నాకు లేక పోవచ్చు. నేను చెప్పానుగా, ఎక్కడున్నా నీ క్షేమాన్ని ఆకాంక్షిస్తూ వుంటానని!

నువు నా గురించి ఏమీ దిగులుపడకు. బెంగపెట్టుకుని మనసు పాడు చేసుకోకు. పాడుచేసుకుని పెళ్లికి వాయిదా వెయ్యకు. అమ్మకూడా కాలం దగ్గరకి వచ్చేసింది. ఆమెనన్నా నీ పెళ్లిని చూడనియ్. ఆమె కన్నా నీ పెళ్లిని చూసి ఆనందించే భాగ్యాన్ని కలగజెయ్. నా మాటని మన్నిస్తావు కదూ? మన్నిస్తానని మాటియ్యి తల్లీ .... నా పాపాన్ని నాతోనే హతం కానియ్యమ్మా.... ఈ ఉత్తరాన్ని వెంటనే చించిపారెయ్యి.

సకల సౌభాగ్యవతిగా దీవిస్తూ

నీ తండ్రి."

ఉత్తరం చదవగానే ఆమెకి కళ్ళు గిర్రున తిరిగాయి. నిలబడే శక్తిలేక చతికిలబడిపోయింది, ఆమె మతి పూర్తిగా చెడిపోయింది. ఆలోచనారహితమై పోయింది ఆలాగే శూన్యంలోకి చూస్తూ వుండిపోయింది.

మళ్ళీ ఆమె కోలుకోలేకపోయింది.

ప్రాణాలనర్పించే ప్రేమమూర్తులున్న ఆ యింట్లో తను తప్పపుట్టిందని భ్రమ పడింది జానకి. తనవల్ల ఇంకా ఏమేమి విపత్తులు సంభవిస్తాయోనని భయపడి

పోయింది.

బడబాగ్ని లాంటి ఆ భయంకర సత్యాన్ని కడుపులోనే దాచుకుని—కాబోయే పెళ్లికోసం చిరునవ్వులు చిలికించడం ఆమెవశం కాలేదు.

ఆమె అనవరతం నిర్జీవప్రతిమలా తయారైంది. రెండుమూడుసార్లు వెంకట్రామయ్య హెచ్చరించాడు కూడా. ఆ హెచ్చరింపులు గాని, ధర్మోపదేశాలు గాని, హితోక్తులుగాని ఆమెని మనిషిగా చెయ్యలేకపోయాయి.

రోజులు దొర్లిపోతున్నాయి. పెళ్ళి రోజు అంతకంతకీ దగ్గరవుతూవుంది.

పెళ్లి రెండురోజు లుండనగా పెళ్లి వారినుంచి ఉత్తర మొకటి వచ్చింది. దాన్ని వెంకట్రామయ్య అందుకున్నాడు. పెళ్లికి వాయిదా వెయ్యమని ఆ ఉత్తరం సారాంశం।

బోల్డంత డబ్బు ఖర్చుపెట్టి యిన్ని ప్రయత్నాలూ చేశాక పెళ్ళికి వాయిదా వెయ్యడమా? అసలు యెందుకిలా జరిగింది?—అనుకుంటూ అతను తిన్నగా శాంతమ్మగారి దగ్గరికి ప్రయాణమై వెళ్లాడు.

జానకికి ఈ విషయం చెప్పలేదు, చెపితే ఏం ప్రమాదమో అన్నట్టుగా చెప్పలేదు.

"ఫ్రంట్‌నుంచి అబ్బాయికి ఆర్డర్స్ వచ్చాయి, వెంటనే రమ్మని. అందుచేత మరో ముహూర్తం పెట్టుకుందాం. ఈ ముహూర్తం కొంచెం ముందుకు జరపడమే మంచిది" అన్నది శాంతమ్మగారు.

యుద్ధానికి సన్నద్ధమైన సమయమే అది. నిజమే. ప్రశాంతంగావున్న దేశాన్ని చూడలేక రెచ్చగొడుతున్నారు శత్రువులు.

అటువంటి పరిస్థితిలో బాధ్యతగల సైనికాధికారిగా పెళ్లికొడుకు తన విధిని నిర్వర్తించవలసిందే నిజమే.

కాని, ఈ పెళ్లిపేరు చెప్పుకుని అవతల ప్రాణాలు ఒక్కొక్కటిగా పోతున్నాయే? ఆ కుటుంబమేం కావాలి?


పరిస్థితినంతా వివరించి చెప్పాడు వెంకట్రామయ్య. పెళ్లికొడుకునుకూడా కలుసుకుని కష్టాల్లోవున్న ఆ కుటుంబానికి చేయూతనివ్వడం కనీస ధర్మమని బోధించాడు.

అంతా విని పెళ్లికొడుకు పెళ్లికి ఒప్పుకున్నాడు. అయితే ఒక కండిషన్ పెట్టాడు.

"పెళ్లిచేసుకుంటాను. అయిపోతుంది. పెళ్ళి అయీ అయిపోగానే నేను ఫ్రంటుకి వెళ్లిపోతాను. అందుకు మీరు ఏ విధంగానూ అభ్యంతరం పెట్టకూడదు. అదయినా పెళ్లి ఎల్లుండే గనక ఈమాత్రం అవకాశం అన్నా చిక్కింది. లేకపోతే, అసలు పెళ్లికికూడా వొప్పుకునేవాడిని కాదు" అన్నాడు అతను అతని అభిప్రాయమే శాంతమ్మగారిదికూడా.

వెంకట్రామయ్య మనసు తేలికపడింది.

"అలాగే .... అలాగే చెయ్యండి. మిగతా కార్యక్రమం మీరు మళ్ళీ తిరిగి




"వచ్చాక చూసుకోవచ్చు" అన్నాడు.

పెళ్లిరోజు వచ్చేసింది. జానకికి అంత వైభవంగా పెళ్లి జరుగుతుందనీ—అంత గొప్ప సంబంధం దొరుకుతుందనీ ఆ ఊళ్ళో యెవరూ ఊహించలేకపోయారు.

అన్నిటికీ ఆ తండ్రే కారణమని అతన్ని వేనోళ్ళ పొగడసాగారు. అందరు ఆడపిల్లలకీ అంతటి గొప్ప మనసుగల తండ్రి దొరికినట్టయితే ఈ రోజున ఇంత మంది ఆడపిల్లల చరిత్ర ఇలా అధోగతిలో వుండదని—కొందరు నిర్భాగ్యులైన ఆడపిల్లలు మనసులో అనుకున్నారు; అనుకుని ఆ మనసుతోటే జగన్నాధానికి నీరాజనాలు అర్పించారు.

జానకిపెళ్లికి ఊరంతా పండగ చేసుకుంది. ఊళ్ళో జనమంతా అక్కడే వున్నారు.

ఊరంతా పందిరి వేసి. పక్క ఊళ్ళో అదిరిపోయే బ్యాండుమేళాలు పెట్టించి, జిల్లా అంతటికీ కనిపి చేంత అట్టహాసంగా తారాజువ్వలు కట్టించి, మందుగుండు సామాను పేల్పించి మహావైభవంగా పెళ్లి చేసేశాడు వెంకట్రామయ్య.

అంతా సవ్యంగానే జరిగింది.

అక్కడనుంచే నేరుగా ఫ్రంటుకి వెళ్లాలని పెళ్లికొడుకు ఆలోచన. ప్రయాణమవుతుండగా తల్లిమాటలు వినిపించాయి.

"ఇంత ముష్టి సంబంధం అనుకుంటే ఈ రొంపిలో దిగకనేపోదుము పరువు తీసి వీధిలో నిలబెట్టారు. చాలు చాలు" అంటున్నదామె వెంకట్రామయ్యతో.

వెంకట్రామయ్య చుట్టూ జనం వున్నారు. ఏం జరిగిందో అర్థం కాలేదు పెళ్లికొడుక్కి. వెళ్లి చూశాడు.

జరిగిందట! మందుగుండు సామాను
గాళ్లూ, బాజాభజంత్రీలవాళ్లూ, వంటవాళ్లూ,
సామగ్రి ఇచ్చినవాళ్లూ — ఒకళ్ళేమిటి!
వ్యమైన పెళ్లికి — ఖజానాతో అప్పు
మకూర్చినవాళ్లంతా అక్కడే వున్నారు.

పరిస్థితి అర్థమైపోయింది పెళ్లి
కొడుక్కి.

అసలు, ఇంత ఆడంబరంగా పెళ్లి
జరగడం అతనికి ఇష్టంలేదు. అతనికి
తెలియకుండానే యిదంతా జరిగిపోయింది.
ఇంత శ్రీమంతులేమో అనుకున్నాడు
ఇప్పుడే—తల్లి కోరికమీద ఆ కుటుంబం
రువుప్రతిష్ఠలు బజారునపడతా యనుకో
దు.

తల్లి చేసిన పనిమీద కోపమూ, వాళ్ల
మీద జాలీ కలిగింది.

వెంటనే, తనకూడా వచ్చిన గుమ
స్తాను పిలిచి—లెక్క రాసుకుని అదబ్బు
వాళ్ళకి సర్దుబాటు చేసేట్టు ఉత్తర్వులు
జారీచేశాడు.

కాంతమ్మగారు నోరెత్తబోయారు
కాని—తను చేసిన తెలివితక్కువతనం
ఎక్కడ బయటపడుతుందోనని కొడుకు
ఆగ్రహానికి గురికావలసి వస్తుందేమోనని
నోరు మూసుకుంది.

ఒకే ఒక్కసారి జానకి ముఖాన్ని
చూశాడు పెళ్లికొడుకు. కళ్ళు జిగేల్
మన్నాయి. పుత్తడిబొమ్మలా వున్న
ఆమె ముఖంలో విషాదచ్ఛాయలు ఆమెని
ఎంతో ముగ్ధగా అందంగా చేశాయి.
ఆమెలో ఏమి భావాలు వున్నాయో తెలి
యదు. సిగ్గుపడిందో, విచారంతో కృంగి
పోయిందో తెలియదు.

జానకి వంచిన తల యెత్తలేదు.
కనీసం, తనకు కాబోయే భర్త యెలా
వుంటాడు? అన్న విషయాన్నికూడా
ఆమె పట్టించుకోలేదు.

జానకి దొరకడం తన అదృష్టంగా
భావించాడు పెళ్లికొడుకు మొదటి చూపు
లోనే ఆమె రూపం హృదయంలో గట్టిగా
ముద్రణమైపోయింది. ఆమె నలాగే మన
సులో ముద్రించుకుని యుద్ధం సాగిస్తే
తనకి అపజయమన్నది వుండబోదని అత
నికి నమ్మకం ఏర్పడింది.

అతని ప్రయాణం మాట జానకికి
తెలిసిపోయింది. ఆమెకి యిది మరొక
అఘాతం. పెళ్ళి అయేవరకు ఈ విషయం
దాచిపెట్టినందుకు వెంకట్రామయ్యని
తిరస్కారంగా మాట్లాడుతున్నది.

అందరూ కలిసి తన విలా యెందుకు
చిత్రవధ చేస్తున్నారని వెక్కి వెక్కి
ఏడ్చింది.

అత్తగారి దగ్గర సెలవు తీసుకుందామని
వెళ్ళాడు పెళ్లికొడుకు. ఆమెకి లేవలేని
పరిస్థితి. ఆమెని అలాగే పడుకోమని
సంగతి వివరించి చెప్పారు. నాంచారమ్మ
గారు మాటయితే మాట్లాడలేకపోయింది
గాని, ధారాపాతంగా కారుతున్న కన్నీళ్లు
ఆమె మనసులో భావాన్ని వెల్లడించవే

వెల్లడించాయి.

"జానకీ...." అని పిలిచాడు పెళ్ళికొడుకు

ఆ పిలుపు ఆమెని పులకింపజేసిన మాట వాస్తవమే గాని, అతని చర్య వికసింపచెయ్యలేకపోయింది.

జానకి అమాంతం వచ్చి అతని కాళ్ళ మీద పడిపోయింది. పాదాలను కన్నీళ్ళతో కడిగివెయ్యసాగింది

"జానకీ .... నేను మళ్ళీ వచ్చేస్తాను. వెంటనే వచ్చేస్తాను. వచ్చి నిన్ను ఇంటికి తీసుకెళ్తాను. నీకు యెలాంటి కష్టమూ రాకుండా కాపాడుకుంటాను. నన్ను నమ్ము. నువ్వలా ఏడుస్తుంటే నాకు శ్రేయస్కరం కాదు నేను వెళ్తున్నది ఫ్రంట్ కి నువ్వు ఆనందంగా సాగనంపు. విజయాన్ని సాధిస్తాను

నువ్వు బాధపడతావనుకునే ఆలోగా ఈ పెళ్ళి వాయిదా వెయ్యమని చెప్పాను. కాని నీ పరిస్థితి విన్నాక పెళ్ళి అయిపోతేనే మంచిది అనుకున్నాను మీ అమ్మగారి ఆనందంకోసం ఈ పెళ్ళికి వొప్పుకోవలసి వచ్చింది. లేకపోతే, ఈ పాటికి హోరాహోరీగా యుద్ధం చేయిస్తూ వుండేవాడిని ఇప్పటికే సమయం మించిపోయింది. నన్ను వెళ్ళనియ్ .... నేను క్షేమంగా తిరిగివస్తాను. నీ కష్టాలు దూరం చేస్తాను. నిన్ను పువ్వుల్లో పెట్టి పూజించుకుంటాను. నేను యెక్కడవున్నా నా మనసు నీ చుట్టూనే పరిభ్రమిస్తూ వుంటుంది. నీ ఫోటో నా దగ్గరే వుంది. దానిని భద్రంగా దాచుకుంటాను. మళ్ళీ మనం కలుసుకునేవరకు నువ్వు నా దగ్గర వున్నట్టుగానే తలచుకుంటాను .... మరి నేను వెళ్ళిరానా?" అన్నాడు యెంతో ఆప్యాయంగా, ఆదరంగా పన్నీరు చిలకరించే మాటల్తో.

అతని హృదయంమీద తలనాన్చి ఉలికి ఉలికి వస్తున్న ఏడుపుని ఆపుకోడానికి వృధాప్రయాస పడసాగింది జానకి.

ఆమె నుదుటిమీద ముద్దు పెట్టుకుంటుండగా కళ్ళు మూసుకుంది జానకి. ఆమె మైమరచిపోయింది. సర్వాన్నీ మరచిపోయింది.

ఆమె కళ్ళు తెరచి చూసేసరికి దూరమైపోయాడు భర్త.

అతను వెళ్ళిపోతుంటే తలుపువాటున నిలబడి చూసింది

అతని ముఖమెలా వుంటుందో యెరగదు. కుంచించుకుపోతూ, అతన్ని చూడ్డానికే సిగ్గుపడిపోయింది. ఆమె కళ్ళారా అయితే చూళ్ళేదుగాని, స్నేహితురాళ్ల అతన్ని వర్ణిస్తుంటే తన అదృష్టానికి తనే మురిసిపోయింది ఇంక వేరే చూడవలసిన అవసరమేమిటి? తను చూసిన దానికంటె వెయ్యింతలుగా వర్ణించి చెబుతుంటే తన్ను తానే మరచిపోయేది.

హుందాగా నడిచిపోతున్న భర్తని తలుపుచాటునుంచి చూస్తూ ఒకవిధమైన గర్వం పొడసూపింది ఆమెలో. తండ్రి

త్యాగం చేశాడూ అంటే, చెయ్యడూ? ఇలాంటి సంబంధం వెయ్యి జన్మలెత్తినా తనకి లభించేదా?

కనుచూపు మేర దాటిపోయేవరకు చూస్తూ నిలబడింది జానకి.

సన్నగా ఏడ్పు వినిపించి తల్లిదగ్గరికి వెళ్ళి ఆమెకి ధైర్యం చెప్పడానికి ప్రయత్నించింది.

ఈమధ్య జానకికి తల్లిదగ్గరికి వెళ్ళాలన్నా, తల్లిని పలకరించాలన్నా భయంగా వుంటున్నది.

తల్లికి రామరాను తండ్రి గురించిన ఆలన యెక్కువవుతున్నది.

ఎంతయినా కన్న తండ్రి! పెళ్ళికి కూడా రాకుండా ఏం చేస్తున్నాడో? ఏమేం రాచకార్యాలు వెలగబెడుతున్నాడో? ఆమెకి అర్థమవడం లేదు.

ప్రశ్నమీద ప్రశ్నవేసి జానకిని దంపుకు తినేస్తున్నది నాంచారమ్మగారు. ఆ ప్రశ్నపరంపరలనుంచి తప్పుకోలేక సతమతమైపోతున్నది జానకి.

పోయిన డబ్బుకోసం పోలీసురిపోర్టు ఇచ్చివచ్చాడు వెంకట్రామయ్య. జానకి వద్దన్నా వినిపించుకోలేదు.

అంతా పెళ్ళి హడావిడిలో వుండగా పెట్టె పగలగొట్టి పట్టుకుపోయారు డబ్బు. ఎవరయిందీ అంతు చిక్కడంలేదు.

కాని, డబ్బుపోయింది. పోయిన డబ్బుతో అభాసుపాలు అయ్యాము అని ఎంచినప్పుడల్లా జానకిగుండె కలుక్కుమంటుండేది. అప్పుడే, లీలగా భుజంగం రూపం మనసులో మెదుల్తూవుండేది.

ఈమధ్యన నాగభూషణంగారు చచ్చిపోయారు. ఆయన మరణం గురించిన ఒక పుకారుకూడా పుట్టింది.

నాగభూషణం మరణం స్వాభావికం కాదని, తండ్రీకొడుకుల మధ్య వైరమే ఆ చావుకు కారణమైందనీ చాలమంది చెప్పుకుంటున్నారు.

నాగభూషణం మందుమింగి ఆత్మహత్య చేసుకున్నాడని కొందరూ, కాదు— భుజంగం మందిచ్చి హత్యచేశాడని కొందరూ రకరకాలు చెప్పేసుకుంటున్నారు.

ఏది ఏమైనప్పటికీ నాగభూషణం చచ్చిపోయాడు. అతని చావుగురించి ఆరా తియ్యగల శక్తి యెవరికీ లేదు.

భుజంగం పని యిప్పుడు యిష్టారాజ్యంగా వుంది. అతన్ని అడ్డు పెట్టేవారు లేరు. అదుపులో వుంచేవాళ్లు లేరు. అతని ప్రవర్తనకి ఊళ్ళో ఆడపిల్లలు గల తలిదండ్రులందరూ భయపడిపోతున్నారు. భుజంగం కార్యకలాపాల గురించిన వార్త జానకి చెవిదాకా వచ్చింది. ఆమె మరింతగా అతన్ని అసహ్యించుకుంది.

భర్తకోసం నిరీక్షిస్తూ బరువుగా రోజులు గడిపేస్తున్నది జానకి.

ప్రతుటికి వెళ్ళగానే అతను ఉత్తరం రాస్తాడని యెదురుచూసింది.

వారం పదిరోజులయినా అతని గురిం



యువ



చిన సమాచారం ఏదీ తెలియలేదు.

అసలే, జరుగుతున్నది యుద్ధం! ఎలావున్నాడో, ఏంచేస్తున్నాడో అని బెంగటిల్లిపోయింది జానకి.

ఉండబట్టలేక వెంకట్రామయ్యద్వారా అతని అడ్రసు సేకరించి ఉత్తరం రాసింది. అతని రాకకోసం కళ్లు కాయలు కాచిపోతున్నాయని తెలియపరచింది.

ఆ ఉత్తరానికికూడా ఏ సమాధానమూ రాలేదు. ఉత్తరం అందిందో లేదో అనుకుంది జానకి.

రోజురోజుకీ దిగులు ఎక్కువై పోతున్నది. పోస్టుమాన్ దేవుడులా కనిపించి, దెయ్యంలా వెళ్ళిపోతున్నాడు.

పగలు తర్వాత రాత్రీ. రాత్రి తర్వాత పగలూ వస్తూనే వున్నాయి. వెళ్తూనే వున్నాయి. ఎన్నో వెన్నెలరాత్రులు అడవిపాలవుతూనే వున్నాయి. రోజురోజుకీ జానకి హృదయపుగూడులో గుబులు పేరుకుపోతున్నది.

ఆమెకి భర్తనుంచి యెలాంటి సమాచారమూ లేదు కాని, అనుకోకుండా ఒక పార్శెలు వచ్చింది. అది ఫ్రంట్‌నుంచే వచ్చింది.

ఆ పార్శెలు అందుకుంటూనే ఆనందపరవశురాలై పోయింది జానకి. దీపావళి పండగ దగ్గర పడుతున్నది. పండక్కి తన భర్త బహుమతి పంపించాడనుకుని పార్శెలు పార్శెలు వళంగానే తల్లిదగ్గరికి పోయి ఆమెని ఊపేస్తూ సంబరపడిపోయింది.

ఆమెలో ఆనందాన్ని చూస్తూ తల్లి

కళ్లు చెమర్చాయి.

"ఎవరు పంపించారో సరిగ్గా చూడు. మీ నాన్నగారేమో?" అన్నది అనుమానంగా నాంచారమ్మ.

ఒక్కసారి తల్లి ముఖంలోకి చూసిన జానకి ముఖంలో రంగులు మారిపోయాయి. క్షణంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

మళ్ళీ పార్సెలుచూసి ఆమె విషాదం యెక్కడిదక్కడే మాయమైపోయి దిసంతోషం ఉరకలు వేస్తుండగా పార్సెలు విప్పింది.

అందులో ఆమె ఆశించిన చీరగాని, మరో బహూకతిలాంటివి గాని ఏమీలేదు. అందులో ఒక ఫోల్డర్ యూనిఫామ్ వుంది. జానకికి ఆశ్చర్యం వేసింది. పొరపాటున యెవరో తప్పు అడ్రసుకి పంపించలేదు కదా, అని అడ్రసును పరిశీలించి చూసింది కాని, అడ్రసులో తప్పులేదు తనపేరుతోనే వచ్చింది.

ఆమెకి ఏమీ అర్థం కాలేదు భర్త యూనిఫామ్ పంపించాడా? ఎంత వింతగా వుంది? లేకపోతే తనని ఆటపట్టించడానికి, వేళాకోళం చెయ్యడానికి వేసిన ఎత్తాయిది? ఏమీ బోధపడలేదు.

యూనిఫామ్ విడదీస్తుంటే అందులో ఒక ఉత్తరం కనిపించింది. ఆత్రతగా దాన్ని చేతులోకి తీసుకుంది.

చదువుతూనే ఆమె కళ్లు బైర్లు క్రమ్మాయి. ప్రపంచమంతా శూన్యంగా కనిపించింది. గుండెలమీదనుంచి రైళ్లు పరిగెత్తాయి టాంకులు పరుగెత్తాయి. బాంబులు పేలాయి. విమానాలు దాడి చేశాయి. గుళ్ల వర్షం కురిపించాయి. ఒకటే గోల .... గగ్గోలు .... చెవులు గళ్ళడిపోయాయి. స్పృహతప్పి అలాగే కూలబడిపోయింది.

రోగిష్టి తల్లి లేచి ఆమెకి తెలివి తెప్పించడానికి ఎంతో ప్రయాసపడింది.

"ఏమయిందమ్మా .... ఏమిటి అలా పడిపోయావు" అని నీరసంగా ప్రశ్నించింది తల్లి

జానకి జవాబివ్వలేదు. తల కొట్టుకొంటూ ఏడుస్తూ కూర్చుంది.

అంతలో వెంకట్రామయ్య వచ్చాడు. వచ్చి విషయమేమిటని అడిగాడు. అతని కే సమాధానమివ్వను శక్తిలేక పోయారు.

జానకి చేతులో ఉత్తరం తీసుకుని చదివాడాయన.

యుద్ధంలో వీరమరణం పొందాడు రామారావు. కొత్త పెళ్లికొడుకు! జానకి మళ్లీ పెళ్ళిచేసుకోవడం అతని ఆఖరి కోరికట! అతని మిత్రుడొకడు రామారావు కోరిక ప్రకారం యూనిఫామ్‌ని పంపిస్తూ జానకికి ఉత్తరం రాశాడు.

వెంకట్రామయ్య కాళ్ళకింద భూమి అదిరిపోయింది.

నాంచారమ్మగారి గుండెలు బీటలు వారాయి. గొల్లుమన్నది.

"నీ రాత ఇలా బ్రద్దలై పోయిందేమిటి తల్లీ...." అని కూతుర్ని పట్టుకుని ఆమె ఒకటే ఏడుపు. ఒకటే ఏడుపు.

జానకి శాపగ్రస్తురాలు అనుకున్నాడు వెంకట్రామయ్య. జానకిని ఓదార్చలేక, సాంబారమ్మగారికి నచ్చచెప్పలేక నోట్లో తుండువా కుక్కుకుని బయటికి వెళ్ళిపోయాడాయన!

ఆ యింట్లో దీపం వెల్గడానికి చాలా రోజులు పట్టింది. పొయ్యి రాజటానికి చాలాకాలం పట్టింది.

ఇవన్నీ చూస్తూవుండడానికీ, అన్నట్టుగా సాంబారమ్మ యింకా ఆపసోపాలు పడుతూ వున్నది.

ఆదే సృష్టి విచిత్రం! మృత్యువు ఆహ్వానించినవాళ్ళ దగ్గరికి వెళ్ళదు. వద్దు మొర్రో అంటున్నవాళ్ళని ఒక్కక్షణమైనా వుండకుండా తీసుకుపోతుంది. ఆ దేవతకి అదో సరదా! ప్రాణాలతో ఆడుకోవడం ఒక వేడుక! పచ్చని కాపురాలతో చెలగాటమాడ్డం ఆమెకి సంతోషం! ముత్తయిదువుల మాంగల్యంతో దోబూచులాడ్డం ఆ దేవతకి ఆనందం! యాచితుల పిలుపు ఆమెకి వినిపించదు, అనాధల కలత ఆమెకి కనిపించదు! ఆమె వికటాట్టహాసం మాత్రం సర్వకాల సర్వావస్థల్లోనూ వినిపిస్తూనే వుంటుంది.

రోజులు దుర్దినాలై పోయాయి. కాలం ముళ్ళకంప అయిపోయింది. లోకం అంధకారబంధురమై పోయింది. జీవితం శూన్యమైపోయింది.

యాంత్రికంగా దొర్లిపోతున్నది కాలం.

జానకి యిన్ని వెతలకి తట్టుకుంటూ యెందుకు బ్రతకాలి? అని చాలాసార్లు అనుకున్నది. బ్రతికి ప్రయోజనం లేని మాట వాస్తవమే అయినప్పటికీ ఆమె ధైర్యం చెయ్యలేక పోతున్నది. కారణం, భవపాశం!

తల్లి ప్రాణాలతో వున్నంతవరకు జానకి జీవించేవుండాలి. తండ్రి తనకి చేసిన త్యాగం మహాగొప్పది. అతను చేసిన త్యాగం ముందు జానకి సేవలు యెంత? అందుకోసమే ఆమె బ్రతికి వున్నది. జీవచ్ఛవంలా రోజులు వెళ్ళబుచ్చుతున్నది

ఇప్పుడు ఆమెకి యేలాంటి ఆశలూ లేవు. తల్లిలాగా తనుకూడా మృత్యుదేవతని ఆహ్వానిస్తున్నది. ఆ దేవత దయతలిచేవరకు ఆమె ఇలాగే బ్రతకాలి. తప్పదు.

ముప్పొద్దులా తల్లిసేవలే ఆమెకి పరమావధి. మిగతా సమయమంతా భర్త యూనిఫామ్ దగ్గరే జాగరణ. ఆ యూనిఫామ్ని పూజగదిలో ఒక ప్రత్యేకమైన మందిరంలో ఉంచింది. అదే తన ప్రత్యక్షదైవంగా యెంచుకుని తపస్సు చేస్తున్నది.

జానక్కి ధైర్యం కలిగించాలని జీవితంమీద ఆశ కలిగించాలని, రామ

నాను ఆఖరి కోరిక చెల్లించాలని అనేక విధాల చెప్పచూశాడు వెంకట్రామయ్య. అలా ఉపదేశించడానికి వున్న మాటలన్నీ ప్రయోగించాడు. పదజాలాన్నంతా ప్రయోగించాడు. అతని ప్రయత్నం నిష్ప్రయోజనమైపోయింది.

కొన్నాళ్ళు అక్కడే. వాళ్ళనే కని పెట్టుకుని వున్నాడు. కూతురిదగ్గరనుంచి ఉత్తరం వచ్చిందనీ — ఆమె కష్టాల్లో వున్నదనీ — ఆమెకి అసరా కావలసి వచ్చిందనీ—తను వెళ్ళిపోతాననీ అన్నాడు ఒకరోజున వెంకట్రామయ్య.

"వెళ్ళిపోయేవాళ్ళని ఆపగలిగే శక్తి నాకెక్కడవున్నది బాబాయ్" అన్నది కన్నీళ్లో పీల్చుకుని జానకి.

"మళ్ళీ వస్తానని. అప్పుడప్పుడు వచ్చి మీ సమాచారాలు తెలుసుకుంటూ వుంటాననీ" చెప్పి అతను తనదారి చూసుకున్నాడు.

ఆ రోజున అందరూ తనని వెలివేసి నట్టుగా బాధపడింది జానకి.

శూన్యంగావున్న భవిష్యత్తులోకి తొంగి చూడ్డానికికూడా ఆమె భయపడింది. ఇప్పుడామెకి వర్తమానంతోనే పని. రోజు ఎలా గడుస్తుంది? అన్నదే వ్యాపకం!

జానకి ఒక సామాన్య వనిత. నిస్సహాయురాలు, అబల. ఆమె కాల గమనాన్ని యెదుర్కోలేదు.

రోజులు వెళ్ళమారుతూనే వున్నయి. కాలం గడుస్తూనేవుంది.

శీతాకాలం వెళ్లిపోయింది. ఎం కాలం వెళ్లిపోయింది. చలి ఆమెని కొ వేసింది. ఎండలు ఆమెని భగ్గుమ పించేయి. వర్షాలు ఆరంభమయ్యాయి.

మూడురోజులుగా ఒకటే వర్షం ఒకటే వర్షం. ఆకాశానికి చిల్లులు ప ట్టుగా — మేఘాలు కుండలతో పీ కుమ్మరించేస్తున్నాయి.

జానకి పొయి రాజేసి రెండు రోజులయింది. ముక్కుతూ మూలుగుతూ పడుకున్న తల్లిదగ్గరే—తలుపులన్నీ బిగాయించుకుని కడుపులో కాళ్ళు పెట్టుకుని పడుకున్నది.

తలుపు చప్పుడయింది.

వెంకట్రామయ్య వచ్చివుంటాడేమోనని లేచివెళ్లింది జానకి. తలుపు తీసింది.

ఎదురుగా నాగభూషణంగారి పాలేరు రాజయ్య!

"ఏం రాజయ్యా ఇలా వచ్చావు...." అనడిగింది.


"అయ్యగారు పంపించారమ్మా" అన్నాడు రాజయ్య.

"ఎందుకు?"

"ఇంటిమీద అప్పు తీసుకున్నారట. అప్పుకీ యింటికీ పూర్తిగా చెల్లయిపోయిందంట. అప్పుతీరుస్తారో ఇల్లు ఖాళీ చేస్తారో తెలుసుకు రమ్మన్నారు అయ్యగారు."

"ఎవరు భుజంగమా....?"

"అవునండమ్మా....మీ బావా



— అప్పులన్నీ తీర్చిపొండి!!

నుకు రమన్నారు....''

"నేనేం చెబుతాను రాజయ్యా....మా పరిస్థితులు నీకు తెలియదూ? మీ అయ్య గారికి మాత్రం తెలియదూ....? ఇల్లు ఖాళీ చెయించాలనుకుంటే ఇది సమయమా? రోగిష్టి తల్లిని ఎక్కడికని మోసుకుపోను?''

బ్రతుకుతెరువుకోసం పాలేరుతనం చేస్తున్నాడు గాని, పరిస్థితిని అర్థం చేసుకో గల గొప్పమనసు అతనికి వుంది.

"సరేనమ్మా .... అర్థమైందిలెండి అలాగే చెబుతాను ....'' అని వెళ్ళిపోయాడు రాజయ్య.

నిట్టూరుస్తూ లోపలికి వెళ్ళబోయింది జానకి.

వెనక ఎవరివో అడుగుల చప్పుడు వినిపించి తిరిగి చూసింది.

భుజంగం!

తనతోనే లోపలి గదికంటూ వచ్చేశాడు.

"మళ్ళీ ఏముఖం పెట్టుకు వచ్చావు..? పూర్వం జరిగిన పరాభవం చాలదా?''

అంది జానకి రోషంగా.

"నీ సమాధానం విన్నాను జానకీ. సాయం చేద్దామని వచ్చాను.''

"నువు నిజంగా నాకు సాయం చెయ్యాలని అనుకుంటే ఈ యింట్లో నుంచి బయటికినడు. వెంటనే వెళ్ళిపో.. యింకే సాయమూ అక్కర లేదు.''

"అనవసరంగా ఆయాసపడుతున్నావు జానకీ .... కొంచెం ముందూ వెనకా ఆలోచించు. ఆ ముందూ వెనకా నీకు

ఎవ్వరూ లేరు. నిండయిన యవ్వనం తప్పితే నీ దగ్గర మరో ఆయిశ్వర్యమూ లేదు. నా అప్పు తీర్చడానికీ, ఇల్లు విల బెట్టడానికీ. వచ్చినోడు చచ్చిపోతూ మరో పెళ్ళి చేసుకోమన్నాడటగా ....? పెళ్ళి చేసుకోడానికి నాకు ఎలాగూ అర్హత లేదుగాని,....నీతో ఆనందం పంచుకోడానికి నేనెప్పుడూ రెడీయే ...! కమాన్. నీవు నా సొంతమయిన మరుక్షణంలో ఈ యిల్లూ నీ ఆస్తీ అంతా నీ సొంతమయి పోతుంది — కమాన్....''

అన్నాడు భుజంగం. అతని కళ్ళు చింతనిప్పుల్లా వున్నాయి. అతని నోటి నుంచి వచ్చేమత్తు వాసనతో గదంతా గుప్పుమంది

''మర్యాదగా బయటికి నడు .. లేక పోతే అందర్నీ పిలిచి నిన్ను రచ్చకీడు స్తాను....!''

భయంకరంగా నవ్వాడు భుజంగం.

''నన్ను రచ్చకీడుస్తావా? ఈడ్చు. నన్నెదిరించే మొనగాడు ఇంకా ఈవూళ్లో పుట్టలేదు. రా...'' అంటూ ఆమె చెయ్యి పట్టుకున్నాడు.

ఆ చేతిని రక్తం వచ్చేలా కరిచింది జానకి. ఆ బాధతో పులిలా గాండ్రిం చాడు భుజంగం.

అతనిలో పౌరుషం రెచ్చింది. పురుషత్వం మేల్కొంది.

ఎగిరి ఆమె మీద పడ్డాడు. అలా పడిన వెంటనే ఆమె వివస్త్ర అయి పోయింది.

ఉచ్చుల్లో తగుల్కొన్న కొదమ సింగంలా గింజుకున్నది జానకి. కొట్టింది. రక్కింది. కరిచింది. అసలే రెన్నాళ్ళ నుంచి తిండికూడా లేదు. నిస్సత్తువుగా వున్నా చివరి క్షణంవరకు అతనితో పోరాడింది. అలసి పోయింది.

మనిషితో అయితే ఆమె పోరాడ గలదు. జ్ఞానంలేని పశువుతో—అంత బలమైన పశువుతో పోరాడ్డం ఆమెకి శక్యం కాలేదు.

ఆమె కేకలూ అరుపులూ హోరుమనే వర్షంలో లీనమై పోయాయి. భయంకర మైన ఉరుముల్లో కలిసిపోయాయి ఆమె నర్వస్వాన్నీ దోచేసుకున్నాడు భుజంగం.

స్పృహలోకి వచ్చిన తర్వాత కదల్లేక పోయింది జానకి. ఎలాగో సత్తువకూడ దీసుకుని ఏడుస్తూ తల్లి గదిదాకా నడిచి వెళ్లింది.

తల్లిమీద పడి గొల్లుమన్నది.

తల్లి వులుకూ పలుకూ లేకుండా— ఏడుస్తున్న ఆమెనే రెప్పవెయ్యకుండా— కళ్లింత లింతలు చేసుకుని చూస్తున్నది.

ఆమె రూపం భయంకరంగా వుంది.

తల్లి శరీరం చల్లబడి పోయిందని తెలుసుకొనడానికి చాలా సేపు పట్టింది జానకికి.

''అమ్మా'' అంటూ రక్తనాళాలు తెగిపోయేలా అరిచి ఆమె మీద పడి పోయింది జానకి.

ఆమెకి తెలివి వచ్చేసరికి వర్షం మరింత ఉధృతంగా వుంది. ఏదో ప్రళయకాలం ఆసన్నమైనట్టుగా కురిసేస్తున్నది వర్షం.

జానకిలో ఇప్పుడు ఏడవడానికి కూడా శక్తి. ఆమె కళ్ళల్లో నీళ్ళు ఎప్పుడో ఆరిపోయాయి. శక్తినికూడ దీసుకుని లేచి వీధిలోకి వచ్చింది.

ఆమె ఏదో దృఢనిశ్చయానికి వచ్చినట్టుంది.

భౌతికంగా ఆమెకి కాలూ చెయ్యీ ఆడుతున్నా, మానసికంగా ఆమె ఎప్పుడో చచ్చిపోయింది. మానం పోయిన స్త్రీ ప్రాణమున్నా లేనిదానితో సమానమే!

ఆమె దైన్య స్థితికి ప్రకృతి కరిగిపోయి వర్షరూపంలో కన్నీళ్ళు కారుస్తున్నదా? అన్నట్టుగా కురుస్తున్నది వర్షం.

వర్షంలో నడుస్తూ నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ నడిచి వెళ్ళిపోతున్నది జానకి. ఎలాగో కష్టపడి — ఉధృతంతా పురకలువేస్తూ ప్రవహిస్తున్న నది వరకూ వచ్చింది. ఆ తల్లికి నమస్కరిస్తూ తనలో కలుపుకోమని ప్రార్థిస్తూ నదిలో దూకేసింది.

ఇంకా, ఏం కష్టాలు కాసుకు కూర్చున్నాయో—? ఆమె చచ్చిపోలేదు. బ్రతికింది.

రాజయ్య ఆమెని బ్రతికించాడు.

కళ్ళు తెరచిన జానకి రాజయ్యనుచూసి భోరుమంది.

"నన్నెందుకు బ్రతికించావు రాజయ్యా. నన్నెందుకు బ్రతికించావు .... బ్రతికి ఇంకా నేనేమి బావుకుంటానని బ్రతికించావు...." అంటూ గొల్లుమంది.

రాజయ్య, రాజయ్య భార్య రత్తమ్మా ఆమెని వూరడించాలని శతవిధాలా ప్రయత్నించారు.

రత్తమ్మ జానకి కథ అంతా విని ఆమెకి కాపలా కాయసాగింది. జానకిని ఇల్లు కదలకుండా కనిపెట్టుకు కూర్చోవడం ఆమె డ్యూటీ అయిపోయింది. ఆ విధిని నిర్వర్తించడానికి ఇప్పుడామె పనిలోకి కూడా వెళ్ళడం మానేసింది.

రాజయ్య, రత్తమ్మ జానకిని కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు.

వాళ్ళ సంరక్షణలో జానకికి ఎలాంటి లోపమూ లేకపోయినా ఆచోట బందిఖానాగా తోచింది. వాళ్ళనుంచి ఎప్పుడు బయట పడదామా? ఈ జీవితంనుంచి ఎప్పుడు విముక్తి పొందుదామా? అని ఆమె ఎదురు చూస్తున్నది.

రత్తమ్మ ఆమెకి ధైర్యాన్ని ఉపదేశించాలని రకరకాలుగా బోధిస్తున్నది.

రాజయ్యకి రత్తమ్మ రెండో భార్య. మొదటి పెళ్ళాముండగానే పిల్లలకోసం తొందరపడి రెండో పెళ్ళి చేసుకున్నాడు రాజయ్య. రత్తమ్మని పెళ్ళి చేసుకోవడం మొదటి భార్యకి అసలు ఇష్టంలేదు కాని. రాజయ్య పట్టు బలవంతంమీద ఒప్పుకోవలసి వచ్చింది, రత్తమ్మని చేసుకున్నాక

మొదటి భార్యకి కొడుకు పుట్టాడు. రత్తమ్మకి అసూయ కలగలేదు గాని— తనదేదో రత్తమ్మకి దోచి పెట్టేస్తున్నట్టుగా మొదటి భార్య ఎప్పుడూ తగవులాడుతూ వుండేది. రత్తమ్మని రాచి రంపాన పెడుతూండేది. అత్తపోరు కంటే అధ మాధమంగా పోరు పెట్టేసి సవతి. రత్తమ్మ కొంచెం సత్తెకాలపు మనిషి. రాజయ్యంటే ప్రాణమిస్తుంది గనక అతనికోసం ఎన్ని కష్టాల కయినా సిద్ధ పడి వోర్పుగా భరిస్తూ వుండేది.

రెండో కాన్పుతో సవతికి సంధి కొట్టింది. దాంతో తల్లీ, బిడ్డా యిద్దరూ పోయారు.

ఆతర్వాత రత్తమ్మ కాస్త ఊపిరి పీల్చుకుంది. సవతి కొడుకును పెంచే భారం ఆమెమీదనే పడింది. వాడి పేరు పీరిగాడు. పీరిగాడిని చూస్తే రత్తాలుకి వొళ్లు మండిపోతూ వుండేది కుక్క కన్న కనాకష్టంగా చూస్తూవుండేది.

ఆ యింట్లో వున్న కొద్దిరోజుల్లోనూ జానకి తెలుసుకున్న విషయాలివి।

పీరిగాడిని కొడుతూ తిడుతూవుంటే జానకి చూడలేకపోయేది.

"అభం శుభం తెలియని పిల్లాడు, వాడినెందు కలా హింసిస్తావు?" అని రత్తమ్మనంటూ పీరిగాడిని దగ్గరకు తీసు కుంటూ వుండేది జానకి.

రత్తమ్మకి జానకిమీద చాలా సదభి ప్రాయం వుంది. ఆమె మాటలకి విలువ ఇస్తూ జానకి యెదురుగా పీరిగాడిని ఏమీ అనేదికాదు. ఆమెకి తెలియకుండా—పీరి గాడిని పశువును విదిలించినట్టు విదిలించి కొట్టేసేది.

పాపం. పీరిగాడుకూడా తల్లి కంట బడకుండా చాటుమాటున మసల్తూ వుండే వాడు. గుంజ వెనకాల, తడికల వెనకా నిలబడి కావలసినవి భయంభయంగా అడుగుతూ వుండేవాడు.

జానక్కీ వాళ్ళ సంసారం కొంత కాలక్షేపంగానే వుంటున్నది. రత్తమ్మ కాపలా చాలా కట్టుదిట్టంగా వుంది. ఏ విధంగా కన్ను కప్పుదామన్నా వీల్లేకుండా వుంది. తన లక్ష్యాన్ని నెరవేర్చుకోడానికి సమయంకోసం ఎదురుచూస్తూ కూర్చుంది.

ఈ లోపులో మరో విపత్తుకు దారి ఏర్పడింది. జానకికి వున్నట్టుండి కళ్ళు తిరగడం ఆరంభించాయి. కొన్ని వస్తు వులమీద అపేక్ష. మరి కొన్నిటిమీద అసహ్యమూ కలుగుతున్నది. వాంతులు కూడా అవుతున్నాయి.

రహస్యం కనిపెట్టేసింది రత్తమ్మ.

"నువ్వు తల్లివి కాబోతున్నావమ్మా" అంది పిజాన్ని బయటపెడుతూ.

జానకి గుండెలు దడదడలాడాయి. అంతలోనే ఆమెకేదో గుర్తొచ్చింది. ఆమె అంత బాధనీ చిరునవ్వుగా మార్చే సింది.

ఆ నవ్వును చూస్తూనే రత్తమ్మ కల వరపడింది. ఆ నవ్వులో చాలా వికృతాలు

[illegible] మిమ్మల్ని [illegible] నేను కూడా వుంటాగా. నమ్మెటపోటులా వెన్నాడుతూ అతను మరచిపోకుండా చూస్తాను. జ్ఞాపకం రప్పిస్తాను. భగవంతుడు రక్షిస్తే మీకు మంచిరోజులు రాకపోవు."

"రాజన్నా!"

"ఏమమ్మా.... నేను ఎక్కువ తక్కువగా ఏమన్నా మాట్లాడానా? చదువుకోని వాడిని, జ్ఞానంలేనివాడిని. తప్పుగా మాట్లాడివుంటే క్షమించండమ్మా" అంటూ ప్రాధేయపడ్డాడు రాజన్న.

ఇదే సమయమనుకుని రంగంలోకి దూకింది రత్తమ్మ.

"అవునండమ్మగోరూ....మీలో ఏది న్యాయమో నాకు తెలియదుగాని....మాలో అయితే కన్నెరకాన్ని తప్పించినోడే మొగుడు! మంగళసూత్రానిదేముందమ్మా. తెంపితే తెగిపోతుంది. ఇది అలా కాదమ్మా .... మనసు కలపినా, కలవకపోయినా మనువే ప్రధానం! రక్త సంబంధం వూరికే పోదు. ఎంతయినా, భుజంగంగారి రూపం మీ కడుపులో కదుల్తా వున్నదయ్యే!" అంటూ మొదలు పెట్టింది రత్తమ్మ.

జానకి అప్పట్లో చెవులు గట్టిగా మూసుకుంది గాని, రత్తమ్మ మాటల్లో నిజానిజాలు ఆమెలో తర్జనభర్జన అవుతూనే వున్నాయి.

జానకి పరిస్థితిని గమనించి రాత్రి బద్దయీ ఆమెను వంటరిగా విడిచి పెట్టేశారు.

భుజంగం తనని పెళ్లాడతాడా?

అసంభవం!

ఇలా ప్రశ్నించుకుని సమాధానం చెప్పుకుంటూనే — మళ్లీ. అలా ఆలోచించుకుంటున్నందుకు తనని తానే తిట్టుకున్నది జానకి. పిచ్చిగా నవ్వుకున్నది.

తను గర్భవతి అన్న విషయం తెలిసినప్పటినుంచి జానకికి బ్రతుకుమీద పూర్తిగా ఆశ చచ్చిపోయింది.

ఇక ఆలస్యం చెయ్యడానికి వీల్లేదు. ఆలస్యమైనకొద్దీ మిన్నువిరిగి మీద పడుతున్నది. పరిస్థితుల ప్రభావం ఆమెని నలిపి పిండి చేసేస్తున్నవి.

జానకి అలా ఆలోచిస్తూనే నిద్రలోకి వొరిగిపోయింది. ఆమె కళ్లుతెరచి చూసేసరికి ఇంట్లో ఏ అలికిడీ లేదు.

జానకి నిద్రపోతున్నది కదా అనే ధైర్యంతో రత్తమ్మ బజారుకు వెళ్లింది.

అదే సమయమనుకున్నది జానకి. అలాంటి అవకాశాన్ని కలిగించినందుకు దేవుడికి మొక్కుకున్నది

పరుగుమీద పరుగుతీసి నదిని చేరుకున్నది. నదిలో ఉధృతం యింకా తగ్గలేదు. పొంగులు వారుతూ ప్రవహిస్తూనే వున్నది.

వెనకా ముందూ చూడకుండా నదిలోకి దూకేసింది జానకి.

కాని, ఆమె మళ్లీ కళ్ళు తెరిచింది.

తెరచి చూసేసరికి ఎదురుగా భుజంగం ప్రత్యక్షమయ్యాడు.

కలా? నిజమా? అనుకున్నది.

అతను జానకిని చూసి అట్టహాసంగా నవ్వుతున్నాడు. అతని నవ్వు ఆమెని చిల్లుల పొడుస్తున్నది.

తనని భుజంగం రక్షించాడా? చచ్చిపోతున్న తనకి ప్రాణభిక్ష పెట్టాడా? తనమీద దయ తలిచాడా? అయితే అలా యెందుకు నవ్వుతున్నట్టు?

అనే క్షణంలో ఆమెకి రత్తమ్మ మాటలు జ్ఞాపకం వచ్చాయి.

"మంగళసూత్రాని దేముందమ్మా.... తెంపితే తెగిపోతుంది. ఇది అలా కాదమ్మా. మనసు కలిసినా, కలవక పోయినా మనువు ప్రధానం!—రక్త సంబంధం ఊరికే పోదు—భుజంగం గారి రూపం మీ కడుపులో కదులుతున్నదయ్యో."

నమ్మరాని పరిస్థితుల్లో జానకికి బ్రతుకుమీద రవంత ఆశ కలిగింది.

"మీవల్ల నా జీవితం అన్యాయమైపోయింది. నేనిప్పుడు వట్టి మనిషిని కూడా కాదు. కడుపులో మీ రూపం కదులుతున్నది. నా నూరేళ్ళ జీవితాన్ని కూల్చేస్తున్నది. మీరు కాదంటే నాకు చావే గతి. నన్ను బ్రతికించండి .... ప్రాణభిక్ష పెట్టండి" అన్నది అతని కాళ్ళమీద పడి.

మృత్యుదేవత తనని చూసి భయపడి పారిపోతున్నదన్న విషయం ఆ క్షణంలో మరచిపోయింది జానకి. రత్తమ్మ మాటలు ఆమెమీద బాగా పనిచేశాయి. భుజంగాన్ని చూస్తూ సర్వమూ మరచిపోయింది.

"అందం ఆడవాళ్ల సొత్తు. అనుభవించడం నా హక్కు. లోకం గొడ్డుపోలేదు. నిన్నే సొంతంగా వుంచుకోడానికి .... ఊళ్ళో సవాలక్షమంది ఆడవాళ్లని అనుభవిస్తాను. అందర్నీ పెళ్లాలుగా చేసుకుని వాళ్లని పోషించడానికి నేనేమీ శ్రీకృష్ణపరమాత్ముడిని కాను.... నువు గర్భవతివా? ఇంకా ఏదో ఆశ పడ్డాను. శుద్ధ దండగైపోయింది. ఎవరో ఆకతాయి అర్ధాంతరంగా ఆత్మహత్య చేసుకుంటున్నదనుకున్నాను గాని నువ్వనుకోలేదు. నువ్వే అనుకుంటే అసలు బయటికి తీసేవాడిని కాదు....పో అవతలకి" అంటూ కాలితో గెంటేశాడు భుజంగం.

జానకి అతన్ని విడిచిపెట్టలేదు. అతని కాళ్లు అలాగే పట్టుకుంది. అతను బలంగా ఊపినా బాధపడలేదు. అతన్ని ప్రార్థిస్తూనే వుంది బ్రతిమాలుకుంటూనే వుంది.

ఈ పీడని యెలా వదుల్చుకోవాలో తెలియక ఆమెని రెండు చేతుల్లోకీ పొదవుకుని విసిరిపారేశాడు.

రాతినేలమీద పడిన జానకి చావు పేపటి వరకు ఈ ప్రపంచాన్ని మరిచిపోయింది.

మళ్లీ ఆమె కళ్ళు తెరిచింది రాజయ్య ఇంట్లో!

ఈసారి జానకి మామూలు మనిషి కాలేకపోయింది. వెర్రిచూపులు చూస్తూ

యువ

ఏమేమో పిచ్చిపిచ్చిగా వాగుతూ వుండేది.

ఆమె అలా పేలుతూవుంటే రాజయ్యా, రత్తమ్మా జాలిపడుతూ వుండేవాళ్ళు.

రత్తమ్మ అసలు జానకిని విడిచి పెట్టడంలేదు. బలవంతంగా అన్నాహారాలు ముట్టచెపుతూ వుండేది.

రత్తమ్మ శుశ్రూషలో సేదదీరి ఎప్పుడయినా కాస్సేపు మామూలుగా మాట్లాడేది జానకి. మిగతా అప్పుడంతా ఆమె ధోరణి ఆమెది.

ఆమె పరిస్థితి చూసి రత్తమ్మ కళ్ల నీళ్ల పెట్టుకున్న రోజులుకూడా వున్నాయి.

జానకికి స్వస్థత చేకూరడానికి చాల రోజులు పట్టింది. దానికి కారణం రాజయ్య చేయించిన వైద్యమే. తాహతకు మించి వైద్యం చేయించాడు రాజయ్య

జానకి నెమ్మదిగా తన పనులు తను చేసుకోవడం మొదలుపెట్టింది. "ఇక ఫరవాలేదు" అని ధైర్యం తెచ్చుకుంది రత్తమ్మ.

భుజంగం మాట వినిపించినప్పుడు మాత్రం ఆవేశపడిపోతూ వుండేది జానకి. శివమెత్తినట్టుగా ఉద్రేకపడిపోతూ వుండేది. ఇది ఆమె కొత్తపైఖరి!

ఒకరోజున ఒక విచిత్రమైన సంఘటన జరిగింది.

రాజయ్య కొడుకు వీరిగాడు రత్తమ్మ కాఫీ తాగుతూవుంటే తడిక చాటునుంచి తొంగిచూస్తూ నిలబడ్డాడు. వాడికి గ్లాసు నిండా గెంజినీళ్లు పోసిచ్చింది రత్తమ్మ.

ఆ గ్లాసు అక్కడే పెట్టేసి వెళ్ళిపోయాడు వీరిగాడు. బహుశా కోపం వచ్చివుంటుంది.

రత్తమ్మకి ఈ వ్యవహారం నచ్చలేదు. వీరిగాడికోసం అంతా వెతికింది. ఎక్కడా కనిపించలేదు. చింతబరికె పుచ్చుకుని వాడిరాకకోసం ఎదురుచూస్తూ కూర్చుంది.

వాడు చాలా పొద్దుపోయాక వచ్చాడు. వచ్చీరాగానే జుట్టుపట్టుకుని వుతికేసింది రత్తమ్మ. వీపునిండా తట్లు తేలిపోయాయి. పశువుని బాదినట్టు బాదెయ్యసాగింది.

జానకి అడ్డుకోకపోతే వీరిగాడి చర్మం వూడిపోయి వుండేది.

"అంత చేటుకోపం పనికిరాద"ని మందలించింది జానకి రత్తమ్మని.

"మీకు తెలియదమ్మా ... వీడి తల్లి నన్ను పెట్టిన బాధల్లో యికో లెక్కా? జ్వరంతో తీసుకుని మూడురోజులు గంజి నీళ్లయినా తాగకుండా పడుంటే నాచేత నానా యెట్టిచాకిరీ చేయించేది"

"నీ సవతి నిన్నేదో కష్టాలు పెట్టిందని — అభం శుభం ఎరగని ఆ పిల్లవాడిని హింసిస్తావా! నేరమొకరిది శిక్ష ఒకరికీనా! ఇదెక్కడన్నా న్యాయంగా వుందా!" అనడిగింది జానకి.

"మీకు అలాగే అనిపిస్తుందమ్మా.... అది నన్ను ఎంతగా బాధపెట్టిందో మీకు తెలియదు. పుట్టడానికయితే మనిషి పుట్టక పుట్టిందిగాని... జంతువు. భుజంగం కన్నా కనాకష్టమైన మనిషి. జంతువు




కడుపున మనిషెలా పుడుతుందమ్మా.... ఎప్పటికయినా వీడూ అలాగే తగలడతాడు. అప్పుడు నాకు ఎలాగూ బాధలు తప్పవు .. ఈ లోపులో నా పగ తీర్చుకోనివ్వండి.''

ఆమె మాటలకి నవ్వొచ్చింది జానకికి.

''ఎప్పుడో వాడి తల్లి నిన్ను కష్టపెట్టింది. వెళ్ళిపోయింది. వీడు పెద్దవాడయ్యాక కష్టపెడతాడని ఇప్పుడు నువ్వు కసి తీర్చుకుంటున్నావా? బాగుంది. చాలా బాగుంది.''

అన్నీ తేలికగా అనగల్గిందే గాని జానకిలోకూడా ఒకవిధమైన సంచలనం రేగింది. కారణం, రత్తమ్మ తన సవతిని భుజంగంతో పోల్చడమే .... జంతువుకి జంతువే పుడుతుందని నొక్కి చెప్పడమే!

లోపలున్న పసిగుడ్డు ప్రభావమేనేమో—భుజంగాన్ని తలచుకుంటుంటే జానకికూడా మనిషిలా ప్రవర్తించలేకపోతున్నది.

రత్తమ్మ మాటలు, ఆమె చేతలు జానకిమీద బాగా పనిచేశాయి.

తన కడుపులో భుజంగం రక్తం కదులుతున్నది. తను చచ్చిపోకుండా బ్రతికేవుంటే ఆ రక్తం తనకి మాత్రం శత్రువు కాకూడదని నమ్మకమేమిటి?

అవును, తన కడుపులో వున్నవాడు తన శత్రువే. ముమ్మాటికీ శత్రువే.

శత్రువుని శత్రువుమీద పురికొల్పితే?

షేష్!

తన పగ చల్లారుతుంది....తన లక్ష్యం నెరవేరుతుంది.

"నాకుకూడా ఒక కొడుకు పుట్టిన ట్లయితే వాడినికూడా వీరిగాడిలాగే పెంచు తాను. దుర్మార్గుడుగా తయారుచేస్తాను. పచ్చిరక్తం తాగేవాడుగా పెంచుతాను. వాడు అలా పెరిగి పెద్దవాడైన తర్వాత భుజంగంమీదికి వుసిగొల్పుతాను. తండ్రీ-కొడుకూ; ఒకే రక్తం, ఒకే పశుత్వంతో కుమ్ములాడుకుంటుంటే సంతోషిస్తాను. నా పగ తీర్చుకుంటాను.... ఎప్పటికయినా తీర్చుకుంటాను."

ఈ మాటలు తనలోనే అనుకుంటు న్నాను అనుకున్నది జానకి. పైకే అనే సిందని ఆమెకి తెలియదు. ఆమె మాట లకి రాజయ్యా, రత్తమ్మా ఆశ్చర్య పోయారు.

ఆమె నిర్ణయం వాళ్ళకి ఒకవిధంగా నచ్చింది. ఆ దుర్మార్గుడికి అలాంటి శాస్తి జరిగవలసిందే అనుకున్నారు వాళ్ళిద్దరూ.

రత్తమ్మ ఇంకా కాపలా కాస్తుండడం చూసి నవ్వుకున్నది జానకి.

"నాకింక కాపలా అక్కరలేదు రత్తమ్మా.... ఇప్పుడు నేను చావను. చావ దల్చుకోలేదు. మృత్యుదేవతే స్వయంగా వచ్చి ఆహ్వానించినా నేను పోదల్చుకో లేదు. నాది కాటికి ప్రాణం. అలా చచ్చి పోతానని నువ్వేం బెంగపెట్టుకోకు. నాకు బ్రతుకుమీద చాలా ఆశ కల్గింది. నీ ధర్మమా అని. ఇప్పుడు నాకు చావంటే భయం వేస్తున్నది. బ్రతుకుమీద తీపి కల్గుతున్నది. నేను కారణజన్మురాలి నని పిస్తున్నది. లేకపోతే ఏమిటి? ఇంతింతటి కష్టాల నోర్చుకుంటూ మృత్యుముఖానికి వెళ్ళికూడా మళ్ళీ మళ్ళీ బ్రతకడమేమిటి? నేను బ్రతికి సాధించవలసినది చాలా వుంది. నేను జీవించి చూడవలసినది ఇంకా ఎంతో వుంది. అందుకే నన్ను భగవంతుడు రక్షించాడు. వరసగా రక్షి స్తున్నాడు. నువ్వు నా గురించి యింకేమీ బాధపడకు. నా బ్రతుకు గురించి నేను ఆలోచించుకుంటాను మీ దయ వల్ల అలాంటి శక్తి నాలో కల్గింది నువ్వు నీ పనిపాట్లు చూసుకో. నా గురించి ఇంక ఏమీ పట్టించుకోవద్దు" అన్నది జానకి ఎంతో ఆవేశంగా స్థిరనిశ్చయ తో

మొదట్లో ఆమె ధోరణి ట్టి ఆమెకి పూర్తిగా పిచ్చెక్కిందేమో అనుకున్నది రత్తమ్మ. జానకి కంఠంలోని దృఢ త్వమూ, ఆమె సంకల్పంలోని స్థిర త్వమూ జానకి పిచ్చిగా మాట్లాడడం లేదనీ, మనసులోనుంచి మాట్లాడుతున్న దనీ గ్రహించడానికి ఆట్టే సేపు పట్టలేదు.

జానకి వజ్ర సంకల్పానికి ఆ భార్యా భర్తలిద్దరూ ఆశ్చర్యంతోపాటు ఆనం దాన్నికూడా పొందారు.

ఇక, జానకి గురించి భయపడవలసిన పనిలేదు. ఆమె దారి ఆమె చూసుకో గలదు అని సంతోషించారు

ఆ తర్వాత, జానకికి యెనలేని ఉత్సాహమూ వచ్చింది తండ్రి త్యాగము గాని, భర్త మరణంగాని, తల్లి చావుగాని,

తన దురదృష్టముగాని ఆమెకి జ్ఞాపకం రావడంలేదు. పూర్తిగా మరచిపోయింది. మరచిపోయి భవిష్యత్తులో ఆమె సాధించ గల మహత్కార్యం గురించి కలలు కనడం ప్రారంభించింది.

"భుజంగం. నీ పాపం బద్దలయ్యే రోజు వస్తుంది. ఆనాడు కంసుడు చిన్ని కృష్ణుడి చేతిలో చచ్చినట్టుగా చస్తావ్.... ఆ చావు చూసి నేను పండగ చేసు కుంటాను. అప్పటివరకు ఆ దృశ్యం కళ్లారా చూసేవరకూ నేను బ్రతికే వుంటాను" అనుకున్నది గట్టి విశ్వ యంతో

అనుకున్నది సాధించగల శక్తి ఆమెకి వున్నది. పరిస్థితులు అనుకూలించాలే గాని ఆమె ప్రతిజ్ఞ నెరవేర్చుకుంటుంది. తప్పకుండా నెరవేర్చుకుంటుంది.

జానకికి అలాంటి బుద్ధి పుట్టించి నందుకు దేవుడికి నమస్కారాలు చేశాడు రాజయ్య.

ఉన్నట్టుండి ఒకరోజున జానకి రాజ య్యని పిలిచి చెప్పింది—

"రాజన్నా .... నన్ను కూర్చోబెట్టి సకల సౌకర్యాలన్నీ సమకూర్చుతూ పోషిస్తున్నారు. ఎన్నాళ్ళని ఇలా కూర్చుని తినను. మీకు బరువై — చాలీచాలని జీతంతో అవస్థలుపడే మిమ్మల్ని ఇబ్బంది పెట్టడం నాకు మనస్కరించడం లేదు. ఇప్పటికే మీకు ఎంతో ఋణపడివున్నాను. నాకు సెలవిప్పించండి నేను వెళ్ళి పోతాను."

రాజయ్య జానకి మాటలకి చలించి పోయాడు. ఆమె తమలో ఒకరుగా ఇన్నాళ్ళూ కలిసిపోయింది. ఇప్పుడు వెళ్లిపోతాననటుంటే బాధగా వుంది.

"అలా అనకమ్మా .... మీరు నాకు బరువేమిటి? నా చెల్లెలు వున్నట్టయితే— దానికి మీలాంటి పరిస్థితి కలిగినట్టయితే— దానిని మాత్రం నేను పోషించనూ?" అన్నాడు ఇంక ఏమీ అనలేక రాజయ్య.

"నీ మనసు నాకు తెలుసు రాజయ్యా. నువ్వూ, రత్తమ్మా మనుషులు కారు. నా పాలిట దేవతలు. మీరే లేకపోతే నేను ఎలా వుండేదాన్నో. ఏమైపోయి వుండే దాన్నో? మీ మేలు ఎప్పుడూ మరచి పోలేను నేను చచ్చిపోతానని మాత్రం మీరు ఊహించకండి. నేను బ్రతికే వుంటాను. నా ఆశయం తీరేదాకా బ్రతికే వుంటాను ...నన్ను వెళ్లనివ్వండి."

"ఎక్కడికి వెళ్తారమ్మా?"

"ఎక్కడికి వెళ్తున్నానో? నాకే తెలి యదు. ఇక్కడనుంచి వెళ్లిపోవడం మాత్రం ఖాయం. ఈ ప్రదేశాలూ, ఈ వాతావరణం, ఈ మనుషులూ నాకు మాటి మాటికీ పాతజ్ఞాపకాలని కెలకుతున్నారు. ఇలా అయితే నా ధ్యేయాన్ని నేను నెర వేర్చుకోలేను ఈ ప్రదేశానికి దూరంగా, ఈ వాతావరణానికి దూరంగా, ఈ మను షులకి దూరంగా—సుదూరంగా వెళ్లిపోవా లనిపిస్తున్నది. అక్కడ కొత్త జీవితాన్ని

ఆరంభించాలనిపిస్తున్నది. నాకు అడ్డు చెప్పకండి. నన్నూ, నా పరిస్థితినీ అర్థం చేసుకుని నా దారినుంచి తప్పుకోండి" అన్నది జానకి కన్నీళ్ళతో.

చాలరోజులు తర్వాత ఆమె మళ్ళీ కన్నీళ్లు పెట్టింది. ఆ దంపతులకి దూరమై పోతున్నాననే బాధ చొప్పునే ఆ కన్నీళ్ళు రాలుతున్నాయని వాళ్ళకీ తెలుసు. వాళ్ళ కళ్లుకూడా చెమ్మగిల్లాయి.

"మీ యిష్టమమ్మా.... మిమ్మల్ని అడ్డు పెట్టడానికి మేమెంతవాళ్ళం. మాకింతే ప్రాప్తం అనుకుంటాము" అన్నాడు రాజయ్య.

ఊరి పొలిమేరలదాకా ఆమెని సాగనంపారు రాజయ్యా రత్తమ్మా.

వాళ్ల ఆత్మీయతకి దూరమైపోతున్నాననే అని అమితంగా బాధపడిపోయింది జానకి.

దూరంగా వీరిగాడు కనిపించాడు. వీరిగాడు వీరిగాడులా కనిపించలేదు. జానకికి కొడుకులా అనిపించాడు. బుసలు కొడుతున్న పాములా కనిపించాడు.

వెంటనే జానకిలో ప్రతీకార వాంఛ తలెత్తింది. ఒక్కసారిగా గంభీరమైపోయింది. ఆమెలో విచార రేఖలు అక్కడికక్కడే మట్టుమాయమైపోయాయి. తెలియని గమ్యస్థానాన్ని వెతుక్కుంటూ నడక సాగించింది.

ఆమె కనుచూపుమేర దాటిపోయే వరకు ఆగి, ఆ తర్వాత ఇంటిముఖం పట్టారు రాజయ్యా, రత్తమ్మా.

ఎక్కడికో ఒక చోటికి వెళ్ళిపోవడం ప్రధానం అనుకున్నది గాని, ఎక్కడికి వెళ్ళాలో? ఏం చెయ్యాలో? తెలియదు జానకికి. ధైర్యంగా బయలుదేరిపోయింది. ఆ ధైర్యమే ఆమెని నగరం వరకూ నడిపించింది.


రెండు జతల బంగారు గాజులూ— ఒక చిన్న గుడ్డసంచీ అందులో రాజయ్య బలవంతంగా ఇచ్చిన పాతిక రూపాయలూ, నిండు యవ్వనమూ— దేవుడిచ్చిన అందమూ తప్పితే ఆమెదగ్గర మరి ఏ ఇతరమైన ఆస్థి లేదు.

వాటితోనే జీవితాన్ని సాగించాలి. బ్రతుకును వెతుక్కోవాలి. గమ్యాన్ని చేరుకోవాలి. లక్ష్యాన్ని సాధించుకోవాలి.

పరుల కంటపడకుండా బంగారు గాజుల్నీ, సంచినీ, డబ్బునీ పదిల పరచుకోగలదు. పరువాన్నీ అందాన్నీ ఎక్కడ దాచుకో గల్గుతుంది?

అల్లరిమూక ఆమె వంటరిదని కని పెట్టడానికి ఆట్టే సమయం పట్టలేదు. వెంటాడటం మొదలు పెట్టారు. మొదట్లో జానకి గమనించలేకపోయింది గాని ఆ తర్వాత తర్వాత తను ఏపరిస్థితిలో వున్నదీ గమనించుకున్నది. ఎలాంటి ఆపదల్ని ఎదుర్కోడానికి సిద్ధంకావలసిందీ తెలుసుకున్నది.

తన లక్ష్యసాధనకు ఇవన్నీ చిన్న చిన్న అవాంతరాలు. అవాంతరాలు అంత



జటిల మైనవిగా తోచలేదు ఆమెకు.

అకాలంగా — ఆకాశం మేఘావృత మైంది. నెమ్మదిగా దిక్కులు మూసుకుపో జొచ్చాయి. అప్పుడే సన్నగా తుప్పర కూడా ఆరంభ మయింది. పెద్దగా వర్షం ముంచుకు వచ్చే సూచనలు కనపడు తున్నాయి.

జానకి అడుగులు వేగాన్ని పుంజు కున్నాయి. ఈ సమయంలో తను తడి చిందీ అంటే మరీకష్టం. సంచిలో వున్న ఒక్కచీరా ఆమెని ఆదుకోగలదు గాని— తద్వారా కాలయాపన కావడం ఆమెకి ఇష్టంలేదు

ఆమె వెనకాల వెన్నాడే మనుషుల సంఖ్య అంతకంతకి ఎక్కువయి పోతున్నది.

ఈ పరిస్థితిలో ఎక్కడయినా కాస్త రక్షణ కల్పించగల చోటు చూసు కోవడమే మంచిది అనిపించింది.

వర్షం జల్లు పడడంతో ఆమె చుట్టూ పరిశీలించి చూసి—పక్కనే ఒక పెద్ద బిల్డింగులోకి వెళ్లాలనుకున్నది. గేటు తీసుకుని పరుగెత్తుకెళ్లి వరండాలో నిల బడింది. ముఖం తుడుచుకుంటుండగా అక్కడ చాలమంది స్త్రీల మాటలు విని పించాయి. అటు చూసింది. నిజమే! అక్కడ చాలమంది నిలబడి వున్నారు.

వీళ్ళంతా వర్షాన్నుంచి తప్పించుకో డానికి వచ్చి చేరినవాళ్ళనా? కాదు! అలా కనిపించడంలేదు. మరి?

కాస్సేపట్లో ఒకతను వచ్చి "మీరంతా లోపలికి వచ్చి కూర్చోండమ్మా.... అయ్య గారు ఇప్పుడే వస్తారు...." అన్నాడు

అక్కడున్న వాళ్ళంతా బిలబిల లాడుతూ లోపలికి వెళ్లిపోయారు జానకి వాళ్ళతోపాటు వెళ్ళడానికి సాహసించలేక పోయింది. బిక్కుబిక్కుమంటూ అక్కడే నిలబడిపోయింది.

''రండమ్మా లోపలికి రండి....''
అంటూ అతను ఆమె కూడా లోపలికి పిలిచేసరికి లోపలికి వెళ్ళక తప్పలేదు.

అతను అంతలోనే అక్కడ కూర్చోమని చెప్పాడు. బహుశా ఆ యింటి నౌకరై వుంటాడు.

ఆనౌక హాలు. చాలా విశాలంగా వుంది. చాలా సంపన్నుల ఇల్లుగా చూసీ చూడ్డంతోనే తెలుస్తోంది. సోఫాలు అలంకరణలు అన్నీ నూతనమైనవీ విశిష్టమైనవీ. నేలంతా కూడా పచ్చని తివాచీ పరిచి వుంది. ఫర్నిచరంతా పాలిష్ చేసి నిగనిగలాడుతూ వుంది. హాలంతా ఎంతో శోభాయమానంగా వుంది.

ఆశ్చర్యపడుతూ జానకి కూడా అందరితోపాటూ సోఫాలో కూర్చున్నది.

నౌకరువచ్చి అందరికీ కాఫీలు ఇచ్చాడు. జానకి కాస్త తెరపిన పడింది.

ఆమె కాఫీ చప్పరిస్తూ వుండగా మిగతా వాళ్ళ కళ్ళన్నీ ఆమెమీదనే వున్నాయి. వాళ్ళ చూపులన్నీ ఆమెమీదనే వాలాయి. తర్వాత కళ్ళు కళ్ళూ కలుసుకుని మూగ సంజ్ఞలు చేసుకున్నాయి.
జానకి తెలుసుకున్నది ఏమిటంటే— వాళ్ళంతా ఆయింటికి ఒక ఇంటర్వ్యూకి వచ్చారు. ఉద్యోగంకోసం ఇదివరకే అప్లికేషన్లు పెట్టి వున్నారు. అందరూ బాగా చదువున్నవాళ్ళూ—అనుభవమున్న వాళ్ళుగా కనిపిస్తున్నారు.

తను ఎందుకు పనికి వస్తుంది?— అనుకున్నది జానకి. అప్లికేషను పెట్టకుండా, ఉద్యోగానికి పిలవకుండా వచ్చింది తను. ఇక్కడ ఏం అవమానాల పాలు కావాలోనని భయపడింది.

ఇంతకీ ఉద్యోగం ఏమిటో, ఎవర్నయినా అడిగితే—చెప్పి వుండేవాళ్ళు. అడగడానికి మనస్కరించలేదు సరిగా. తను ఏమీ తెలియకుండా వచ్చిందనీ అందరికీ స్పష్టమైపోతుంది. అందుకే మాట్లాడకుండా వూరుకున్నది.

ఏం జరిగితే అదే జరుగుతుందని అందరితోపాటు తనూ యెదురుచూడ సాగింది.

ఒక్కసారిగా అందరి మాటలూ ఆగిపోయాయి. హాలంతా నిశ్శబ్దమైపోయింది. అందరి కళ్ళూ మేడమీదకి ప్రసరించాయి. జానకి కూడా అటు చూసింది.

అక్కడ పైన, కుర్చీలో కూర్చున ఒక ఆకారం కనిపించింది. మనిషి చాలా హుందాగా వున్నాడు. ముఖంలో ప్రసన్నత, కళ్ళల్లో ఏదో దిగులు మనిషిని చూడగానే కనిపెట్టి వెయ్యొచ్చు.

అతను కుర్చీలో కూర్చునే అటూ ఇటూ కదుల్తున్నాడు. ఇదేమిటి?

దీని అర్థం ఏమిటి?

జానకి గుండెలు దడదడలాడాయి.

అతనికి కాళ్ళు లేవా?

అన్నీ వున్నాయి. కాని, ఏం లాభం? అతనికి అందరిలా తిరిగే అవకాశంలేదు.

అతనిమీద జాలి ముంచుకొచ్చింది జానకికి అప్రయత్నంగా కళ్ళల్లో నీళ్ళు మళ్ళు తిరిగాయి.

అతను అందరినీ పరిశీలనగా చూస్తు న్నాడు పై నించే. చూస్తూ జానకి దగ్గరికి వచ్చిన అతని చూపులు అలాగే నిలిచి పోయాయి.

రెప్పలు వెయ్యకుండా చూసే అతని చూపును తప్పించుకోలేక పోయింది జానకి. ఆ చూపులకి తట్టుకోలేకపోయింది నేరం చేసినవాడిలా కళ్ళు క్రిందికి వాల్చేసు కున్నది.

ఆమె తలయెత్తి చూసేసరికి అతను ఆ స్థానంలో లేడు. ఆమెని చూసిన వెంటనే వీల్‌ఛైర్ గిర్రున వెనుతిరిగి గదిలోకి వెళ్ళిపోయిందని ఆమెకి తెలి యదు!

నిమిషాలు గంటల్లా గడుస్తున్నాయి.

కొంతసేపయ్యాక నౌకరు వాళ్ళదగ్గరికి వచ్చాడు. వచ్చి అందర్నీ పరీక్షగా చూడ్డం మొదలుపెట్టాడు. అతనలా చూస్తుంటే— అంతా వేళాకోళంగా పకపకలాడ్డం మొదలుపెట్టారు. జానకి భయపడింది.

అప్లికేషను పెట్టకుండా ఉద్యోగం కోసం వచ్చినందుకు అతనికి కోపం వచ్చి వుంటుంది. అందుకే తనని అలా చూశాడు. లేకపోతే ఆ చూపులకి అర్థం ఏమిటి? అనుకున్నది జానకి.

ఏ అవమానాలపాలూ కాకుండా ముందు గానే యిక్కడినుంచి జారుకోవడం ఉత్తమం అనిపించింది. నెంబ బల పుచ్చుకుని వెనక్కి వెళ్ళిపోవాలని నిశ్చ యించుకుంది.

నౌకరు వచ్చి ఆమెకి సరిగ్గా ఎదురుగా నిలబడ్డాడు.

"అమ్మా .... మిమ్మల్ని అయ్యగారు రమ్మంటున్నారు" అన్నాడు.

జానకి గుండెలు వేగం హెచ్చింది. వళ్ళంతా చెమటలు పట్టేసింది. కాని, అంతలోనే తమాయించుకున్నది. నౌకరు ఆమెని పిలిచిన పిలుపులో సౌమ్యత వుంది. గౌరవం ఉంది. ఆ అయ్యగారికి తనమీద కోపంగావుంటే అలా యెందుకు సంబోధిస్తాడు? మెడపట్టి గెంటేస్తాడు గాని? అనుకుని ధైర్యం తెచ్చుకుంది.

"రండమ్మా...." అన్నాడు అతను.

మౌనంగా అతనివెంట నడకసాగించి మేడమెట్లెక్కి ఆ గదికి వచ్చింది ఆమె.

జానకి వచ్చేసరికి అయ్యగారు వెను తిరిగి వున్నారు. జానకి వచ్చిన సవ్వడి వినిపించి గిరుక్కున ఆమెవైపు తిరిగారు

దగ్గరగావున్న ఆమెనే పరిశీలనగ చూడసాగారు. రెప్పలు వెయ్యకుండ చూడసాగారు

వెంటనే ఏదో పలకరించబోయారు గాని ఆ పలకరింపు గొంతుకు అడ్డుబ గుటకలు మింగేశారు!

"నేను అప్లికేషను పెట్టుకోలేదు అసలు ఉద్యోగంకోసమని రాలేదు క్షమించండి. బయట వర్షం

ఫుంటేవా."

జానకి మాటలకి అతనిలో కలవరం తగ్గిపోయింది. మామూలుగా అయిపోయాడు.

"అయితే ఉద్యోగం అక్కరలేదా?"

"ఉద్యోగమా?"

"అవును."

"కావాలి .... కావాలి ...." అన్నది తడబడుతూ.

ఆమె ప్రవర్తనకి అతను నవ్వుకున్నాడు.

"ఏం ఉద్యోగమని అడగవేం?"

"ఏ ఉద్యోగమైనా సరే బాబుగారూ... ఏ ఉద్యోగమైనా చేస్తాను .... నా కింత రక్షణ కల్పించండి .... మీ మేలు నా జన్మలో మరచిపోలేను...."

ఉద్యోగం దొరుకుతుందన్న నమ్మకమో, అతని మాటల్లోని వాత్సల్యమో, తెలియదుగాని—ఆ మాత్రం పలకరింపుకే వెక్కి వెక్కి రైపోతూ సమాధానం ఇచ్చింది. ఆమె కళ్లు నీళ్ళతో నిండి తళతళలాడాయి.

"అయితే ఇవ్వాళే ఉద్యోగంలో చేరు."

"నిజమా?"

"అక్షరాలా."

అంత వెంటనే ఉద్యోగం లభించడం జానకిని అమితంగా ఆశ్చర్యపరచింది.... నమ్మ శక్యం కాకుండా—

"బాబుగారూ .... ఏం ఉద్యోగమో, ఏమిటో తెలియదు. నేను హైస్కూలు వరకే చదువుకున్నాను" అన్నది తన అర్హతల్ని తక్కువగా అంచనా వేసుకుని.

"ఫరవాలేదు నన్ను సంరక్షించడానికి ఆమాత్రం అర్హతలు చాలు. ఐతే ఒక కండిషన్...వంటరివాళ్ళయి ఉండాలి. కాని, ఆ కండిషన్ నీకు వర్తించదు. నీ యిష్టమొచ్చినట్టు వుండొచ్చు. సకుటుంబంగా ఇక్కడే వుండొచ్చు."

"బాబుగారూ? నేను వంటరిదాన్నే బాబూ....నాకు యెవరూ లేరు."

తల దించుకుని కన్నీళ్లు పెట్టుకుంటూ చెప్పింది జానకి. ఒక్కక్షణం మౌనంగా వున్నాడు అతను.


"మరి నీ భర్త?"

చటాలున తల ఎత్తింది జానకి.

"బాబుగారూ...ఆ విషయాలేమీ నన్ను అడక్కండి. నేను చెప్పలేను ఇప్పుడే కాదు. ఎప్పుడూ అడగవద్దు. అవన్నీ మీకు అవసరమైన పక్షంలో, క్షమించండి—ఈ ఉద్యోగానికి నేను అర్హురాలిని కాదు. నా దారి నన్ను చూసుకోనివ్వండి. సెలవు" అంటూ బయలుదేరబోయింది జానకి.

"జానకి" అని పిలిచా డతను.

ఎలా వెనుతిరిగింది అలాగే నిలబడిపోయింది జానకి. ఆ పిలుపు ఆమె కాళ్ళకి సంకెళ్లు వేసింది. స్థాణువులా నిలబడిపోయింది. కొంతసేపటివరకు ఆమెలో చైతన్యంలేదు.




బొమ్మలా, నెమ్మదిగా ఆమె వెనుతిరిగి చూసింది.

అతని ముఖంలో తడబాటు ఆమె నెందుకో కలవరపెట్టింది.

"నా పేరు మీకు యెలా తెలుసు?"

"మా వీరన్న చెప్పాడు."

అతను ఆడింది అబద్ధమని చెప్పక చెబుతున్నది అతని ముఖం. ఏమైనా, ఆ విషయంలో అతన్ని వత్తిడి పెట్టడానికి ఆమెకే ఇష్టంలేదు.

"బాబుగారూ...మిమ్మల్ని చూస్తున్నా. మీ మాటలు వింటున్నా ఎక్కడో చూసినట్టుగా అనిపిస్తున్నది. మనిద్దరికీ యేదో పూర్వజన్మ అనుబంధం వుండివుండాలి లేకపోతే ఏమిటి యీ విచిత్రం? నన్ను బొమ్మన్నా. యీ యింటినుంచి వెళ్ళిపోలేను యిప్పుడు. మీ పిలుపే అందుకు కారణమై వుండొచ్చు. నాకూ ఈ ఇంటికీ ఏదో పూర్వజన్మ సంబంధం వున్నట్టుగా అనిపిస్తుంది. బాబుగారూ....నేను చాలా దురదృష్టవంతురాలిని. నేను పడిన అగచాట్లు లోకంలో ఏ స్త్రీకూడా పడివుండదు. అయినా నిబ్బరంగా బ్రతకగల్గుతున్నాను. ఒక లక్ష్యాన్ని నెరవేర్చుకోవడంకోసం బ్రతకగల్గుతున్నాను. అది, మీ నీడలో నెరవేరితే నాకు అది ఎంతో అదృష్టంగా భావించుకుంటాను నా గతచరిత్రగురించి మీరు నన్ను ఎప్పుడూ ప్రశ్నించకండి. మీకు మాత్రం ఎలాంటి కష్టమూ, నష్టమూ కలిగించకుండా ప్రవర్తిస్తాను. మిమ్మల్ని నొప్పించకుండా—సేవకురాలిగా, తల్లిగా నా కర్తవ్యాన్ని నెరవేరుస్తాను. నావల్ల

మీకు ఎలాంటి అపకీర్తి రాకుండా జాగ్రత్త పడతాను. నాకింత ఆశ్రయం ఇవ్వండి నన్ను మీ పంచన బ్రతకనివ్వండి. నేను గర్భవతిని. ఆ విషయంకూడా మనవి చేసుకుంటున్నాను .... ఆ తర్వాత మీ యిష్టం" అన్నది జానకి విచారంగా. తల భూమిలోకి వంచుతూ దింపేసి.

ఆ గదిలో కొద్దినిముషాలదాకా నిశ్శబ్దం రాజ్యం చేసింది. ఆ నిశ్శబ్దానికి అర్థం — తనకి అక్కడ స్థానం లేనట్లు ఊహించుకుంది జానకి. వెళ్ళిపోవడానికి సమకట్టింది.

"జానకీ!" అన్నాడాయన నిశ్చయం నిండిన కంఠంతో.

అతని పిలుపూ, ఆ పిలుపులో అతని స్వరమూ — అతని జాలిగొలిపే వాక్కులూ జానకిని ఆ యింట్లో కట్టిపడవేశాయి

* *

"బాబుగారూ .... ఇప్పుడు చెప్పండి. నాకొచ్చిన కష్టాలు సామాన్యమైనవేనంటారా అలాంటి దుస్తరమైన పరిస్థితుల్లో ఒక అసహాయురాలైన అబల ఏం చెయ్యగల్గుతుందంటారు? నేను తీసుకున్న నిర్ణయం మీకేమని అనిపిస్తున్నది? సబబుగా తోచడం లేదా ? భుజంగం కొడుకు ఫణి కాకపోతే పావురం అవుతుందా? ఆ పాముకి పాలుపోసి పెంచడం వివేకమైన పనేనంటారా....? ఇప్పుడు రాధ గతేంకావాలి? ఆమె జీవితమేంకావాలి? ...చెప్పండి బాబుగారూ.... చెప్పండి. మాట్లాడరేం....?"

అంత కథా .... విన్న పట్టాభిలో సంచలనం రేగింది. జానకిలో ఇలాంటి అగ్నిగుండం ఏదో భగ్గునమండుతున్నదని తెలుసు. కాని ఇంత ఘోరంగా వుంటుందని — దాని ఫలితం ఇంత దారుణంగా వుంటుందనీ వూహించలేక పోయాడు.

జానకి తీసుకున్న నిర్ణయం ఆమె బ్రతుక్కి ఆధారమైనదే కావొచ్చు కాని, అంత సంస్కారవంతమైనదిగా అనిపించదు. అంత తెలివైన జానకి అంత మూర్ఖంగా ఎలా ప్రవర్తించగల్గుతున్నదీ అని ఆశ్చర్యపోతున్నాడు.

ఆమె జీవితంలో బాగా దెబ్బతిని వుండవొచ్చు. అంతమాత్రంచేత లోకంలోని స్త్రీలని పావుచేసి పడవేసింది. ఆమె నిర్ణయం వల్ల ఎంతమంది అబలలు నిస్సారంగా బలైపోతారో వూహించుకోలేకపోయింది. తనకి జరిగిన పరాభవం ఆమెని దహించి వేస్తుండగా — పాపపుణ్య విచక్షణకి ఆమె మనసులో స్థానం లేకపోయింది — అదే అన్నాడు జానకితో —

జానకీ ... నువ్వెంత పొరపాటు చేశావు....? రత్తమ్మకి లోకం తెలియదు. చదువులేదు. సంస్కారంలేదు ఆమె మూర్ఖత్వంగా ప్రవర్తించింది అంటే అర్థంవుంది. కాని. నువ్వు అలాకాదు. అన్నీ తెలిసి వుండే నువ్వెందుకిలా తయారయ్యావు?

నువ్వు భుజంగం వల్ల భంగపడ్డావు. నీ కొడుకు భుజంగంలా తయారవ్వాలని— అంత కంటే హీనంగా ప్రవర్తించాలనీ ఆశించావు. దాని పరిణామాలు ఎలా వుంటాయో వూహించావా....?

ఫణి నీ కోరిక మేరకు ఎదగలేదు గాని, అలా ఎదిగేవుంటే— ఎంతమంది అమాయకురాళ్ళ జీవితాలు నాశనమై పోయేవో వూహించావా? నీలాంటి ఎంతమంది కన్యల బ్రతుకులు బుగ్గిపాలయ్యేవో గ్రహించావా? అన్యాయంగా నువ్వు చెడి పోయావు.. తక్కిన స్త్రీల నంతా చెడి పెయ్యాలని కంకణం కట్టుకున్నావా . ? ఎంత వివేకహీనురాలివి జానకీ ....?''

—పట్టాభి మాటలు జానకిని కదిలించి వేశాయి ఆమె హృదయాన్ని వేళ్ళతో సహా కదిలించి వేశాయి గజగజా వణికి పోయింది.

''బాబుగారూ ..!'' అన్నది రుద్ధ కంఠంతో.

'అప్పను జానకీ .... రాధ ఒకదాని తోనే సరిపెట్టాడుగాని ఫణి, నీ చెప్పు చేతల్లో పెరిగి వుంటే ఇంకా ఎంతమంది అనాధలుగా తయారయ్యేవారో ఒక్కసారి వూహించుకో....''

''ఇంక చెప్పకండి బాబుగారూ.... ఇంక చెప్పకండి. నాకు అర్థమైంది. నేను చేసిన మహాపాపమేమిటో అర్థమైంది. నాకు జరిగిన అన్యాయం నాకళ్లు కప్పేసింది. నాకళ్ళు మూసుకుపోయాయి. మూసుకుపోయిన కళ్ళకి లోకం కనిపించ లేదు. లోకంలోని నాలాంటి అబలలు ఇంకా చాలామంది వుంటారనే సంగతే జ్ఞాపకం రాలేదు. నేను చాలా పొరపాటు చేశాను .... మహాపరాధం చేశాను. నా పాపానికి నిష్కృతి లేదు. నేను అనాడే చచ్చిపోయి వుంటే బాగుండేది....ప్రతికి లోకానికి హాని తలపెట్టేకంటే చచ్చిపోయి వుంటేనే బాగుండేది....'' అంటూ జానకి ఆవేదనని ఎలా అదుపులో పెట్టుకోవాలో తెలియక గోడకేసి తల బాదుకోవటం ఆరంభించింది.

పట్టాభి ఆ దృశ్యాన్ని చూడలేక పోయాడు. చూసి భరించలేక పోయాడు వీల్ చైర్ ని దగ్గరకి నడిపించి ఆమె తలని చేతుల్లోకి తీసుకున్నాడు. ఆమె నొసటి మీద పట్టాభి కన్నీటి బొట్లు రాలాయి. దానితో ఆమె పాపం క్షాళనం అయిపోయి నట్టుగా భావించింది. అతని మోకాళ్ళు పట్టుకుని విలపించింది.

జానకీ....ఇప్పటికయినా నిజం తెల్సుకున్నావు. నీలో మార్పు తెచ్చుకున్నావు. చేసిన తప్పు ఏమిటో అర్థం చేసుకున్నావు. అంతేచాలు. ఇప్పుడు మించిపోయిందేమీ లేదు. ఫణిని నీ కొడుగ్గా స్వీకరించు. తల్లిగా ఆదరించు అతని ఆవేదనకి అడ్డు కట్ట వెయ్యి. సుఖంగా వుండు నేను కోరేది అదే....''

''బాబుగారూ....ఫణి నన్ను క్షమిస్తాడంటావా....? లేదు. క్షమించడు. ఫణే

కాదు. భగవంతుడుకూడా నన్ను క్షమించడు." అంటూ జానకి నిరాశగా జవాబిచ్చింది.

"లేదు జానకీ....! అతన్ని క్షమించగలిగే శక్తి నీకు వుండాలే గాని....నిన్ను నెత్తిమీద పెట్టుకుని పూజించే లక్షణాలు అతనిలో వున్నాయి. చూడు....ఇప్పుడే మనిషిని పంపించి అతను ఎక్కడున్నా రప్పిస్తాను...." అంటూ, జానకిలోని మార్పుకి ఆనంద పరవశుడై పోయాడు పట్టాభి.

• •

గ్లాసుల గలగలల్లో, మత్తయిన వాసనల్లో ఫణి ఆలోచనలు సాగిపోతున్నాయి.... అడ్డూ అదుపూ లేకుండా గ్లాసులు ఖాళీచేస్తూ మెదడును పదునెక్కిస్తున్నాడు. "పదునెక్కిస్తున్నాను" అని అతను అనుకుంటున్నాడేగాని....మెదడు రానురాను మొద్దుబారి పోతున్నది అన్న విషయం అతనికి తెలియదు

రంగు రంగుల గ్లాసులు, రంగు రంగుల ద్రవాలు, రంగు రంగు ఆలోచనలూ....

రాధ మాటలు అతని బుర్రని వేడెక్కించేస్తున్నాయి. వేడెక్కేకొద్దీ మత్తు పదార్థంతో చల్లబరుస్తున్నాడు ఫణి.

తల్లి చరిత్ర ఒక మిస్టరీ, తండ్రి కథ ఒక మిస్టరీ....అడిగితే చెప్పేవాడు లేడు, చెబితే వినేవాడు లేడు. పట్టాభి వుండబట్టి గాని, బ్రతుకుమీద ఆశ ఎప్పుడో చచ్చిపోయి వుండేది.

ఎవరీ పట్టాభి? తల్లితో ఏమిటీ సంబంధం? తనని ఎందుకిలా మనిషిగా చెయ్యాలనుకున్నాడు? తల్లి ఎందుకు చెడిపెయ్యాలనుకుంటున్నది? తన జీవితం ఎందుకిలా వ్యర్థంగా తయారయింది?

అంతులేని ప్రశ్నలు అతనిలో గింగిరాలు కొడుతున్నాయి సుడిగుండాలు తిరుగుతున్నాయి. అన్నీ ప్రశ్నలే.... అన్నీ సమస్యలే....ఒక్కదానికీ జవాబు లేదు. ఒక్కటీ పరిష్కారంకాదు.

తల్లి గురించి తెలుసుకుందామనీ, మిస్టరీని విడగొడదామని అతను చాలా సార్లు ప్రశ్నించాడు. కాని, అతని ప్రయత్నం ఏదీ సత్ఫలితాన్ని ఇవ్వలేదు.

తల్లి లేని సమయంలో ఒక రోజున ఆమె పూజామందిరంలోకి వెళ్ళాడు దొంగతనంగా. అక్కడ ఏ దేవుడూ దేవతా కనిపించలేదు. ఒక పెట్టెలో వుంచిన సైనికుడి యూనిఫారమ్ తప్పితే....! చూసి ఎంతో ఆశ్చర్యపోయాడు.

యుద్ధంలో తండ్రి చనిపోయి వుంటాడు అనుకున్నాడు. కాని, తల్లి భర్తలేనిదానిగా కనిపించడంలేదు. ఆమె నిండు ముత్తయిదువులా వుంటున్నది. ఇది ఎలా సాధ్యం....?

చనువు తీసుకుని పట్టాభితో అనేక సార్లు ప్రస్తావించాడు ఈ విషయాన్ని. పట్టాభి మవునం — సమాధానం చెప్ప




లేక పోవడంతో అతని అసహాయత— ఫణి అనుమానాన్ని మరింత రెట్టింపు చేసేది.

ఏదన్నా కొద్దిపాటి రహస్యం తెలిసినా—తల్లికి తను చేసిన అధర్మమేమిటో గ్రహించుకుని వుండేవాడు.... తల్లి తనని హింసిస్తున్నది, పక్కదారిన నడిపిస్తున్నదీ అంతే విష్కారణమై వుండదని అతనికీ తెలుసు. కాని, కారణమేమిటి? అసలు రహస్య మేమిటి? ఇది శేష ప్రశ్న! తన భవిష్యత్తుతో ముడి వేయ బడిన ఈ ప్రశ్నకు సమాధానం రాదు. తన బ్రతుక్కి జీవంలేదు.

ఇప్పుడు రాధ జీవితం ఏం కావాలి? తల్లి అంతవన సురక్షితంగా వుంటుందని అనుకున్నాడేగాని—ఆమె సాన్నిధ్యంలో తను లేని ఆ రక్షణ ఒక రక్షణ యేనా?

తనకి ఇంట్లో ప్రవేశార్హత లేదు తల్లి ఘోరంగా ఒట్టు పెట్టేసు కుంది. పోనీ, రాధని తనతో తీసుకు వెళ్లాలన్నా ఎక్కడికి వెళ్ళడం? ఏం చెయ్యడం....?

ఏమీ తోచక ఆ బార్‌లో దూరాడు ఫణి. ఆ బార్‌లోకి రావడం అదే మొదటిసారి. అదే చివరిసారి కూడా కావాలని అతని కోరిక.

ఆలోచనలకి తట్టుకోలేక, ఆవేదనని భరించలేక ఖైదయిన ఆబార్‌కి రావలసి వచ్చింది

అంటే ఇప్పుడు తను తల్లి కోరికని తీరుస్తున్నాడన్న మాట! దేవుడులాంటి పట్టాభిగారు చూపిన మార్గానికి స్వస్తి చెప్పి తల్లి కోరిక తీరుస్తున్నాడన్న మాట ...అచ్చం. ఆ తల్లి కొడుకు అని పించుకుంటున్నాడన్న మాట ...!

తనలో పతనావస్థ ఆరంభమైందని చెప్పడానికి వేరే దృష్టాంతం ఏం కావాలి? ఇది చాలదా?

'భేష్ ఫణీ .... ఈ రోజుకు నువ్వు సుపుత్రుడ వనిపించుకున్నావ్.'

వెన్ను తట్టుకుని తనకు తానుగా అభినందించుకున్నాడు ఫణి

నెమ్మదిగా అనుకుంటే బాగానే వుండును. అలవాటు లేని మత్తులో— గాలిలో తేలిపోతూ గట్టిగానే అనేశాడు. బిగ్గరగానే అనేశాడు. అత నన్నమాటలు హాల్లో ఉన్నవాళ్ళంతా విన్నారు. విని కిలకిలమన్నారు. ఆ కిలకిలలకి గ్లాసుల గలగలలకీ అట్టే తేడా కనిపించలేదు ఫణికి.

కిలకిలలు ఎక్కడనుంచో రాలేదు. అతని కళ్లెదుటనుంచే వచ్చాయి

స్పాట్ లైట్ ఫోకస్ కాగానే ఫణి ఎదురుగా 'లోలిటా' నిలబడి వుంది. అర్ధ నగ్నంగా విన్యాసంచేస్తూ నిలబడివుంది.

ఆ బార్ క్లబ్‌లో లోలిటా నర్తకి. లోలిటా పేరుచెబితే పోయిన యౌవనం తిరిగొస్తు దని ముగవాళ్ళలో నానుడి.

ఆ నానుడిని యదార్థంచేస్తూ నిలబడి వుంది లోలిటా. మిస్ లోలిటా

ఆమె విన్యాసాలకి తగినట్టుగా పాశ్చాత్య సంగీతమూ—ఆ సంగీతానికి తగినట్లుగా ఆమె అభినయమూ సాగి పోతున్నాది

జనం కళ్లన్నీ ఆమెమీదనే వున్నాయి. ఆమె పొంగుల్నీ వంకల్నీ చూసి గుటకలు మింగుతున్నారు. ఆమెని తాకితే జన్మ ధన్యమై పోయింది అనుకుంటున్నారు. ఆమె కౌగిలి చిక్కితే జన్మ పావనమై పోయింది అనుకుంటున్నారు.

మధువూ—మదవతి. మదవతీ—మధువు. మార్చిమార్చి చూసుకుంటున్నారు. చూసి చూసి వేడెక్కిపోతున్నారు

నెమ్మదినెమ్మదిగా లోలిటా ఉడుపుల్ని విడిచేస్తున్నది. జనాన్ని కైపులో ముంచేస్తున్నది. వేడివేడి నిట్టూర్పులతో వాతావరణమంతా వేడెక్కిపోతున్నది. ఎయిర్ కండిషన్ ఎయిర్ కండిషన్ అనిపించడం లేదు, మండువేసవిలా కనిపిస్తున్నది.

అందరితోపాటూ ఫణికూడా. అతనూ మనిషే యువకుడే. పొంగులువారే రక్తం అతనిలోనూ వున్నది.

లోలిటా అతనిచుట్టూ తిరుగుతున్నది, మత్తులో ఫణి కళ్ళు తిరిగిపోతున్నాయి తనేమిటో మరచిపోతున్నాడు. మైమరచి పోతున్నాడు

లోలిటా ఫణికి చాలా అందుబాటులో వుంది. అవయవాల నన్నింటినీ అతనికి అందించినట్టు అందించి కవ్విస్తున్నది. ఫణి ఉద్రేకాన్ని ఆపుకుంటున్నాడు బల వంతంగా నిగ్రహించుకుంటున్నాడు

లోలిటా పూర్తిగా వివస్త్ర అయిపోవడమూ—ఒక్కసారిగా లైట్లన్నీ ఆరిపోవడమూ—ఒకేసారి జరిగాయి ఒకే త్రుటిలో జరిగాయి.

అంతలో లోలిటా అరుపులు విని పించాయి. గావుకేకలు వినిపించాయి. ఏదో కుమ్ములాట వినిపించింది.

వెనువెంటనే లైట్లు వెలిగాయి.

ఫణి చేతులో లోలిటా!

ఎవరో ఫణిమీదకి లంఘించారు.

లోలిటా అందిన బట్టని చుట్టుకుని లోపలికి పరుగెట్టింది.

హోరాహోరీ పోరాటం సాగుతున్నది.

అవతలి వ్యక్తికూడా ఫణిని తీసిపోయి నట్టు లేదు. సరిసమానంగా యుద్ధం చేస్తున్నారు.

ఫణి నోటినుంచి రక్తం స్రవించింది. చేత్తో తుడుచుకుని చూసుకున్నాడు రక్తం!

అతని రక్తం వేడెక్కిపోయింది. ముందు వెనకలు ఆలోచించలేదు. కుర్చీ ఎత్తేశాడు.

ప్రత్యర్థి కూడా జాగ్రత్తలోనే వున్నాడు. కత్తి తీశాడు.

ఫణి తన్నుతో ప్రత్యర్థిచేతిలో కత్తి వెళ్ళి జనంలో పడింది. ఫణిచేతిలో కుర్చీ ప్రత్యర్థి నెత్తిమీద సింహాసనమై అలంక రించింది. ఒకసారి కాదు, రెండుసార్లు కాదు. అతను నేల కూలేవరకు సింహా సనం మర్యాద చేస్తూనేవుంది!

హోటలు యజమాని పరుగెత్తుకు వచ్చాడు. అప్పటికే జనమంతా కకావికలై పోయారు. అక్కడ పనిచేసేవాళ్ల తప్పితే ఇంకెవరూ మిగల్లేదు.

యజమాని వచ్చి ఫణికి అడ్డం వెళ్లాడు. ఫణి ఆవేశానికి అతను ఆగలేక పోయాడు.

ఫణిని నలుగురు పట్టుకున్నారు. అతని చేతులు విరిచి పట్టుకున్నారు

యజమాని ఆ ప్రత్యర్థిని చూశాడు. నాడీ పరీక్షించి చూశాడు పెదవులు విరిచేశాడు.

"ఫణీ ... చంపేశావు...." అన్నాడు ఆందోళనగా.

ఫణి ప్రాణాలు పైనే ఎగిరి పోయాయి. అతని మత్తు వదలిపోయింది. పరిస్థితి ఇంత ప్రమాదకరంగా తయా రవుతుందని అతను అనుకోలేదు. అను కుంటే అసలు కలిగించుకునేవాడు కాదు! సమయం మించిపోయింది. అంతా అయి పోయింది.

"ఇప్పుడు తను హంతకుడు! ఒకర్ని చంపేశాడు. తను హంతకుడు!"— అతని చెవులు హోరెత్తిపోయాయి.

యజమానికి మరో యజమాని 'బాస్' వున్నట్టుగా వున్నాడు. అతనికి టెలిఫోన్ చేసి విషయమంతా చెప్పేశాడు. అతను బయల్దేరి వస్తున్నట్టుగా సమాచారం అందింది.

యజమాని మళ్ళీ డయల్ చేశాడు.

అంతలో లోలిటా డ్రస్సయి వచ్చింది. వచ్చి,

"ఎవరికి ఫోన్ చేస్తుంటు?" అన్నది యజమానిని.

"పోలీస్ స్టేషనుకి" అన్నాడతను.

ఫణి గుండెలు దడదడలాడాయి. అతనివైపు జాలిగా చూసింది లోలిటా.

"బాస్ వచ్చినతర్వాత ఆలోచిద్దాం.... కీన్ పెట్టేయ్" అన్నది లోలిటా.

లోలిటామీద అంతులేని సదభిప్రాయం కలిగింది ఫణికి.

అంతలో 'బాస్' వచ్చాడు.

వచ్చిపడివున్న తన మనిషిని చూశాడు. ఫణిని పరిశీలించి చూశాడు.

పైనుంచి క్రిందిదాకా పరిశీలించి చూశాడు. ఫణిని చూడగానే అతనికి అంతులేని అభిమానం పుట్టుకొచ్చింది.

"పూర్ బోయ్" అన్నాడు జాలి పడతూ.

ఫణి ఆ 'బాస్'ని యింతక్రితం ఎక్కడా చూసివుండలేదు. కాని చాలా పరిచయమున్న వ్యక్తిలా కనిపిస్తున్నాడు. ఏదో చాలా దగ్గర బాంధవ్యమున్న మని షిలా అనిపించాడు.

"ఎవరితను?" అనడిగాడు బాస్.

"పేరు ఫణి. పట్టాభి రామారావుగారికి ఆత్మీయుడు" అన్నది లోలిటా.

"నా గురించిన వివరాలు ఆమెకి ఎలా తెలుసునా?" అని ఆశ్చర్యపోయాడు ఫణి.

"ఐ సీ" అన్నాడు బాస్ యెత్తయిన కుర్చీలో కూర్చుంటూ

"అయితే పోలీసులకి అప్పగించా ల్సిందే" అన్నాడు బాస్.

"వద్దు బాస్ .... చాలా చిన్నవాడు. ఎంతో భవిష్యత్తు వున్నవాడు. అతన్ని పోలీసులకి అప్పగిస్తారా?" అన్నది ఫణి మీద అంతులేని సానుభూతిని ప్రదర్శిస్తూ లోలిటా.

"వద్దు....నన్ను పోలీసులకి పట్టివ్వ వద్దు .... నన్ను విడచిపెట్టండి .... మీకు పుణ్యముంటుంది" అన్నాడు ఫణి అమా యకంగా ఏడుపుకి సిద్ధమై.

బాస్ నవ్వాడు అతని నవ్వుకి హాల్ అంతా అదిరిపోయింది

"లోలీ....ఏం చేద్దాం?" అనడిగాడు బాస్.

"విడిచిపెట్టెయ్యండి" అందామె.

"ఒక కండిషన్‌మీద" అన్నాడు. బాస్. చేతిలో వూతకర్రని సవరిస్తూ.

"పట్టాభి రామారావుగారింట్లో పది లంగా వున్న కొన్ని డాక్యుమెంట్లు పట్టావాలి" అన్నాడు ఫణి ముఖంలోకి తీక్షణంగా చూస్తూ.

"ఏమిటా డాక్యుమెంట్లు" అనడిగాడు. ఫణి.

"యుద్ధానికి సంబంధించినవి మన దేశంలో అమ్యునిషన్ తయారీకి సంబం ధించినవి....వాటి కాపీలు పట్టాభి రామా రావు దగ్గర వున్నాయి."

"అయితే మీరు....?"

"నీ భాషలో చెప్పాలంటే దేశ ద్రోహులమే ...నువు హంతకుడివి ఎలా అయ్యావో మేము దేశద్రోహులమూ అలాగే అయ్యాం .... నువ్వు నాకు ఆ డాక్యుమెంట్లు పట్టుకొచ్చి యిచ్చినట్లయితే




నీమీద హత్యానేరం రాకుండా నేను చేస్తాను. అంతేకాదు. నీ కృషికి తగిన ప్రతిఫలంకూడా ఉంటుంది."

"అవసరంలేదు....మీరిచ్చే ప్రతిఫలం నాకు అవసరంలేదు. నేను దేశద్రోహిని కాలేను."

"అయితే జైలుకి వెళ్ళు. నువ్వు తెచ్చినా తేకపోయినా ఆ డాక్యుమెంట్లు ఎలా సంపాదించాలో మాకు తెలుసు. నువ్వు జైల్లో కూర్చుని దేశభక్తుడివై పోయినంతమాత్రాన మా పనికి అడ్డంకి ఏర్పడుతుందని పిచ్చిగా ఊహించుకోకు. మంచి పిల్లవాడిలా చెప్పినట్టు విను. హంతకుడు సుఖంగా బ్రతకడం యెక్కడన్నా చూశావా?"

బాస్ మాటలవల్ల అంతా అర్థమై పోయింది. కోరి వలలో చిక్కుకు పోయాడు. అంతా పథకం ప్రకారం జరిగింది. తనతో పోరాడినవాడు ఇంకా బ్రతికివున్నాడేమోననే అనుమానంకూడా వచ్చింది. వెంటనే వెళ్ళి అతని నాడీని పరీక్షించి చూశాడు. చూసి, అతను నిజంగా చచ్చిపోవడం గమనించి అలాగే కూర్చుండిపోయాడు.

హంతకుడిగా బ్రతకడమా?

దేశానికి ద్రోహం చెయ్యడమా?

కన్న తండ్రిలా పెంచిన పట్టాభిగారికి అన్యాయం చెయ్యడమా?

పట్టాభిగారు ఒకప్పుడు సైన్యంలో గొప్ప ఉన్నతోద్యోగం చేసినట్టు తెలుసు. యుద్ధంలోనే ఆయన కాళ్ళు పోగొట్టుకోవడం తెలుసు. కాని, ఆయనదగ్గర ఇలాంటి రహస్యపత్రాలున్నట్టు ఎరగడు.

"మిస్టర్ ఫణీ...నువ్వు అనవసరంగా కాలయాపన చేస్తున్నావ్....నీకు ఏదిష్టమో చెప్పు. జైలుకి వెళ్ళడమా? నేను చెప్పిన

ఎలా బయ్యిడమూ?

ఫణి బుర్ర వేగంగా పనిచేసింది. ఒక స్థిరనిశ్చయానికి వచ్చాడు.

"మీరు చెప్పినపనే చేస్తాను....మీకు డాక్యుమెంట్లు తెచ్చిస్తాను....నన్ను విడిచి పెట్టండి" అన్నాడు చిట్టచివరికి.

"గుడ్ బాయ్ .. అలావుండాలి కుర్రాడంటే....చూడు, నీ భవిష్యత్తంతా స్వర్ణమయం చేసేస్తాను" అన్నాడు బాస్ సంతృప్తిపడి.

పంజరంనుంచి బయటపడ్డ పక్షిలా బయటికి నడవబోయాడు ఫణి.

"మిస్టర్ ఫణీ .... నువ్వు వెళ్ళబోయే ముందు— ఒక చిన్న హెచ్చరిక : నువ్వు ఏదయినా నాటకమాడ్డానికి ప్రయత్నించావా, జాగ్రత్త! ఈ శవం మా అధీనంలోనే వుంటుంది. నువు నేరస్థుడివి. తప్పించుకోలేవు. మా పని ముగిసేవరకూ నువు హంతకుడివే. ఆ తర్వాత నీ ఇష్టం."

ఫణి సమాధానం చెప్పలేదు. చెప్పడానికి ఏమీలేదు. ఒక్కక్షణం 'బాస్' ముఖంలోకి చూసి బయటికి వెళ్ళిపోయాడు.

* *

పట్టాభిగారు మనిషిని పంపించి చాలా సేపయింది ఇంకా ఫణిజాడ లేదు. అసలు ఫణి ఊళ్ళో వున్నాడన్న మాటేమిటి? ఉన్నా, వస్తాడన్న ఆశ లేదు మూర్ఖత్వం వల్ల అతన్ని దూరం చేసేసుకుంది.

అతని కోరికల్ని ఆనందాల్ని కాలరాచేసింది జీవితాన్ని బూడిదపాలు చెయ్యడానికి నడుంకట్టింది. అలాంటి తల్లి ప్రపంచంలో ఎక్కడయినా వుంటుందా? అలాంటి తల్లిని కొడుకు దయతలచాలని ఎక్కడన్నా వుందా? తను ఎంత పాపం చేసింది?

—వచ్చే దుఃఖాన్ని అపుకుంటూ కన్నీళ్ళు పెట్టుకుంటూ ఫణికోసం కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూడ్డం ఆరంభించింది జానకి.

అలా ఎంతసేపు ఎదురుచూసిందో ఆమెకే తెలియదు. ఎన్ని గంటలన్నా, ఎన్ని నాళ్ళయినా అలా యెదురుచూస్తూనే వుండిపోవాలని నిశ్చయించుకుందామె.

దూరంగా ఫణి యింటివైపు వస్తూ కనిపించాడు. ఆమె ప్రాణం లేచివచ్చింది. గుండె దడదడలాడింది. అతనికి యెలా యెదురుపడాలో అర్థంకాలేదు. ఏ ముఖం పెట్టుకుని యెదురుపడాలో అర్థం కాలేదు.

ఎదురుపడే ధైర్యం ఆమెలో లేదు. ఇంతవరకు అతనికోసం పడిగాపులు పడివున్నమాట వాస్తవమే. కాని, అతను చేరువవుతున్నాడూ అంటే ఆమె భయపడిపోతున్నది.

ముఖం చాటు చేసుకోవాలని ప్రయత్నిస్తున్నది. ఆ ప్రయత్నమే ఆమెని యథాస్థానానికి తీసుకుపోయింది.

ఫణి ఇంటి గుమ్మంవరకు వచ్చాడు. జానకి ఆ గుమ్మం పక్కనే నిలబడి

వుంది. చాటుగా నిలబడివుంది. నోట్లో చీరకొంగు కుక్కుకుని ఆవేదన పడిపోతున్నది.

"రండి బాబూ....రండి...."

వీరన్న ఫణిని లోపలికి ఆహ్వానిస్తున్నాడు.

"రాలేను వీరన్నా....రాలేను. అమ్మ ఘోరమైన నట్టు పెట్టేసుకుంది. ఈ గుమ్మందాటి ఆమె కళ్లెదుట పడితే అమ్మ చచ్చిపోతుంది. అమ్మ లేకపోతే నేను బ్రతకలేను. అంత విపత్తుకు తట్టుకోగల శక్తి నాకు లేదు .... నేను రాలేను" అంటున్నాడు ఫణి.

జానకి అంతా వింటూనే వున్నది. ఆమె భరించుకోలేకపోయింది. ఇంక చాటుగా వుండలేకపోయింది.

"బాబూ....' అంటూ చేతులు చాపి నిలబడింది.

ఫణి చూశాడు. కలో నిజమో అర్థం కాలేదు. కలయినా ఆనందమే. నిజమైనా సంతోషమే! అలాంటి అవకాశాన్ని విడిచి పెట్టుకోలేడు. అలాంటి అవకాశం కోసమే తపించిపోతున్నాడు.

"అమ్మా" అంటూ ఆమె కౌగిట్లో వొదిగిపోయాడు.

వొదిగిపోయి ఏడ్చేశాడు. జానకి ఏడ్చేసింది.

ఆ తల్లీకొడుకులది కొన్ని యుగాల ఎడబాటు ఈ రోజున మానసికంగా దగ్గరయ్యారు. నిజమైన తల్లీకొడుకులుగా పరవశించిపోతున్నారు.

ఆ దృశ్యాన్ని చూడ్డానికే పట్టాభిగారు కూడా యెదురుచూస్తున్నారు. హాల్లో జరుగుతున్న ఈ విశేష సంఘటనకి ఆయన కళ్లు చెమ్మగిల్లాయి.

జానకి ఆనందానికి అంతు లేకపోయింది. ఇన్నాళ్లూ ఈ ఆనందానికి యెందుకు దూరమైపోయానా? అని ఆమె ఏడుస్తున్నది. మనసు తేలిక చేసుకుంటున్నది.

"బాబూ ... నీకు తీరని ద్రోహం చేశాను బాబూ .... నీ జీవితాన్ని అన్యాయంగా నా మూర్ఖత్వానికి బలిపెట్టాను. నన్ను నువ్వే కాదు. దేవుడుకూడా క్షమించలేడు" అంటామె కొడుకు వీపు నిమురుతూ.

ఆ క్షణంలో ఫణి మనసు పరిపరివిధాల పోయింది. తల్లి నిజం తెలుసుకున్నది. తనని అర్థం చేసుకున్నది ఆమె పొరలు పూర్తిగా తొలగిపోయాయి. తన నిర్దోషిత్వాన్ని అర్థం చేసుకున్నది. తన జీవితానికి వెలుగును ప్రసాదించినది.

తన కిక ఏ కష్టాలూ రావు. అమ్మ ఆదరణతో, అమ్మ ప్రేమలో ఇక జీవితమంతా పండగే!

పరిమళాలు వెదజల్లే పూలబాటగా కనిపించిన జీవితం మెరపులా మెరసిన ఆనందమయ జీవితం — ఒక్కసారిగా చీకటిమయమై పోయింది?

ఇంత సేపటికి తన పరిస్థితి ఏమిటో

అర్థమైపోయింది. తను ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లో చిక్కుకున్నదీ జ్ఞాపకం వచ్చింది. జ్ఞాపకం రాగానే అతనిలో యెక్కడలేని నీరసమూ ప్రవేశించింది.

ఆమెని అలాగే పట్టుకుని కాళ్లదాకా జారిపోయాడు. ఆమె కాళ్లని పట్టుకుని, ఆమె పాదాలని అభిషేకిస్తూ అనుకున్నాడు.

"అమ్మా నేను చెడిపోయానమ్మా. చెడిపోయాను. పూర్తిగా చెడిపోయాను. నువ్వు నేను చెడిపోవాలనుకున్నంతకాలం చెడిపోలేకపోయాను. నువ్వు తప్పు తెలుసుకుని, నా నిరపరాధాన్ని అర్థం చేసుకునే సమయానికి నేను చెడిపోయాను. నేను బాగుపడాలని, నా జీవితం పూల బాట కావాలనీ, ఆశిస్తున్నావు కదూ.... ఇప్పుడు? అందుకే నన్ను బాగుచెయ్యడానికి వీలుపడనంతగా చెడిపోయాను. నేనిప్పుడు హంతకుడ్ని. హంతకుడ్నమ్మా. హంతకుడ్ని. సమయం మించిపోయింది. ఇదే ప్రేమ నాకు ఇంకొంచెం ముందు లభించివుంటే నా బ్రతుకు నిజంగా పూల బాటగానే వుండేది. వద్దమ్మా నామీద నీ ప్రేమ కురిపించకు. నువ్వు పూర్వం లాగానే ప్రవర్తించు, నన్ను దుర్మార్గుడుగానే వుండనియ్ .... హంతకుడుగానే మిగిలిపోనియ్."

అతని అంతరాత్మ రోదించింది. అమ్మ ప్రేమకి అర్హత కోల్పోయి విలవిల్లాడింది.

చీకటిలో వెలుగు. వెలుగులో చీకటి— ఇదే ఫణి జీవిత రహస్యం.

ఇవేమీ తెలియదు జానకికి.

అతన్ని చేతుల్లోకి తీసుకున్నది.

"తండ్రీ .... నేను చేసిన నేరానికి ఏ శిక్ష విధించినా తప్పులేదు. నీకు తీరని అన్యాయం చేశాను. తల్లిగా నీకు తీరని ద్రోహం తలపెట్టాను. నేను నీకు తల్లినని తలచుకోడానికే సిగ్గుగా వుంది. నేను నీకు తల్లిని కాదు బాబూ .... నేను నీకు తల్లిని కాదు....రాక్షసిని! నీ భవిష్యత్తును అంధకారబంధురం చెయ్యడానికి నడుము కట్టిన పిచ్చిదానిని. నన్ను అమ్మా అని పిలవకు. అదిగో అక్కడున్నారు చూడు. పట్టాభిగారు .... ఆయనే నీకు తల్లీ. గురువూ, దైవమూ .... ఆ అర్హతలన్నీ ఆయనకే వున్నాయి. నువ్వూ నేనూ ఎన్ని జన్మలెత్తి ఆయనకి సేవచేసినా మనం ఋణం తీర్చుకోలేము .... వెళ్లు నాయనా వెళ్లు. వెళ్ళి నన్ను క్షమించమని చెప్పు. ఆయన క్షమించానని అనేంతవరకు ఈ యింట్లో నాకు స్థానంలేదు. పాలసముద్రం లాంటి ఆయన దక్షతలో పాములు పెరగడానికి వీల్లేదు" అన్నది జానకి భరించుకోలేని పశ్చాత్తాపంతో.

జానకి మాటలువిని మేడమీద వీల్ ఛైర్ వెనక్కి తిరిగింది. వెనక్కి తిరిగి వెళ్ళిపోతున్న పట్టాభిరామారావు గార్ని చూశాడు ఫణి

దేవుడులాంటి మనిషి. నిజంగా ఆయన మనసు పాలసముద్రం లాంటిదే. ఆ నీడలో తను పాముని అనుకుంటున్నది.



సూరి వి




అమ్మ. మరి నేను?

ఈ రోజున యింటికి తిరిగి వచ్చాను. ఏ నెపంమీద ఇంటికి తిరిగివచ్చాను? విషకలుషితం చెయ్యానికి కాదా? పాలు పోసి పెంచిన పుణ్యానికి కాటు వెయ్యడానికి కాదా. నేను వచ్చింది? అనుకున్నాడు.

తను ఎంత పాపం చేస్తున్నాడు, ఈ పాపానికి పరిసమాప్తి వుందా? ఆయన కాళ్ళమీద పడి నిజం చెప్పేస్తే? అవును. అదే మేలైన పద్ధతి. ఆయన క్షమిస్తారు. తప్పకుండా క్షమిస్తారు. అనుకుంటూ గబగబా మెట్లెక్కి పట్టాభి గారి దగ్గరికి వెళ్ళాడు

కళ్ళు తుడుచుకుంటున్న పట్టాభి గారిని చూసి అతని హృదయం తల్లడిల్లిపోయింది. అమాంతం వెళ్ళి ఆయన కాళ్ళమీద పడిపోయాడు. ఆయన చేత్తో ఫణి తలని సవరించాడు. ఎంతో ధైర్యం కల్గింది ఫణికి.

"బాబుగారూ....అమ్మ నన్ను క్షమించింది. అమ్మగా ఆదరించింది. చూశారా....? నా కోరిక తీరింది .... ఇదంతా మీ చలువ." అంటూ మనసులోని భావాన్ని ఆయన ముందుంచాడు ఫణి. మరో యదార్థాన్ని ఎలా వెల్లడి చెయ్యాలా? అని అతనిలో తర్జనభర్జన జరుగుతున్నది.

"అవున్నాయనా....నాకు తెలుసు.... ఇలా జరుగుతుందని నాకు తెలుసు. ఎప్పుడో ఒకప్పుడు ఇలాంటి మంచి రోజు వస్తుందని నాకు ఎప్పుడో తెలుసు ఇప్పుడు నీ జీవితంలో చీకటి తొలగిపోయింది. పూర్తిగా తొలగిపోయింది ఇంక అంతా ఆనందమే....!"

అన్నారాయన, పటాభికి కూడా

రోజు పండుగలాగే అనిపించింది.

"బాబాయిగారూ .... ఈ శుభ సమయంలో మరో నిజాన్ని కూడా చెప్పి నన్ను సంతోషింప చెయ్యనివ్వండి మీరు నాకు బాబాయి కాదని. తండ్రి అని ఒప్పుకోండి....నా మీద మీకు నిజంగా ప్రేమ వుంటే ఈ సత్యాన్ని కాదనకండి....!"

"బాబూ .... ఫణీ ...." అన్నాడు పట్టాభి, ఫణి మాటలకి విస్తుపోతూ. ఫణి ఎంత అపోహ పడుతున్నాడు! అనిపించింది. అతని అపోహ తొలగించడం ప్రస్తుతకర్తవ్యం అనుకున్నారు....

జానకి కథంతా చెప్పారు చెప్పి, "భుజంగం నీ తండ్రి ..." అని ముగించారు.

ఫణికి నమ్మశక్యం కాలేదు....

"కాదు, మీరు చెప్పిందంతా కట్టుకథ....మీరే నా తండ్రి .... భుజంగం అనేవాడు లేడు....భూమ్మీదే లేడు.... మీరేదో దాస్తున్నారు...." —అన్నాడు ఆవేశంగా ఫణి. అలా అనేశాడే గాని, నిజమేమిటో, అనిజమేమిటో అతనికి గ్రాహ్య మవుతూనే వుంది. సోహాహరణంగా కనిపిస్తూనే వుంది!

తల్లి తనని అసహ్యించుకోడానికి, తనని తప్పుదారి పట్టించడానికి కారణం కరతలామలకమైంది. తల్లి నిత్యమూ ధరించే మిలటరీ యూనిఫామ్ మరో దృష్టాంతం! తనకి తెలిసిన విషయాలకీ తెలియని విషయాలకీ ముడి పెట్టుకుంటూ యదార్థమేమిటో?—అది ఎంత భయంకరమైనదో? ఆలోచించు కుంటున్నాడు.

"నేనేమీ దాయటంలేదు నాన్నా.... మీ తల్లి పవిత్రతనీ నా ప్రవర్తననీ శంకించకు. శంకించి నీ మనసును కలుషితం చేసుకోకు. మీ అమ్మ ఒక దేవత....కారణ జన్మురాలైన పుణ్యాత్మురాలు...." అన్నాడు పట్టాభి

"అంతకంటే గొప్ప మనసు మీది బాబుగారూ .... మీకు ఎవరూ సాటి రారు...." అనుకున్నాడు ఫణి.

ఏ సంబంధమూ లేకుండా పరాయి వ్యక్తిని సొంతంగా భావించి, ఆమె కొడుకుని అంతకంటె ఎక్కువగా ఆదరించే పట్టాభిరామారావు సామాన్య వ్యక్తిలా కనిపించలేదు. ప్రత్యక్ష దైవంగా అనిపించాడు.

ఆ దైవానికే ఇప్పుడు కీడు తలపెట్టబోతున్నాడు తను. తన కంటే అధముడు ఎక్కడన్నా వుంటాడా?—అని మనసులో కుళ్ళిపోతున్నాడు ఫణి.

కాదు, అంతటి పిచాకి నేను పాల్పడలేను. నేను నిర్దోషిని కావడానికి చేసినహత్య నుంచి కాపాడుకోడానికి, తల్లిలాంటి పట్టాభిరామారావుకి, తల్లి దేశానికి హాని చెయ్యలేదు. భౌతికంగా శిక్ష ననుభవించినా పరవాలేదు గాని మానసికంగా చచ్చిపోలేడు తను. ఒకసారి చావును భరించగలడు గాని, పట్టాభి

రామారావుకి మాతృదేశానికి, అన్యాయం చేసి క్షణ క్షణమూ చావలేదు తను.

"పట్టాభిగారితో చెప్పేస్తాను.... నేను ఎలాంటి విషమ పరిస్థితిలో తగుల్కొన్నదీ చెప్పేస్తాను. చెప్పేసి నా తప్పును ఒప్పేసుకుంటాను...."

—అని ఫణి స్థిర నిశ్చయానికి వచ్చి నప్పుడే టెలిఫోన్ మోగింది. ఆ మోత ఫణిని పిలిచింది. పిలుస్తూ అతని ప్రయత్నాని భంగం చేసింది.

* *

"యంగ్‌మాన్....మీ ఇంట్లో పండుగకి, పబ్బాలకి వాయిదా వెయ్యి ముందు మా పని చూడు .. లేకపోతే ఎదురయ్యే చిక్కుల్లో ఉక్కిరిబిక్కిరయిపోతావ్.... ఇవ్వాళ సాయంత్రంవరకూనే గడువు.... సాయంత్రం లోపలో కాయితాలు మా చేతిలో వుండకపోతే, నువ్వు పోలీసువాళ్ల చేతుల్లో వుంటావు .... బీ కేర్‌ఫుల్ .... అండ్ బి అలర్ట్!" అన్నది అవతల కంఠం. ఆ కంఠ మెవరిదో పోల్చుకోవ డానికి అట్టేసేపు పట్టలేదు ఫణికి. 'బాస్' మాటలు చెవుల్ని హోరెత్తించేశాయి.

ఏం సమాధానం చెప్పలేదు ఫణి. చెప్పలేకపోయాడు. ఫోన్ పెట్టేశాడు పణికే చేతుల్తో. పెట్టి, అలాగే పట్టుకుని బలమంతా దానిమీద ఆన్చి నిలబడి పోయాడు ఫణి.

వళ్ళంతా చెమట్లు పట్టించి. ఏం చెయ్యాలో తెలియలేదు.

సరికొత్త అనురాగంతో కొత్త జీవితాన్ని ప్రసాదించిన తల్లి—

తనకోసం వెయ్యికళ్లలో యెదురు చూస్తూ కూర్చునే గర్భవతి రాధ—

తన యోగక్షేమాలకోసం నిత్యమూ ప్రాకులాడే పట్టాభి రామారావూ—

అతని కళ్లెదట ప్రత్యక్షమయ్యారు. ప్రత్యక్షమై, తమకి దూరం కావద్దని ప్రాధేయపడుతున్నట్లు అనిపించింది. తన కోసం పరితపించిపోతున్నట్టు అనిపించింది.

ఈ బంధాలని ఒక్కసారిగా తెంపి వేయగల శక్తి ఫణిలో వుందా?

అదే పోరాటం కొనసాగుతున్నది అతనిలో. ఎలా పరిష్కరించాలో అర్థం కావడం లేదు.

ఒకవైపు ప్రాణాలకి ముప్పుతెచ్చే హత్యానేరం, మరోవైపు అన్యాయం।

అతను నిర్ణయించుకుంటున్న తరుణం లోనే మళ్లీ ఫోన్ మోగింది,

ఎత్తకూడదనుకుంటూనే ఎత్తాడు.

అవతల బాస్' కంఠం మళ్లీ ఖంగు మన్నది.

"నీ నిర్లక్ష్యం అమూల్యమైన నా కాలాన్ని తినేస్తున్నది మిస్టర్ .... నేనే బయల్దేరి వచ్చేస్తున్నాను."

"బాస్... తొందరపడకండి "

"ఈ విషయంలో తొందరపడకపోతే లాభంలేదు. నాకు అడ్డుచెప్పకు. నేను వచ్చేస్తున్నా....సరిగ్గా రెండు గంటలకల్లా

మీ ఇంటిదగ్గరుంటాను. హాల్లో కూర్చుని నీకోసం చూస్తూవుంటాను. ఈ లోపులో పని ముగించు. తర్వాత నీ యిష్టం.... హాయిగా స్వతంత్రంగా వుండు."

"బాస్....ఇప్పుడు సమయం కాదు. రెండురోజులు టైమివ్వండి."

"నో నో.... టైమూ గియమూ జాన్తానై...అనుకున్న టైముకి అనుకున్న పని అయిపోవలసిందే .... రాత్రికి రాత్రి నేను కరాచీ వెళ్ళిపోవాలి....సరిగ్గా రెండు గంటలు .... బి అలర్ట్ .... సరిగ్గా రెండు గంటలు."

ఫణి ఏదో చెప్పబోయాడు. అవతల బాస్ వినిపించుకునే స్థితిలో లేడు. క్లిక్ మన్న శబ్దం వినిపించింది. నిరాశగా బలహీనంగా కూర్చుండిపోయాడు ఫణి.

కాలం తరుముకు వచ్చేస్తున్నది. ఇటు కాలమూ—అటు బాంధవ్యమూ—రెండూ మృత్యుద్వారాలుగానే కనిపిస్తున్నాయి ఫణికి.

పుట్టినదగ్గర్నుంచి ఇప్పటిదాకా—ఇంత కాలమూ తల్లి ప్రేమకోసం పరితపించిపోయాడు. "ఆ ప్రేమకోసమే బ్రతుకుతున్నాను" అనుకున్నాడు చాలాసార్లు. ఆ తల్లిప్రేమ లభిస్తున్నప్పుడు ఆమె ఆదరానికి పాత్రుడయినప్పుడు హంతకుడై జైల్లో కూర్చోవడమా?

తనని నమ్ముకున్న ఆ రాధేం కావాలి? తనమీద ఆశలు పెంచుకుంటున్న అమ్మేం కావాలి? తనమీద, తన ప్రవర్తనమీద విశ్వాసముంచిన ఆ దేవుడు 'బాబాయి' ఆశయం ఏం కావాలి?

అలా బాధపడిపోతూ కుమిలిపోతున్న ఫణిని జానకి దూరంనుంచి ఆశ్చర్యంగా గమనిస్తూనే వుంది. అయినా, ఆమె దగ్గరికి వచ్చి పలకరించలేక పోయింది.


ఒక నిశ్చయానికి వచ్చినవాడిలా లేచాడు ఫణి. తిన్నగా పట్టాభిగారి గదిలోకి వెళ్లాడు. ఆయనకది నిద్రాసమయం. అదను చూసుకుని స్టీలుబీరువా దగ్గరికి వెళ్లాడు ఫణి.

ఒకపట్టాన తెరుచుకునే బీరువాలా అనిపించలేదది. తాళాలకోసం వెతికాడు. ఆ చుట్టుపట్ల ఎక్కడా కన్పించలేదు. చివరికి మళ్ళీ పట్టాభి గదిలోకి రాక తప్పలేదు. ఆయన ఇంకా నిద్రలోనే వున్నాడు. దేవుడికి కృతజ్ఞతలు చెప్పుకుంటూ టేబుల్ సొరుగులు లాగి చూశాడు. తాళాలు కనిపించాయి. వాటిని తీసుకుని మళ్ళీ బీరువా దగ్గరికి వచ్చాడు.

ఎక్కువ ప్రయత్నం అక్కర లేకుండానే బీరువా తెరుచుకుంది. బీరువా తెరుచుకోగానే అతనికి కనిపించిన దృశ్యానికి నిశ్చేష్టుడై పోయాడు ఫణి.

అతను నిశ్చేష్టుడైపోవడానికి కారణం—కళ్లని జిగేల్మనిపించేవి నగలూ నాణ్యాలుగాని—వజ్ర వైడూర్యాలుగాని, రత్నరాసులు గాని, బంగారం గాని, కరెన్సీ నోట్లకట్టలుగాని ఏమీ కాదు.

బీరువానిండా వున్న అయిశ్వర్యం




అతన్ని ఏమీ ఆకర్షించలేకపోయింది. అతన్ని ఆకర్షించిందల్లా ఒక్కటే! ప్రముఖంగా కనిపించే తల్లిఫొటో!

ఆశ్చర్యపోతూ ఆ ఫొటోను చేతుల్లోకి తీసుకున్నాడు. తడిమి చూడగా ఆ ఫొటో వెనక ఒక ఉత్తరం కనిపించింది. ఉత్తరం చాలా పాతబడి వుంది. కొన్ని దశాబ్దాల క్రితం రాసిన ఉత్తరమనిపించింది.

విస్మయాన్ని అణచుకుంటూ ఉత్తరం విప్పాడు. అక్షరాలు స్పష్టంగానే కనిపిస్తున్నాయి.

"పూజ్యులైన మీకు మీ ప్రియమైన జానకి నమస్కారములు.

మీరు వెళ్ళి చాలారోజులైంది. మీ దగ్గరనుంచి ఉత్తరం వస్తుందనీ—క్షేమ సమాచారాలు తెలుస్తాయనీ—కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నాను. అసలే మీరు వెళ్లింది యుద్ధానికి. అందులోనూ మీరు బాధ్యతగల ఆఫీసరు. అక్కడ యెలా వున్నారో ఏమిటో—అని క్షణక్షణమూ ఆరాటపడుతున్నాను. మీ క్షేమాన్ని కోరి దేవుడ్ని ప్రార్థించుకొంటున్నాను. మీరు ఎప్పుడు వస్తారో! నా జీవితం యెప్పుడు చిగురుస్తుందో!

పెళ్ళయిననాడే పసుపుబట్టల్తో భర్తని యుద్ధానికి పంపించానని ఇరుగూ పొరుగూ నన్ను ఆడిపోసుకుంటున్నారు.

మీ విధి నిర్వహణ ఎలాంటిదో ఆ పిచ్చివాళ్ళకేం తెలుసు! అపరమాంచాలని అనిపించుకోవాలని అలా చేశానని అనుకుంటున్నారు నా మిత్రురాళ్ళంతా! మీకు నవ్వు వస్తున్నదా? నవ్వుకుంటే నవ్వుకోండి. కాని, ఈ దీనురాలి పరిస్థితికూడా

కొ_స్త ఆలోచించండి. ఆc. నా గురించి ఆలోచిస్తూ మనసు పాడుచేసుకోకండి. మీ లక్ష్యం విజయంమీద సారించండి. మీ ఆరోగ్యం గురించి, మీ క్షేమంగురించి కూడా కొ_స్త ఆలోచించుకోండి. ఈ ప్రపంచంలో మీరు తప్పితే నాకు ఎవరూ లేరు.

నే నొకవిధంగా అభాగ్యురాలిననే అని పిస్తున్నది. మీలాంటి భర్త నాకు లభిం చడం అది నా పూర్వజన్మసుకృతమే. కావి, పసుపుబట్టల్తో యుద్ధానికి వెళ్ళడం, ఏ ముద్దూ ముచ్చటా తీరకపోవడం అది నా దురదృష్టమే కదా!

మీ కోసం, మీ క్షేమసమాచారాలకోసం వేయుకళ్ళతో యెదురుచూస్తూ వుంటాను. ఆకలి తెలియడంలేదు. కంటిమీద నిద్ర రావడంలేదు. యాంత్రికంగా గడిచి పోతున్నాయి రోజులు. మిమ్మల్ని తలుచు కుని ధైర్యం తెచ్చుకుంటున్నాను. మీ రాకను ఆకాంక్షిస్తూ ఆ ఆనందాన్ని ఊహించుకుని మైమరచిపోతున్నాను. ఇలాగే గడిచిపోతున్నాయి చీకటిరాత్రులూ వెన్నెలరాత్రులూ.

వెంటనే మీ క్షేమాలు రాస్తారు కదూ,

మీ, 'జానకి'.

అంతా చదువుకుని అయోమయా వస్థలో పడిపోయాడు ఫణి

పట్టాభి రామారావుగారేనా, ఆనాటి పెళ్లికొడుకు? ఈ విషయం అమ్మకి తెలుసా? తెలిసీ తెలియనట్టు వ్యవహ రిస్తున్నదా? అమ్మ భవిష్యత్తుకోసం ఆయన ఇంత గొప్ప త్యాగం చేశారా? ఆయితే, బాబాయిగారు అమ్మ కథంతా చెప్పి ఈ విషయాన్ని ఎందుకు దాచినట్టు? ఆయన మనసులో ఇంకా ఏమున్నట్టు?

అలా ఆలోచిcచుకుంటూ అసలు విష యాన్ని మరచిపోయాడు ఫణి.

గడియారం రెండుగంటలు కొట్టింది 'టంగు టంగు' మంటూ. అదిరిపడ్డాడు. కర్తవ్యం గుర్తుకొచ్చింది.

ఉత్తరాన్ని జేబులో పెట్టుకుంటున్న అతనికి బీరువా అరలో నల్లగా నిగనిగ లాడుతూ రివాల్వరొకటి కనిపించింది. ఆ పక్కనే వున్న బాక్సు తెరిచి రివాల్వర్ నింపాడు.

చటుక్కున అతనికో ఆలోచన తట్టింది. మెరుపులా వెళ్లి ఫోనందు కున్నాడు. వెంటనే పోలీస్ స్టేషన్కి డయల్ చేశాడు. చేసి, అడ్రసు చెప్పాడు. "ఇక్కడ మీకో హంతకుడు దొరుకు తాడు రమ్మ"ని చెప్పి ఫోన్ పెట్టేశాడు.

వెంటనే క్రిందికి దిగబోయాడు కావి, బీరువా తెరచివుండడం గమనించి—దాని నలా తెరచివుంచడం బాగుండదని వెళ్ళి బీరువా తలుపులువేసి తాళం వేశాడు. రివాల్వర్ అతని జేబులోకి వెళ్ళిపోయింది.

అతను అక్కడనుంచి కదుల్తున్న సమయంలోనే జానకి వచ్చింది. వచ్చి అతనికి అడ్డుగా నిలబడింది, అతన్ని కదలనివ్వకుండా చేసింది. ఆమె కోపంతో

బుసలు కొడుతున్నది. ఊరికే ఆయాస పడిపోతున్నది. ఆ పరిస్థితిలో ఆమెని చూసి భయకంపితుడై పోయాడు ఫణి. మాటలు తడబడగా "అమ్మా" అన్నాడు.

అతని పిలుపుకి ఆమె ప్రతిచర్య చాలా విడ్డూరంగా వచ్చింది.

ఫణి లెంపలు ఫెడీ ఫెడీమని పేలి పోయాయి. ఈ ఆకస్మిక దాడికి ఫణి దిగ్భ్రమ చెందాడు. అతను వెంటనే తేరుకోలేకపోయాడు.

"ఛీ ...నువ్వింత నీచత్వానికి దిగ జారతావనుకోలేదు. అనుకునివుంటే మళ్లీ ఈ యింట్లో కాలుపెట్టనిచ్చేదాన్నే కాదు. నువ్వింకా యోగ్యుడివని, ప్రయోజకుడ వనీ భ్రమపడుతున్నారు బాబుగారు తిన్న యింటివాసాలు లెక్కపెడతా వనుకోవడం లేదు. చెప్పు .... ఎన్నాళ్లనుంచి సాగు తున్నదీ వ్యాపారం...ఎందుకు చేస్తున్నావీ దొంగతనం?"

జానకి ఉద్రేకంగా అంటున్నది.

ఫణికి పరిస్థితి అర్థమైపోయింది అతను ఏం చెప్పాలో తెలియలేదు. ఏం చెప్పి తల్లిని సమాధానపరచాలో అర్థం కాలేదు.

"పట్టాభిగారు దేవుడురా....దేవుడు! ఆయన దేవుడిలాంటి మనిషి. ఆయనే గనక చల్లగా చూడకపోతే నువ్వూ నేనూ కలిసి బుగ్గిపాలయి వుండేవాళ్ళం. విశ్వాస ఘాతకుడా, అలాంటి మనిషికే అన్యాయం చేద్దామని చూస్తున్నావా? ఫో, ఇంట్లో నుంచి....ఎక్కడికి పోతాయి బుద్ధులు? నీలో ప్రవహించేది ఆ అమానుషమైన రక్తం కాదా? నీ బుద్ధి తెలియక పాముకి పాలుపోసి పెంచినట్టుగా పెంచారు పట్టాభి. నాకు తెలుసు. నువు ఇలాంటి పాపివవుతా వని నాకు తెలుసు. తెలుసుకునే నిన్ను దూరంగా వుంచాను. బాగా బుద్ధి చెప్పావు. నీలాంటి దొంగవెధవ, కృతఘ్నుడిగా వున్నా ఒకటే లేకపోయినా ఒకటే.... ఫో, ఈ ఇంట్లోనుంచి" అంటూ అతన్ని గెంటివేయడాని! ప్రయత్నించింది జానకి.

ఆమె కాళ్లమీద పడిపోయాడు ఫణి. ఆమె కాళ్ళని చుట్టేశాడు.

"అమ్మా ...నన్ను క్షమించమ్మా.... ఇప్పుడు నేను చేస్తున్నది నేరమే....కాని, నేను నువ్వనుకున్నంత నీచుణ్ణి, దుర్మా ర్గుణ్ణి కాదమ్మా....బాబుగారికి కీడు తల పెట్టేంత కృతఘ్నుణ్ణి కాలేదమ్మా....నా తండ్రి ఎవరైనప్పటికీ, ఎలాంటి వాడయి నప్పటికీ—నాలో నీరక్తం కూడా ప్రవ హిస్తున్నదమ్మా .... నేను నువు అభి ప్రాయ పడుకున్నంతటి దుష్టుణ్ణి కాదమ్మా....నా మాట నమ్మమ్మా...."
—అంటూ ప్రాధేయ పడ్డాడు ఫణి.

అతని మాటలకి జానకి చలించిన మాట వాస్తవమే. కాని, అతను చేస్తున్న పనిని క్షమించలేక పోయింది.

"ఎందుకలా బొంకుతావు..? ఇప్పుడు నువ్వు చేస్తున్న పని ఏమిటి? కృతజ్ఞుడు చెయ్యవలసిన పనేనా? మబ్బులు తొలగి

యువ

పోయాయి. జీవితాల్లో వెన్నెల ప్రసరిస్తున్నదీ—అని ఆనందిస్తున్న తరుణంలో మళ్ళీ ఏమిటిది? ఎందుకిలా చేస్తున్నావు... నీకు దొంగతనం చెయ్యాలనే బుద్ధి ఎలా పుట్టింది? నీకు ఏం తక్కువ చేస్తున్నారని ఈ పనికి పూనుకున్నావు....?''

''నీ కోరిక తీర్చడానికమ్మా .... నీ కోరిక తీర్చడానికి....''

''నా కోరిక తీర్చడానికా?''

''అవును....ఒకప్పుడు నన్ను చేతులారా పాడు చెయ్యాలని చూశావు.. అప్పుడు నన్ను పట్టాభి గారు రక్షించారు. ఇప్పుడు నువ్వు బాగుపడాలని అనుకుంటున్నావు....పరిస్థితులు నన్ను చెడిపేశాయి....పరిస్థితుల ప్రభావానికి అన్యాయంగా బలయి పోతున్నాను....''

''ఫణి ...''

''అవునమ్మా .... పరిస్థితి చేజారిపోయింది. సహాయం మించిపోయింది. నేను హంతకుణ్ణి అయిపోయాను.... నేను ఇప్పుడు హంతకుడినమ్మా .... హంతకుణ్ణి....''

''బాబూ....''

''అవునమ్మా .... నిజం! పూర్వం నువు ఆశించిన మేరకు ఎదిగిపోయాను నేను ఇప్పుడు. హంతకుడినై పోయాను. సంతోషించు. బాగా ఆనందించు....''

''బాబూ....ఫణీ....''

''నన్నిప్పుడు బాగుచేసే వాడెవడూ లేడమ్మా....నన్ను రక్షించేవాడు లేడు.'' —చేతుల్తో ముఖం కప్పుకుని భోరుమని ఏడ్చేశాడు ఫణి.

ఇప్పుడు జానకిని అతన్ని చూసి కోపంరాలేదు. జాలి వేసింది. అతను ఏ పరిస్థితిలో వుండి అలా అంటున్నాడో అర్థంకాక పరితపించిపోయింది.

''నువ్వు హంతకుడివా....? తెలివిలో వుండి మాట్లాడుతున్నావా....? అసలేం జరిగింది? నువ్వెలా హంతకుడివయ్యావు....?''

''నిజమే నమ్మా....నేను హంతకుణ్ణి ఒక హత్యకాదు....రెండు హత్యలు....''

''రెండు హత్యలా?''

''అవును. ఒకటి చేశాను...రెండవది చెయ్య బోతున్నాను....''

''ఫణి....''

''అవునమ్మా .... రెండవ హత్యని కళ్ళారా చూసి ఆనందించుదువు రా.... నీ కొడుకు ఎంత ప్రయోజకుడయ్యాడో చూసి సంతోషిద్దువు గాని....రా....'' అంటూ ఆమెని తీసుకుని బాల్కనీ లోకి వచ్చాడు ఫణి.

హాల్లో అప్పటికే వచ్చి ''బాస్'' కూర్చుని వున్నాడు. బాల్కనీలో అలికిడి వినిపించి తల పైకెత్తి చూశాడు.

''ఫణీ ...'' అన్నాడు చూడగానే గుర్తు పట్టినట్టు.

అతన్ని చూస్తూ జానకి స్థాణువులా నిలబడి పోయింది. అచేతనంగా నిలువు గుడ్లేసి చూడసాగింది.




"చూడమ్మా .... రెండవసారి నన్ను హంతకుణ్ణనిపించాలని వెతుక్కుంటూ వచ్చాడు బాస్....అతని కోసం ఇక్కడ మృత్యు దేవత కనిపెట్టుకు వుందని తెలియదు పాపం, పూర్ ఫెలో...."

బాస్ అంతా వింటున్నాడు. ఫణికి పిచ్చెత్తలేదుకదా, అనుకుంటున్నాడు.

"ఫణీ .... ఏమిటిదంతా .... ఎవరా మనిషి....? ఆమెతో ఏమిటి వాగుతున్నావు ....? రా వెంటనే రా....?" అంటూ పిలిచాడు. బయటికి వెళ్ళిపోడానికి అతను తొందర పడుతున్నాడు. అవసరం తీరిపోగానే—ఎప్పుడు బయట పడిపోదామా? అని గాభరా పడుతున్నాడు.

"చూశావమ్మా....! ఈ యింట్లో అతనికి కావలసిన కొన్ని రహస్య పత్రాలున్నాయట. వాటిని సంపాదించి యివ్వడానికి నన్ను ఉచ్చుల్లో బిగించాడు ఈ పెద్దమనిషి....నన్ను హంతకుణ్ని చేసి... నా బలహీనతని ఉపయోగించుకోవాలని చూస్తున్నాడు ఈ బద్మాష్ ..." అని తల్లితో చెబుతూ "బాస్" వైపు తిరిగాడు. తిరిగిన వెంటనే రివాల్వర్ అతని చేతుల్లోకి వచ్చింది.

"బాస్.....నువు నన్ను హంతకుడిగా చేశావు....నాకు నువు స్వతంత్రం ప్రసాదించినా హంతకుణ్నే. ఒక్కసారి హత్య చేసినా రెండుసార్లు హత్యచేసినా నేరం ఒక్కటే—దాని శిక్షకూడా ఒక్కటే.."

"మాన్....డోంట్ బీ ఫూలిష్...." అని అరిచాడు బాస్.

"అవును నేను ఫూల్‌నే ఫూల్‌ని గనకే నీ చేతుల్లో చిక్కాను. నా చేతుల్లో చిక్కిన నువ్వుమాత్రం తెలివైనవాడివి

అనుకుంటున్నావా? కదలకు. కదిలితే నా రివాల్వర్ గుళ్లు తృటిలో వచ్చి నీ గుండెని ముద్దెట్టుకుంటాయి'' అంటూ ఆవేశంగా రివాల్వర్ గురిపెట్టాడు ఫణి.

''ఫణీ....'' అంటూ అతనికి అడ్డు వెళ్లింది జానకి....రివాల్వర్ పేల్చనివ్వకుండా.

''వద్దు నాయనా....వద్దు. నువ్వతన్ని కాల్చకు'' అన్నది అడ్డొచ్చి.

''అమ్మా....నువ్వు జోక్యం కలగజేసుకోకమ్మా....నేనెలాగూ హంతకుణ్ని అయిపోయాను. ఈ హత్యకూడా చేసి ఈ దేశద్రోహిని మట్టుపెట్టనియ్.''

''వద్దు నాయనా...అంతపని చెయ్యకు. పసుపు కుంకుమల్తో నన్ను ఇలా వుండనియ్''

''అమ్మా. ఏమిటమ్మా నువ్వంటున్నది? నువ్వు ఏమంటున్నావు? అతను ఎవరనుకుంటున్నావు?''

''నాకు తెలుసు నాయనా...అతనెవరో నాకు బాగా తెలుసు. భుజంగం... నీ తండ్రి!''

''అమ్మా'' అన్నాడు ఫణి. అది పిలుపులా లేదు, గర్జనలా వుంది.

అదే సమయానికి వీల్ చైర్ పరుగెత్తుకొచ్చింది. అక్కడ జరుగుతున్న విడ్డూరాన్ని కళ్లప్పగించి చూడసాగారు పట్టాభి.

పట్టాభిని, భుజంగాన్ని మార్చిమార్చి చూశాడు ఫణి అలా చూస్తూ నవ్వాడు. పిచ్చివాడిలా నవ్వాడు.

''నా తండ్రి....ఎవరమ్మా నా తండ్రి మాతృ సేవకి మాతృదేశానికి అన్యాయం తలపెట్టినవాడా? వాళ్ళ క్షేమంకోసం ప్రాణాలు సైతం ధారపోయడానికి సిద్ధపడినవాడా? ఎవరమ్మా నా తండ్రి?''

''ఫణీ ...నీకు మతిపోయిందా?''

''లేదమ్మా....మతి పోలేదు. పోలేదు గనకనే ఇలా మాట్లాడగల్గుతున్నాను. జన్మనిచ్చినంతమాత్రాన అతను తండ్రి అవుతాడని నువ్వు చెబితేమాత్రం నేనెలా నమ్మనమ్మా? తాళి కట్టిన పట్టాభి రామారావుగారిని నువ్వు భర్తగా అంగీకరించకపోయినా నేను తండ్రిగా స్వీకరిస్తానమ్మా.''

జానకి మెదడు మొద్దుబారిపోయింది. ఊహాతీతమైన ఈ పరీక్ష ఆమె జీవితానికే సవాలు!

ఆమెకి రత్తమ్మ మాటలు జ్ఞాపకం వచ్చాయి.

''తాళిదేముందమ్మా....తెంపితే పుటుక్కున తెగిపోతుంది....మనసు కలిసినా కలవకపోయినా ...''

ఈ మాటలు ఆమె చెవుల్లో రొద పెట్టాయి. ఆమె చెవులు మూసుకున్నది. గట్టిగా మూసుకున్నది.

''అమ్మా....ఇంతవరకూ ఈ మనిషి దేశద్రోహిగానే ఊహించుకుని హత్య చెయ్యాలనుకున్నాను. కాని, ఇప్పుడు నా కన్నతల్లికికూడా ద్రోహం చేశాడని తెలిసింది. అతను చేసింది ఒక్క పాపం

కాదు. అందుకే నేనూ ఒక్క హత్యతో సరిపెట్టడంలేదు. ఒకసారి నేను తెలియకుండా హత్యచేసి పాపం చుట్టుకున్నాను. ఈసారి తెలిసే హత్య చేస్తున్నాను.... ఇలాంటి నీచుడు భూమ్మీద వుంటే భూమికి బరువు....నీలాంటి అమాయకురాళ్ళ జీవితానికి చేటు .... నాకు అడ్డు తప్పుకో ...అడ్డు తప్పుకుని నా పాపానికి పరిహారం చేసుకోనియ్ .... ఈ దుర్మార్గుడ్ని. ఈ చీడపురుగుని చిత్రవధ చెయ్యనీ....నువు ఏ లక్ష్యంతో అయితే నన్ను పెంచి పెద్ద చెయ్యాలనుకున్నావో ఆ లక్ష్యం నెరవేర్చనియ్''

''ఫణీ .... నువ్వేమిటి మాట్లాడుతున్నావు?''

''నిజమే మాట్లాడుతున్నానమ్మా.... పట్టాభి రామారావుగారు నిన్ను అగ్నిసాక్షిగా పెళ్లాడిన భర్త. ఆయన చచ్చిపోలేదు. బ్రతికేవున్నారు. కాళ్లుపోయిన తను నీకు భర్తగా అర్హత కోల్పోయానని తలచి—నువ్వు వేరే పెళ్లిచేసుకుని సుఖపడతావని ఊహించి, నీ సుఖంకోసం తన సుఖాలని త్యాగంచేసిన మహావ్యక్తి పట్టాభి రామరావుగారు. నీ సుఖాల్ని తుడిచిపెట్టేస్తూ అడుగడుగునా నిన్ను కష్టాలపాల్జేసి — నాకు జన్మ ప్రసాదించినవాడు భుజంగం .... నా దృష్టిలో భుజంగం తండ్రికాదు. నరరూప రాక్షసుడు. నా తండ్రి పట్టాభి రామారావుగారే! ముమ్మాటికీ ఆయనే నా తండ్రి. నీ భర్త ఎవరో నిర్ణయించుకో....ఈ త్యాగపురుషుడా? ఆ దేశద్రోహా? నువ్వు నిర్ణయించుకుని చెప్పు. నా తండ్రి ఎవరో చెప్పు.''

జానకి నిరుత్తర అయిపోయింది. నిర్జీవంగా నీరవంగా నిలబడిపోయింది.

''ఏమ్మా .... అలా నిలబడి చూస్తావేమ్మా? చెప్పు....నా తండ్రి ఎవరు? మాతృదేవతకీ, మాతృదేశానికీ చేటు వాటిల్లచేసినవాడా? నా తల్లికోసం, నా దేశంకోసం సర్వస్వమూ త్యాగం చెయ్యడానికి సిద్ధపడిన మహాపురుషుడా? ఎవరమ్మా నా తండ్రి....చెప్పు?''

''వద్దు బాబూ వద్దు ...ఒకప్పుడు నా కళ్ళు కప్పుకుపోయి నిన్ను నా పగ తీర్చుకోడానికి సాయపడే ఆయుధంగా పెంచిన మాట వాస్తవం ఇప్పుడు నా కళ్లు తెరుచుకున్నాయి. ఎంత చెడ్డా అతను నీ తండ్రి . నీకు జన్మనిచ్చిన తండ్రి.''

''అతను నా తండ్రి అని చెప్పడానికి నీకు సిగ్గుచెయ్యడం లేదూ? ఇలాంటి తండ్రి వున్నా ఒకటే, లేకపోయినా ఒకటే. నువ్వు చింతించకు .. నా దారికి అడ్డులే'' అంటూ తల్లిని పక్కకితోశాడు ఉద్రేకంగా ఫణి

ఇంత గొడవా గమనిస్తూనేవున్నాడు భుజంగంగా తెలిపిన బాస్!

జానకి మాటలు అతన్ని బాగా కదిలించి వేశాయి. అతని హృదయం అట్టుడికినట్టు ఉడికిపోయింది.

ఫణి తన కన్నకొడుకు అనుకున్నప్పుడు. అతను తనమీద కక్ష తీర్చుకుంటున్నాడు అనిపించినప్పుడు. భుజంగం బుసలు కొడుతున్నాడు.

అతనూ అంత నిరాధారంగా లేడు. ఫణి నెదుర్కోడానికి అతని దగ్గరా రివాల్వర్ వుంది. సమయంకోసం చూస్తున్నాడు.

తల్లీ కొడుకులు ఘర్షణపడుతున్న అవకాశం చూసుకుని వినియోగించుకున్నాడు భుజంగం!

కాని, అతను అనుకున్నట్టుగా జరగలేదు. రివాల్వర్ గురితప్పి జానక్కి తగిలింది. ఆమె కుప్పలా కూలిపోయింది. కూలిపోయి, మేడమెట్లమీదనుంచి దొర్లిపోతున్నది.

అదను చూసుకుని ఫణి రివాల్వర్ ధన్‌ధన్‌మంది. భుజంగం పారిపోలేకపోయాడు. అక్కడికక్కడే రక్తపు మడుగులో పడిపోయాడు.

జానకి దొర్లుకుంటూ వెళ్లి భుజంగం మీద పడింది.

పట్టాభి వీల్‌ఛైర్ మెట్లుదిగ నారంభించింది. అతను తనగది దాటి బయటికి వచ్చి ఎరగడు ఎప్పుడూ. అలాంటిది అతని వీల్‌ఛైర్ మేడమెట్లు దిగుతున్నది. అతివేగంతో దిగుతున్నది. అతి కష్టసాధ్యంమీద అతను మెట్లు దిగి జానకి దగ్గరికి చేరుకోగలిగాడు.

తల్లి పడివున్నచోటికి ఒక్క ఉరుకులో వచ్చాడు ఫణి.

"అమ్మా" అంటూ గొల్లుమన్నాడు.

భుజంగం నోరు విప్పాడు.

"జానకీ .... నేను చేసిన తప్పిదానికి తగిన శిక్షనే అనుభవించాను. నువ్వు విచారించకు. నాకు తగిన శిక్ష ఇదే! ఎప్పటికయినా నాకీ శిక్ష తప్పదు. కాని, నా కొడుకు చేతిలోనే నేను చచ్చిపోయాను. అందుకు చాలా ఆనందంగా వుంది. నేను నీకు చాలా అన్యాయం చేశాను .... నన్ను దేవుడుకూడా క్షమించడు.... నువ్వు క్షమించవద్దు...నన్నిలాగే చచ్చిపోనియ్ .... నువ్వు సుమంగళివి. ఆజన్మాంతమూ సుమంగళిగానే ఉంటావు. పట్టాభి సామాన్య వ్యక్తి కాదు. దైవాంశ సంభూతుడు. అతని నీడలో నీకు ఎలాంటి ఆపదా రాదు....నీకు ఏ కళంకమూ వాటిల్లదు జానకీ" అంటూ వెక్కిళ్ళ మధ్య కళ్లు మూసేశాడు భుజంగం.

జానకి అతనిమీద అలాగే స్పృహ తప్పి పడిపోయింది.

భుజంగం రివాల్వర్ గురితప్పి జానకి భుజంలో తగిలింది. ఆమెకి ప్రాణభయమేం లేదు.

నౌకరు వీరన్న హడావిడిగా డాక్టరికి ఫోన్ చేశాడు. ఒక్క డాక్టరికి కాదు. ఇద్దరు డాక్టర్లకి ఫోన్ చేశాడు.

రాధ ప్రసవవేదనతో నొప్పులు పడుతున్నది. ఆమెకి కాన్పు సమయం!

డాక్టర్లు వచ్చారు. లేడీడాక్టరు రాధ

గదిలోకి వెళ్ళి పోయింది.

మరో డాక్టరు జానక్కి శుశ్రూష చెయ్యడం ఆరంభించాడు.

ప్రాణభయం లేదని, స్పృహలోకి వస్తే మరింకేం పరవాలేదనీ అందుకు సంబంధించిన చికిత్స ఆరంభించాడు.

జానకికి ఎంతకీ స్పృహ రావడంలేదు. నిమిషాలు యుగాలుగా గడుస్తున్నాయి. అందరూ ఆమెవైపే ఏంజరుగుతుందో అన్నట్టు ఆందోళనగా చూస్తున్నారు.

రాధ గదిలోనుంచి "కేవ్ కేవ్" మన్న పసిబిడ్డ ఏడుపు వినిపించింది.

ఆ ఏడుపు జానకి కర్ణపుటాల్ని తాకింది. తాకీ తాకగానే ఆమె కళ్ళు విప్పుకున్నాయి. తెలివిలోకి వచ్చేసింది.

అంతలో పోలీసులు వచ్చారు.

ఫణి వారి ముందుకు వెళ్ళాడు.

వచ్చిన పోలీసు అధికారి చచ్చి పడి వున్న భుజంగాన్ని పోల్చాడు.

"ఇతనికోసం మేం చాలా కాలం నుంచి నిఘా వేసి వుంచాం. మా కళ్ళుకప్పి తిరుగుతున్నాడు. అతన్ని అప్పగించిన వాళ్ళకి బహుమానం ప్రకటించింది ప్రభుత్వం. అతన్ని పట్టిచ్చి దేశానికి ఎంతో ఉపకారం చేశారు. మాకు ఎంతో పని తగ్గించారు కాని, ఈ విషయాలు నిర్ణయించవలసింది న్యాయసౌధం. అంతవరకు మా కర్తవ్యం మేము నెరవేర్చాలి...." అంటూ ఫణిని కస్టడీలోకి తీసుకున్నాడు పోలీసు అధికారి.

ఫణికి కొడుకు పుట్టాడు. ఆ ఏడుపు వాతావరణాన్నంతా మార్చి వేసింది. అందరిలోనూ వెర్రి ఆనందం కలిగింది. ఆ ఆనందంలోనే....

"బాబూ....మీకు తీరని అన్యాయం చేశాను. క్షమించరాని నేరం చేశాను. ఏ చేతులతో అయితే నిన్ను వక్రమార్గంలో పెంచానో, ఆ చేతుల్తోనే నీకొడుకుని పెంచి పెద్ద చేస్తాను....సక్రమమార్గంలో పెంచి వాడి భవిష్యత్తును సువర్ణమయం చేస్తాను. నా జీవితాశయం నెరవేర్చుకుంటాను.... ఇకనుంచి నేను బ్రతికేది అందుకే. ఇది నా ప్రతిజ్ఞ...." అన్నది జానకి ఆర్ద్ర నయనాలతో.

ఆమె అలా అంటున్నప్పుడు ఫణిలో ఎక్కడలేని ధైర్యమూ వచ్చింది

ఫణి పట్టాభి గారి కాళ్ళు పట్టుకుని "క్షమించండి నాన్నా...." అన్నాడు.

పట్టాభిగారి కళ్ళు అశ్రుపూరితాలయ్యాయి. అభయ హస్తమిస్తున్నట్టుగా ఆయన చేతులు అతని తలని నవరించాయి, అవే చేతులు జానకి కళ్ళుకూడా తుడిచాయి.

జానకి అతని కాళ్ళ మీదకి వొరిగి పోయింది.